

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-1-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 355 పేజీలు: 16 వెల: 6.50





శుభాకాంక్షలు

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ 'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్




# బంకర్‌లోకి ఖమేనీ!

## ఇరాన్- యుస్ మధ్య మరింత ఉద్రిక్తత

### మధ్యప్రాచ్యం వైపు కదులుతున్న అమెరికా యుద్ధనౌకలు

**టెహ్రాన్,జనవరి 25:** తమదేశంపై ఏక్షణంలో అయినా అమెరికా దళాలు దాడులుచేయవచ్చన్న ముందస్తు సంకేతాలతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని టెహ్రాన్‌లోని ఓ బంకర్‌కు తరలించారు. ఈ బంకర్ టెహ్రాన్‌లోని పలు సొరంగ మార్గాలకు కనెక్ట్ చేయబడి ఉన్నట్లు సమాచారం. సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ బంకర్‌లోకి వెళ్లగా ఆయన రోజువారీ వ్యవహారాలు ఆయన చిన్న కొడుకు మసూద్ ఖమేనీ చూసుకుంటున్నట్లు అమెరికా సమాచారాన్ని ఉటంకిస్తూ ఇరాన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. అత్యవసర సమయాల్లో ఇరాన్ కార్యనిర్వాహక వర్గంతో మసూద్ సమన్వయం చేస్తున్నారని తెలిపింది. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. అమెరికన్ యుద్ధ నౌకల సమూహం మధ్యప్రాచ్యం వైపు వెళుతోందని ఆయన చెప్పారు. ఇరాన్‌పై చర్య తీసుకోవాలని తాను నిర్ణయించుకుంటే వెంటనే దాడులు చేసేలా మోహరింపు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని అమెరికా నావికాదళ అధికారులు కూడా ధ్రువీకరించారు. అమెరికా ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యుఎస్‌ఎస్ అబ్రహం లింకన్, అనేక గైడెడ్‌క్షిపణి డిస్ట్రాయర్లతో ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో మోహరించామని, రాబోయే రోజుల్లో మధ్యప్రాచ్యానికి వెళుతుందని వెల్లడించారు. అమెరికా హెచ్చరికకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కమాండర్ జనరల్ మొహమ్మద్ పక్‌పూర్ కౌంటర్ ఇచ్చారు. ఇరాన్ సుప్రీం నాయకుడు ఖమేనీ ఆదేశాలను అమలు చేయడానికి ఇరాన్ దళాలు ట్రిగ్గర్‌పై వేలు పెట్టి, గతంలో కన్నా సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇరాన్‌పై ఎలాంటి దాడిని అయినా పూర్తి స్థాయి యుద్ధంగా పరిగణిస్తామని సాధ్యమైనంత కఠినమైన మార్గంలో స్పందిస్తామని ఆ దేశ సీనియర్ అధికారి చెప్పారు. కాగా, ఆర్థిక సంక్షోభం, జాతీయ కరెన్సీ రియాల్ పతనం కారణంగా ఇరాన్‌లో నిరసనలు ఉధృత మ య్యాయి. అమెరికాకు చెందిన మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ (హెచ్‌ఆర్‌ఏఎన్‌ఏ)ప్రకారం ఇరాన్ అణచివేత చర్యల్లో దాదాపు 5,002 మంది మరణించారు.

# వికసిన 'పద్మా'లు



పద్మవిభూషణ్



పద్మభూషణ్



పద్మశ్రీ

## ధర్మేంద్రకు పద్మవిభూషణ్, నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్



పద్మవిభూషణులు: ధర్మేంద్ర - అచ్యుతానందన్



పద్మభూషణులు: నోరి దత్తాత్రేయుడు - మమ్ముట్టి

### మొత్తం 131 మందికి పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

### పద్మవిభూషణ్-5, పద్మభూషణ్-13, పద్మశ్రీలు - 113

### తెలుగు రాష్ట్రాలనుంచి 11 మందికి పద్మశ్రీ

### ఢిల్లీ కోటాలో మామిడాల జగదీష్‌కు పురస్కారం



పద్మశ్రీలు: రాజేంద్ర ప్రసాద్, మురళీమోహన్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామా రెడ్డి, కుటుంబ శాస్త్రి, ఆనంద్ రెడ్డి, దీపిక రెడ్డి

**న్యూఢిల్లీ, జనవరి 25:** దేశంలో అత్యంత పౌరపురస్కారాల్లో ఒకటైన పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఉన్నారు. అయితే, ఈసారి మాత్రం తమిళనాడు, కేరళకు చెందిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చింది. అవార్డుల ఎంపికలో కమిటీ అత్యంత పారదర్శకంగా వ్యవహరించింది. ముఖ్యంగా మారుమూల, అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు ఈసారి ప్రాధాన్యత ఇవ్వడం విశేషం. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు మొత్తం 131 మందిని ఎంపిక చేసింది. ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మంది పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీకి ఎంపిక చేసింది. వీరిలో 19 మంది మహిళలు, ఆరుగురు విదేశీయులు, 16 మందికి మరణానంతరం అవార్డులువచ్చాయి. ఇక, కేరళ మాజీ సిఎం విఎస్ అచ్యుతా >>2



భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లాకు అశోక చక్ర! 2లో



టెన్నిస్ స్టార్ విజయ్ అమృత్ రాజ్‌కు పద్మభూషణ్ 2లో

# నారీశక్తితో దేశ వికాసం

## స్వయం ఉపాధినుంచి సాయుధ దళాలదాకా వారిదే పైచేయి

## రాజ్యాంగ నిబంధనలే జాతికి స్ఫూర్తి

### 77వ గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము



ఆదివారం న్యూఢిల్లీలో జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ:** రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు మన స్వాతంత్ర్యోద్యమనేతలు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు. భారతీయ మహిళలు సంప్రదాయ మూస పద్ధతులను బద్దలు కొట్టి ముందుకు సాగుతున్నారని ద్రౌపదీ ముర్ము కొనియాడారు. నారీమణులు దేశ సర్వతోముఖాభివృద్ధికి చురుకుగా తోడ్పడుతున్నారని వెల్లడించారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు, స్వయం ఉపాధి నుంచి సాయుధ దళాల వరకు ప్రతి రంగంలోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని తెలిపారు. క్రీడా రంగంలోనూ టీమ్ ఇండియా మహిళా క్రికెటర్లు ప్రపంచవ్యాప్తంగా కొత్త ప్రమాణాలను నెలకొల్పారని గుర్తు చేసుకున్నారు. గతేడాది నవంబర్‌లో టీమ్ ఇండియా మహిళా క్రికెటర్లు ఐసిసి మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌ను, ఆ తర్వాత బ్లైండ్ మహిళల టీ20 వరల్డ్‌కప్‌ను గెలుచుకుని క్రీడాచరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని >>2

# 'డే' వేడుకలకు అంతా రెడీ

## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవం




ఆదివారం రాత్రి విద్యుత్ దీపాలతో మెరిసిపోతున్న అసెంబ్లీ

**విజయవాడ, జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం అయింది. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రమంత్రులు, ఉన్నత అధికారులు ఇందులో పాల్గొన నున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణ తంత్ర వేడుకలకు జంగారెడ్డిగూడెం ఏఎస్పీ, ఐ.పి.ఎస్ >>2

# అమరావతి నిర్మాణాన్ని ఆపేవారు లేరు..

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం: సిఎం చంద్రబాబు



**విజయవాడ.జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విధ్వంసం చేసిన వాళ్ళే ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.రాజదాని శరవేగంతో నిర్మాణమవుతుంది,రూ,లక్షలకోట్లు పెట్టుబడులు వస్తున్నాయి.విశ్వనగరంగా అమరావతి గుర్తింపులోకి వస్తుందన్నారు.ఇందుకు 18 నెలల కూటమి ప్రభుత్వం విధానాలు కారణమన్నారు.జగన్ తన హయంలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారన్నారు.రాజధానిగా అమరావతి ఉండకుండా చేయాల నుకున్నారు. 'ఎక్స్' వేదికగా అమరావతి రాజధాని నిర్మాణాభివృద్ధి, మాజీ సీఎం జగన్ విధానాలపై పలు వ్యాఖ్యలు చేసారు. రాజధాని అమరావతిని ఇప్పటికి కూడా అడ్డుకుంటామని జగన్ పరోక్షంగా అం టున్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాజధాని మాత్రం ఆగదు. గతంలో దాదాపు రూ.32వేలకోట్ల మేర విద్యుత్తు భారాన్ని మోపారు. సుమారు రూ.1.20 లక్షల కోట్ల వరకు అప్పుచేశారు. గతంలో విధించిన దాదాపు రూ.4,600 కోట్ల ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తోంది. ఇప్పటికే యూనిట్‌కు 39 పైసలు వరకు తగ్గించాం. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్తు ఛార్జీలను పెంచదు. ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి సాగు కూడా లేదు. ఈగల్‌తో దాని మీద ఉక్కుపాదం మోపుతున్నాం. ప్రభుత్వోద్యోగులకు పెట్టిన సుమారు రూ.25వేల కోట్ల బకాయిలను విడతలవారీగా చెల్లిస్తున్నాంఖి అని చంద్రబాబు పేర్కొన్నారు. 2028వ సంవత్సరం నాటికి నా రాజకీయ ప్రస్థానానికి 50 ఏళ్లు. నేను తరచూ దావోస్ వెళ్లి రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నా. సుమారు 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25 మన రాష్ట్రానికే వచ్చాయి. త్వరలో ఏఐ డాక్టర్ కూడా వస్తాడు. సంజీవని ప్రాజెక్టుతో మీ అందరి ఆరోగ్యాన్ని కాపాడతా. దాదాపు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతిసేద్యం చేస్తున్న రాష్ట్రం మనది ఒక్కటే అన్నారు.'ఎక్స్'లోనే మరో పోస్టులో 2019 నాటికి పోలవరం 72 నిర్మాణం పూర్తి చేశాము. గత ప్రభుత్వంలో కేవలం 3.84 పనులు మాత్రమే జరిగాయి. >>2

# రాష్ట్రాభివృద్ధిలో ఎంపీలు కీలకం

## కేంద్రం నుంచి మరింతగా నిధులు రాబట్టాలి

## ఆయా శాఖల ప్రతినిధులతో మాట్లాడండి

## బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర

## టిడిపిపి సమావేశంలో ఎంపీలకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



ఆదివారం టిడిపి ఎంపీల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రాభివృద్ధిలో ఎంపిల భాగస్వామ్యం కీలకంగా ఉండాలని, మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చనే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి ఎంపిలకు దిశానిర్దేశం చేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అవ కాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన టిడిపిపి సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులు వంటి అంశాలపై సిఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి టిడిపి లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రి లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపిలకు కొన్ని శాఖలను అప్పజెప్పామని ఆయా శాఖలకు సంబంధించి ఎపిలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మంత్రులు, సెక్రటరీలతో మాట్లాడాలని అన్నారు. కేంద్రంతో సంప్రదింపులు జరపాల్సిన సమయాల్లో ఆయా శాఖలకు సంబంధించి కేంద్రంలో ఉన్న ప్రతినిధులతో మాట్లాడి.. రాష్ట్రానికి మేలు జరిగేలా పనులను, నిధులను సాధించాల్సిన బాధ్యతను ఎంపిలు తీసుకోవాలని సిఎం చెప్పారు. రాష్ట్ర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపిలు అందరూ వర్చువల్‌గా పాల్గొనాలని స్పష్టం చేశారు. వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్. ఈ మూడింటిని ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలన్నారు. అలాగే ఎపి రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ సెషన్లోనే బిల్లు పెట్టనున్నారని, దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్‌లో ఉండాలని సిఎం సూచించారు. వీటితో పాటు ఎన్డీఏ ప్రభుత్వం ఎపిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనే అంశాలను పార్లమెంటులో వివిధ సందర్భాల్లో ప్రస్తావించాలని సూచించారు. సభలో టిడిపికి చెందిన ఎంపీలందరూ మాట్లాడాలని, సమస్యలు ఉత్పన్నమైనా పట్టు వదలకుండా ప్రయత్నించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వివాదాలు వద్దు... నీళ్లు కావాలి:** కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడుతున్న క్రమంలో ఎపి ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపిలకు సిఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చామని సిఎం సమావేశంలో ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు, ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలని దీనికి సంబంధించి రూ.12,000కోట్లు ఇంకా కేంద్రం >>2

# గన్ మిస్ ఫైర్ ఎఆర్ కానిస్టేబుల్ మృతి



పెద్దయ్య(ఫైల్)

**డోన్‌రూరల్,జనవరి 25 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా డోన్ రైల్వే జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో ప్రమాదవశాత్తు గన్ మిస్ ఫైర్ అయి ఎఆర్ కానిస్టేబుల్ పెద్దయ్య మృతి చెందినట్లు గుంతకల్ జీఆర్పి డిఎస్పి శ్రీనివాస్ ఆచరి కర్నూల్ రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి డోన్ జీఆర్‌పి ఎస్సై బిందు మాధవి తెలిపారు. గత రాత్రి డ్యూటీ ముగించుకొని వేకువజామున మూడు గంటలకు జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో గన్ సరెండర్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు గన్ ఫైర్ అయ్యి మృతి చెందడం జరిగిందని సహచర సిబ్బంది తెలిపారు. >>2

# ఓటు.. బాధ్యత కూడా

## ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటు హక్కు వినియోగమే బలమైన పునాది

### 16వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో సిఎస్ విజయానంద్



**విజయవాడ.జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ తెలిపారు.స్థానిక తుమ్మల పల్లి కళాక్షేత్రం లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న స్థాపించబడిన ప్రకారం ఈ రోజున నిర్వహిస్తామన్నారు. ఓటింగ్ ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, ముఖ్యంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం,వారి హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ ఏడాది "నా భారత్ నా ఓటు" థీమ్‌తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదు ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతిఓటు ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దీని బలం పౌరుల భాగ స్వామ్యంలోనే ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేసి, వారికి ఓటరు గుర్తింపు కార్డులు (EPIC) >>2

# ఫిబ్రవరి 11 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ.జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం.ఈ సమావేశాల్లో భాగంగా ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సభ ప్రారంభమైన తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ప్రసంగించనున్నారు. ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యాలు, రానున్న కాలంలో అమలు చేయబోయే కార్యక్రమాలపై గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించే అవకాశం ఉంది. అదే రోజు శాసనసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసీ) సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో సభ నిర్వహణ తేదీలు, చర్చించాల్సిన అంశాలు, బిల్లుల షెడ్యూల్‌పై నిర్ణయం తీసు కోనున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. బడ్జెట్‌పై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విస్తృత చర్చలు జరిగే అవకాశం ఉండటంతో పాటు, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై తీవ్ర వాదనలు జరగనున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి మొత్తం 20 రోజులు పాటు జరిగే అవకాశం ఉంది.

26-1pg2exHMNWJQE.qxd:26-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1



# 'పద్మ' విజేతలు

**పద్మ విభూషణ్**
ధర్మేంద్ర సింగ్ డియోల్ (మహారాష్ట్ర)
కెటి థామస్ (కేరళ)
ఎన్ రాజన్ (ఉత్తర్‌ప్రదేశ్)
పి నారాయణన్ (కేరళ)
విఎస్ అచ్యుతానందన్ (కేరళ)

**పద్మభూషణ్**
అల్కా యగ్నిక్ (మహారాష్ట్ర)
భగత్ సింగ్ కోశ్యారి (ఉత్తరాఖండ్)
కల్లిపాటి రామసామి పళనిస్వామి (తమిళనాడు)
మమ్ముట్టి (కేరళ)
నోరి దత్తాత్రేయ (అమెరికా)
పియూష్ పాండే (మహారాష్ట్ర)
ఎస్‌కెఎం మైలనందన్ (తమిళనాడు)
శతావధాని ఆర్ గణేశ్ (కర్ణాటక)
శిబూసోరేన్ (జార్ఖండ్)
ఉదయ్ కొటక్ (మహారాష్ట్ర)
వికె మల్హోత్రా (ఢిల్లీ)
వెల్లపల్లి నటేశన్ (కేరళ)
విజయ్ అమృత్‌రాజ్ (అమెరికా)

**పద్మశ్రీ**
ఎఇ ముథునయగమ్ (కేరళ)
అనిల్ కుమార్ రస్తోగి (ఉత్తర్‌ప్రదేశ్)
అంకే గౌడ ఎం. (కర్ణాటక)
అర్మిడా ఫెర్నాండెజ్ (మహారాష్ట్ర)
అర్వింద్ వైద్య (గుజరాత్)
అశోక్ ఖడే (మహారాష్ట్ర)
అశోక్ కుమార్ సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్)
అశోక్ కుమార్ హల్దార్ (పశ్చిమబెంగాల్)
బల్‌దేవ్ సఇంగ్ (పంజాబ్)
భగవాన్‌దాస్ రాయిక్వర్ (మధ్యప్రదేశ్)
భరత్ సింగ్ భారతి (బీహార్)
భిక్ల్యా లడక్యా ధిండా (మహారాష్ట్ర)
బిశ్వ బంధు (బీహార్)
బ్రిజ్ లాల్ భట్ (జమ్ముకాశ్మీర్)
బుద్ధా రష్మి మణి (ఉత్తర్‌ప్రదేశ్)
డాక్టర్ బుధ్రి తటి (ఛత్తీస్‌గఢ్)
చంద్రమౌళి గడ్డమనుగు (తెలంగాణ)
చరణ్ హెంబ్రమ్ (ఒడిశా)
చిరంజి లాల్ యాదవ్ (ఉత్తర్‌ప్రదేశ్)
దీపికా రెడ్డి (తెలంగాణ)
ధార్మికలాల్ చునిలాల్ పాండ్యా (గుజరాత్)
గద్దె బాబు రాజేంద్రప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గఫ్రుద్దీన్ మీవాటి జోగి (రాజస్థాన్)
గంభీర్ సఇంగ్ యోన్‌జోన్ (పశ్చిమబెంగాల్)
గరిమెళ్ల బాలక్రిష్ణ ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (తమిళనాడు)
గోపాల్ జీ త్రివేది (బీహార్)
గూడూరు వెంకట్‌రావు (తెలంగాణ)
హెచ్‌వి హండే (తమిళనాడు)
హల్లీ వార్ (మేఘాలయ)
హరీ మాధబ్ ముఖోపాధ్యాయ (పశ్చిమబెంగాల్)
హరిచరణ్ సైకియా (అసోం)
హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లార్ (పంజాబ్)
ఇంద్రజిత్ సింగ్ సింధు (చండీఘర్)
జనార్ధన్ బాపురావు బోథే (మహారాష్ట్ర)
జోదేష్ డియురి (అసోం)
జుజెర్ వాసి (మహారాష్ట్ర)
జ్యోతిష్ దేబ్‌నాథ్ (పశ్చిమబెంగాల్)
కె.పజనీవెల్ (పుదుచ్చేరి)
కె.రామసామి (తమిళనాడు)
కె.విజయ్ కుమార్ (తమిళనాడు)
కబీంద్ర పుర్కయస్థ (అసోం)
కైలాస చంద్ర పంత్ (మధ్యప్రదేశ్)
కలమండలం విమల మీనన్ (కేరళ)
కెవాల క్రిష్ణన్ థక్రల్ (ఉత్తర్‌ప్రదేశ్)
ఖేమ్ రాజ్ సుంద్రియాల్ (హర్యానా)
కొల్లకల్ దేవకి అమ్మ జి (కేరళ)
కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ (తెలంగాణ)
కుమార్ బోస్ (పశ్చిమబెంగాల్)
కుమారసామి థంగరాజ్ (తెలంగాణ)
ప్రొఫెసర్ లార్స్-క్రిస్టియన్ కోచ్ (జర్మనీ)
లియుడ్‌మిలా విక్టోరోవ్న ఖోఖ్లోవ (రష్యా)
మాధవన్ రంగనాథన్ (మహారాష్ట్ర)
మాగంటి మురళీమోహన్ (ఆంధ్రప్రదేశ్)
మహేంద్రకుమార్ మిశ్రా (ఒడిశా)
మహేంద్రనాథ్ రాయ్ (పశ్చిమబెంగాల్)
మామిడాల జగదీష్ కుమార్ (ఢిల్లీ)
మంగళ కపూర్ (ఉత్తర్‌ప్రదేశ్)
మిర్ హాజిభాయ్ కసమ్‌భాయ్ (గుజరాత్)
మోహన్ నగర్ (మధ్యప్రదేశ్)
నారాయణ్ వ్యాస్ (మధ్యప్రదేశ్)
నరేష్ చంద్ర దేవ్ వర్మ (త్రిపుర)
నీలేష్ వినోద్‌చంద్ర మండ్లేవాలా (గుజరాత్)
నురుద్దీన్ అహ్మద్ (అసోం)
ఉథువార్ తిరుథణి స్వామినాథన్ (తమిళనాడు)
డాక్టర్ పద్మ గుర్మీత్ (లడఖ్)
పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి (తెలంగాణ)
పొఖిల లెక్‌థెపి (అసోం)
డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కొరె (కర్ణాటక)
ప్రతీక్ శర్మ (అమెరికా)
ప్రవీణ్ కుమార్ (ఉత్తర్‌ప్రదేశ్)
ప్రేమ్ లాల్ గౌతమ్ (హిమాచల్‌ప్రదేశ్)
ప్రొసెన్‌జిత్ ఛటర్జీ (పశ్చిమబెంగాల్)
డాక్టర్ పుణ్యమూర్తి నటేశన్ (తమిళనాడు)
ఆర్.కృష్ణన్ (తమిళనాడు)
ఆర్‌విఎస్ మణి (ఢిల్లీ)
రబిలాల్ తుడు (పశ్చిమబెంగాల్)
రఘుపత్ సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్)
రఘువీర్ తూకారామ్ ఖేడ్కర్ (మహారాష్ట్ర)
రజాస్టాపథి కలియప్ప గౌండర్ (తమిళనాడు)
రాజేంద్రప్రసాద్ (ఉత్తర్‌ప్రదేశ్)
రమారెడ్డి మామిడి (తెలంగాణ)
రామమూర్తి శ్రీధర్ (ఢిల్లీ)
రామచంద్ర గాడ్‌బోలె-సునీత గాడ్‌బోలె (ఛత్తీస్‌గఢ్)
రతిలాల్ బొరిసాగర్ (గుజరాత)
రోహిత్ శర్మ (మహారాష్ట్ర)
ఎస్‌జి సుశీలమ్మ (కర్ణాటక)
సంగ్‌యుసంగ్ ఎస్ పొన్‌గేనర్ (నాగాలాండ్)
నిరంజన్ దాస్ (పంజాబ్)
శరత్‌కుమార్ పాత్ర (ఒడిశా)
సరోజ్ మండల్ (పశ్చిమబెంగాల్)
సతీష్ షా (మహారాష్ట్ర)
సత్యనారాయణ్ నువాల్ (మహారాష్ట్ర)
సవిత పునియా (హర్యానా)
ప్రొఫెసర్ షఫీ ఫౌఖ్ (జమ్ముకాశ్మీర్)
శశి శేఖర్ వెంపాటి (కర్ణాటక)
శ్రీరంగ్ దేవబ లాడ్ (మహారాష్ట్ర)
శుభ వెంకటేశా అయ్యంగార్ (కర్ణాటక)
శ్యాంసుందర్ (ఉత్తర్‌ప్రదేశ్)
సిమాంచల్ పాత్రో (ఒడిశా)
శివశంకరి (తమిళనాడు)
డాక్టర్ సురేష్ హనగవడి (కర్ణాటక)
స్వామి బ్రహ్మదేవ్ జి మహరాజ్ (రాజస్థాన్)
టిటి జగన్నాథన్ (కర్ణాటక)
తగరామ్ భీల్ (రాజస్థాన్)
తరుణ్ భట్టాచార్య (పశ్చిమబెంగాల్)
టెకి గుబిన్ (అరుణాచల్ ప్రదేశ్)
తిరువారుర్ భక్తవత్సలం (తమిళనాడు)
త్రిపాఠి ముఖర్జీ (పశ్చిమబెంగాల్)
వీజినాథన్ కామకోటి (తమిళనాడు)
వెంపటి కుటుంబ శాస్త్రి (ఆంధ్రప్రదేశ్)
వ్లాదిమిర్ మెస్ట్‌విరిసిప్లీ (జార్జియా)
యుమ్నమన్ జత్రా సింగ్ (మణిపూర్)

## టెన్నిస్ స్టార్ విజయ్‌కు పద్మభూషణ్

### రోహిత్ శర్మ, హర్మన్ ప్రీత్‌లకు పద్మశ్రీలు




**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** దేశాభివృద్ధిలో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఇచ్చే పద్మ పురస్కారాల్లో ఈ ఏడాది క్రీడాకారులకు పెద్దపీట వేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాలలో భారత క్రికెట్ జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించిన రోహిత్ శర్మ, మహిళల టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ లకు పద్మశ్రీ అవార్డులకు ఎంపికయ్యారు. అలాగే భారత టెన్నిస్ దిగ్గజం, టెన్నిస్ కోర్టులో భారతదేశ కీర్తిని దశదిశలా చాటిన విజయ్ అమృత్‌రాజ్‌కు దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్ లభించింది.

## భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు అశోక చక్ర

**న్యూఢిల్లీ, జనవరి 25:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు భారత సైనిక పురస్కారం అశోక చక్రను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల 26న ఢిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం శుక్లాకు ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గత ఏడాది నిర్వహించిన యాక్సియం 4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విజయవంతంగా అంతరిక్ష యాత్ర పూర్తి చేసిన విషయం తెలిసిందే. యాక్సిఎం 4 మిషన్‌లో భాగంగా పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కి - విస్నియెస్కీ, టిబర్ కపులతో కలిసి ఐఎస్ఎస్‌కు వెళ్లిన శుభాంశు అంతరిక్షంలో అనేక ప్రయోగాలు చేశారు. ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను చిత్రీకరించారు. అంతరిక్షంలో వ్యోమగాముల మానసిక ఆరోగ్యంపై సైతం అధ్యయనం చేశారు.

## విరిసిన 'పద్మా'లు

>> నందన్ (రాజకీయం), బాలీవుడ్ దివంగత నటుడు ధర్మేంద్ర (కళా రంగం), కెటి థామస్ ( ప్రజా సంబంధాలు), నారాయణన్ (రచయిత), ఎన్.రాజమ్ (కళ)లకు పద్మవిభూషణ్ వరించింది. మలయాళ నటుడు మమ్ముట్టి, ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, ఝార్ఖండ్ మాజీ సిఎం శిబు సొరెన్ (మరణానంతరం), అడ్మాన్ పియూష్ పాండే (మరణానంతరం), కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్, సింగర్ అల్కా యాజ్ఞిక్, మాజీ టెన్నిస్ క్రీడాకారుడు విజయ్ అమృత్‌రాజ్, మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ, ప్రముఖ కేరళ సామాజిక నేత, ఎస్ఎన్‌డీపీ యోగం సుప్రీం వెల్లపల్లి నటేషన్, బిజెపి మాజీ ఎంపి వికె మల్హోత్రాలను పద్మభూషణ్‌లకు ఎంపిక చేసింది. క్రికెటర్ రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ వరించింది. అవార్డు విజేతల్లో మారుమూల, వెనుకబడిన ప్రాంతాలు సహా వివిధ ప్రాంతాలకు చెందినవారు. దశాబ్దాలుగా అట్టడుగు స్థాయిలో పనిచేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనోపాధి కల్పన, పారిశుద్ధం, పర్యావరణ స్థిరత్వం, సంప్రదాయ కళలు, వారసత్వ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలు అందించారు. పద్మ అవార్డులను అందుకోనున్న వారిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన 11 మంది ఉన్నారు. మామిడి రామారెడ్డి (పాడి, పశు సంవర్ధక విభాగంలో సేవలు), కళా విభాగంలో టాలీవుడ్ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, తెలంగాణకు చెందిన దీపికా రెడ్డి, సాహిత్యంలో వెంపటి కుటుంబశాస్త్రి(ఏపి), విజయ్ ఆనంద్ రెడ్డి, గడ్డిమానును చంద్రమోళి (తెలంగాణ), సంగీత కళాకారుడు, గతేడాది కన్నుమూసిన టిటిడి మాజీ విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు మరణానంతరం పద్మశ్రీ దక్కింది. యుజిసి మాజీ ఛైర్మన్, నల్లగొండ జిల్లాకు చెందిన మామిడాల జగదీష్ కుమార్ (ఢిల్లీ), సిసిఎంబి శాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ (తమిళనాడు)ను జన్యసంబంధిత పరిశోధనలకు గానూ పద్మశ్రీ అవార్డులు వరించాయి.

# రాష్ట్రాభివృద్ధిలో ఎంపీలు కీలకం

>> నుంచి రావాలని చెప్పారు. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల లోపు పోలవరం నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుంది. రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన జలవనరుల ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. నల్లమల సాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే ఎపి వాదనలు గట్టిగా వినిపించాలని సూచించారు. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి... మంజీరాకు నీళ్లను తరలించినా... ఏపీ అభ్యంతరం చెప్పలేదన్న విషయాన్ని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఇదే సందర్భంలో నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్ట్ కాదనే అంశాన్ని వివరించాలని సిఎం ఎంపిలకు స్పష్టం చేశారు. ఇక అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని, రెండో దశ అమరావతి కూడా ప్రారంభం కానుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఎక్కువ నిధులు రాబట్టడమే లక్ష్యం**

పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని సిఎం చంద్రబాబు ఎంపిలకు వివరించారు. ఇచ్చాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ వేసేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా రైల్వే శాఖలో ఎక్కువగా నిధులు ఉంటాయని.. వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను రైల్వే శాఖ పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్దంగా ఉందని పార్లమెంట్ నియోజకవర్గాల్లో అలాంటివి ఏమైనా ఉంటే ఆ పనులను గుర్తించి, నిధులను తెచ్చుకుని పనులు చేపట్టాలని సిఎం ఎంపిలకు సూచించారు. వైద్య రంగంలో ప్రస్తుతం రెండో స్థానంలో ఎపి ఉందని... పిపిపి పద్దతుల్లో ఆస్పత్రుల నిర్మాణం చేపట్టేందుకు, విజిఎఫ్ కూడా ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు. దీన్ని ప్రతి ఎంపీ దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. సభలో కానీ క్షేత్ర స్థాయిలో కానీ కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించవద్దని సిఎం ఆదేశించారు.

**జాతీయ అంశాలపైనా మాట్లాడండి:** విభజన సమస్యలు, జాతీయ రహదారుల విస్తరణ, సాగరమాల ప్రాజెక్టుల్లో చేపడుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సిఎం చంద్రబాబు ఎంపీలకు సూచించారు. కేంద్రం నుంచి ఏ మేరకు నిధులు రాబట్టవచ్చో చూడాలన్నారు. రాష్ట్రస్థాయి అంశాలే కాకుండా... జాతీయ స్థాయిలో ఎన్డీఏ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవడంతోపాటు... ప్రతిపక్షాలు బిజెపిపై విమర్శలు చేస్తున్న సమయంలో ధీటుగా సమాధానం చెప్పేందుకు చొరవ చూపాలని సిఎం ఎంపిలకు సూచించారు. మరోవైపు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపిలు కృషి చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. ఎంపిలు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ వస్తుండాలని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిపై చర్చ జరుగుతోందని వెల్లడించారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ఈ విషయం స్పష్టంగా కనిపించిందని చెప్పారు. దావోస్‌లో తాను వివిధ సెషన్లలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులతో సమావేశమయ్యాయని వారంతా ఇండియా సరైన మార్గంలో వెళ్తోందని చెప్పడంతో పాటు ఎపి అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని ఎంపిలకు లోకేష్ వివరించారు.

## అమరావతి నిర్మాణాన్ని ఆపేవారు లేరు..

>> ఇప్పటి వరకు 86.10 నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి, జాతికి అంకితం చేస్తాము. గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే. అమరావతి రైతులు, మహిళలు రాజధాని కోసం పోరాడుతుంటే బాత్ రూమ్ లపై డ్రోన్లు ఎగరేశారు. అమరావతి రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం పాదయాత్రకూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారు. గత పాలకుల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారు. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారు. ఆఖరుకు సింగపూర్ లాంటి ప్రభుత్వంపైనా అభాండాలు వేసి ప్రాజెక్టు నుంచి వైదొలిగేలా చేశారు. 2019- 24 వరకూ రాష్ట్రం తీవ్రస్థాయిలో అరాచకాలను భరించింది. గత పాలకులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారుఅని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. బాధ్యత కలిగిన నాయకుడిని కాబట్టే ప్రజలు నన్ను నాలుగోసారి ఎన్నుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఓటు.. బాధ్యత కూడా

>> అందించేందుకు ఎన్నికల సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకొని, ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ పిలుపునిచ్చారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ గతంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి కేవలంజనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునే వారు. ఇప్పుడు కొత్తచట్టం ప్రకారం, 18 ఏళ్లు నిండిన వారు సంవత్సరంలో నాలుగుతేదీలలో (జనవరి 1, ఏప్రిల్ 1,జూలై 1, అక్టోబర్ 1) ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేయడం అనేది ఆర్టికల్ 19 ప్రకారం లభించే భావ ప్రకటన, వ్యక్తిగత స్వేచ్ఛలో భాగమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. తొలుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వర్చువల్ గా తన సందేశాన్ని అందిస్తూ దేశంలో ఓటర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎలక్టోరల్ అధికారి డా.జి.లక్షీ       మ్మశ తదితరులు పాల్గొన్నారు.



పతాక ఆవిష్కరణ తరువాత గవర్నర్ ప్రసంగించేందుకు సిద్ధమైన వేదిక

## 'డే' వేడుకలకు అంతారెడీ

>> అధికారి ఆర్.సుస్మిత పరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తున్నారు. భారత ఆర్మీ , ఆంధ్రప్రదేశ్ 2వ పోలీస్ బెటాలియన్, సి.ఆర్.పి.ఎఫ్, పోలీసు సాయుధ దళాలు, ఆంధ్రప్రదేశ్ 16వ పోలీస్ బెటాలియన్, అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత ఇతివృత్తంతో ఆర్టీజిఎస్ శకటాలను ప్రదర్శించనున్నాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, ప్రోటోకాల్ సంచాలకులు మోహన రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గన్ మిస్ ఫైర్

>> మృతుని స్వగ్రామం సి బెళగల్ మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు పేర్కొన్నారు. తక్షణ సహాయం కింద ప్రభుత్వం లక్ష రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్పై బిందు మాధవి తెలిపారు.



నాందేడ్‌లోని గురుగోవింద్ సింగ్ సాయిబా సమాధి మందిరంలో డిసిఎం పవన్ కళ్యాణ్, మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్

## సంప్రదాయ జీవనంతోనే మానవీయ విలువలు

### నాందేడ్ గురుద్వారాను సందర్శించిన డిసిఎం పవన్

**విజయవాడ,జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ సనాతన సంప్రదాయక జీవనం అత్యుత్త మానవీయ విలువలను నేర్పుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. అనితర సాధ్యమైన త్యాగపూరిత జీవితాన్ని ప్రబోధిస్తుందన్నారు. గురు తేగ్ బహదూర్ సింగ్ దేశ ప్రజలందరికి స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన త్యాగమయ జీవనం ఆదర్శనీయమన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలసి నాందేడ్ లోని తఖ్త్ సచ్ కండ్ గురుద్వారాను ఆదివారం సందర్శించారు. సిక్కుల 10వ మత గురువు గురు గోవింద్ సింగ్ సాయిబా సమాధి మందిరాన్ని దర్శించుకున్నారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటి అయిన గురు ద్వారా హజూర్ సాహిబాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ విచ్చేసిన పవన్ కళ్యాణ్ మధ్యాహ్న సమయంలో సచ్ ఖండ్ గురు ద్వారాను సందర్శించారు. ఆయనకు గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికారు. గురు ద్వారా ప్రముఖుల చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ సంప్రదాయ సిక్కు తలపాగాను ధరించారు. అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్ కలసి పవన్ కళ్యాణ్ గురుద్వారాలో ప్రవేశించారు. ప్రధాన మందిరంలో గురుగోవింద్ సింగ్ సాయిబాకు ప్రార్ధనలు చేశారు. చాదర్ ను సమర్పించి నమస్కరించారు. అనంతరం గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రాన్ని పవన్‌కు అందజేసారు.అంతకు ముందు మొదటిసారి సచ్ కండ్ గురుద్వారాకి విచ్చేసిన పవన్ కళ్యాణ్ ఛైర్మన్ ఆధ్వర్యంలో సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురు ద్వారా జ్ఞాపికను, సిక్కులు ధరించే పవిత్ర ఆయుధం కిర్పాన్ ను బహూకరించారు. గురుద్వారా సందర్శన అనంతరం ప్రవన్ కళ్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ..గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిని నింపారు.

## వారం - వర్జ్యం

**26-01-2026, సోమవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**మాఘమాసం, ఉత్తరాయణం**
**శిశిర ఋతువు, శుక్లపక్షం, శ్రావణ కార్తె**
అష్టమి రా.9.15
అశ్వని మ.12.30
వర్జ్యం : రా.9.33-11.03
దు.మ.12.43-1.28
2) మ.2.59-3.44
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం:** ప్రముఖులను కలుసుకొని ముఖ్యమైన విషయాలపై చర్చిస్తారు. ప్రయాణాలలో చికాకులు ఏర్పడతాయి.

**మిథునం:** ఆస్తి వివాదాలు పరిష్కారమైన లబ్ధిపొందుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి.చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**కర్కాటకం:**ఎంతటి కార్యాన్నైనా దీక్ష పట్టుదలతో సాధిస్తారు. జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**సింహం:**చేపట్టిన పనులు సాఫీగా సాగడతాయి. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. వస్త్రలాభం.

**కన్య :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:**భాగస్వామ్య వ్యాపారాలు మినహా మూర్తి వ్యాపారాలు లాభాలబాటలో ఉంటాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త.

**ధనుస్సు:** చర్మ సంబంధ బాధలు కలుగకుండా జాగ్రత్తలు పాటించండి. రాజకీయరంగాల వారికి విదేశీ పర్యటనలు.

**మకరం:** జీవితాశయాన్ని ఏవిధంగా నయినా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు.సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్టి సాగిస్తారు.

**కుంభం:** మీ పరోక్షంలో జరుగుతున్న అన్ని పనులను కూడా గమనిస్తూ కఠినంగా ప్రవర్తిస్తారు. కళా, సినిమా రంగాలవారికి ప్రోత్సహకరంగా ఉంటుంది.

**మీనం :** సౌందర్య చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. సంతానాన్ని సక్రమమైన పంథాలో నడిపిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నారీశక్తితో దేశ వికాసం

>> లిఖించారు. గత సంవత్సరం చెస్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఇద్దరు భారతీయ మహిళల మధ్య జరిగింది. ఈ ఉదాహరణలు క్రీడా ప్రపంచంలో భారత్‌కు చెందిన నారీమణుల ఆధిపత్యానికి నిదర్శనం. దేశ ప్రజలు వారిని చూసి గర్విస్తున్నారు. పంచాయతీ రాజ్ సంస్థలలో మహిళా ప్రతినిధుల సంఖ్య దాదాపు 46 శాతంగా ఉంది. మహిళల రాజకీయ సాధికారతను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు నారీ శక్తి వందన్ అధినియం మరింత బలాన్ని ఇస్తుందని హర్షంప్రకటించారు. వికసిత భారత్ నిర్మాణంలో నారీ శక్తి పాత్ర కీలకమైనదని పేర్కొంటూ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజలు గుర్తించాలని సూచించారు. దేశ ప్రజలకు ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన వరమని, తమ ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా రాజకీయ అవగాహన కూడా పెరుగుతుందని అన్నారు. ఇటీవలి ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం గణనీయంగాపెరిగిందన్నారు. మహిళల సర్వోతముఖాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తోందని, బేటీ పడావో పేటా బచావోనుంచి రిజర్వేషన్లవరకూ మహిళలప్రాతినిధ్యం పెరిగిందన్నారు. 57 కోట్ల జన్‌ధన్‌ఖాతాలు మహిళల్లో పెరుగుతున్న స్వయంసమృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకూ అన్ని రంగాల్లోను మహిళల భాగస్వామ్యం పెరిగిందన్నారు. పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళల వాటా 56శాతానికి పెరిగిందని, నారిశక్తి వందన్ అధినియంతో మహిళల సాధికారతకు మరింత ప్రాధాన్యం పెరిగిందన్నారు. అణగారిన వర్గాల సంక్షేమానికి జన్‌జాతీయ గౌరవ్‌దివస్ జరుపుకుంటున్నామని అన్నారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిరోజును ఈ ప్రత్యేక దివస్ నిర్వహిస్తున్నామన్నారు. వైద్యఆరోగ్యపరంగా దేశంలో రక్తహీనతను తగ్గించేందుకు, సికెల్‌సెల్ అనీమియా నిర్మూలన మిషన్‌కింద ఆరుకోట్ల స్క్రీనింగ్స్ పూర్తిచేసుకోగలిగామన్నారు. పీఎం జన్‌మాన్‌యోజన, ధర్తీ, ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ వంటి పథకాలు గిరిజన నిమ్నజాతుల అభ్యునతికి నిర్దేశించినవేనని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివారు అన్నదాతలని వారి కృషితోనే ఆహారోత్పత్తుల్లో స్వయం సమృద్ధిని సాధించామని గుర్తుచేసారు. దేశంలో 81 కోట్లమందికి అంత్యోదయ పథకం కింద పిఎం గరీబ్‌కల్యాణ్ అన్నయోజన అమలుచేస్తున్నట్లు తెలిపారు. నాలుగు కోట్ల పక్కాగృహాల నిర్మాణం, నిరుపేదలకు మంచినీరు, విద్యుత్, ఇతర ప్రాథమిక వసతులన్నీ ఒనగూరుతున్నాయన్నారు. మహాత్మా గాంధీ నిర్దేశించిన సర్వోదయ స్ఫూర్తితోనే ఈపథకాలు కొనసాగుతున్నాయన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి మేరా యువభారత్ లేదా మై భారత్ వంటివి శాస్త్రసాంకేతికరంగాల్లో యువతలోని నైపుణ్యాన్ని మరింత మెరుగుపుస్తున్నాయన్నారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో యువత కీలక భూమిక పోషించనున్నదని ద్రౌపది ముర్ము తెలిపారు. జ్ఞానభారతం మిషన్‌తో మన సాంప్రదాయ వనరులైన ఫిలాసఫీ, మెడిసిన్, జ్యోతిషం, గణితం, సాహిత్యం, కళలు వంటి వాటిని భద్రపరుచుకుంటున్నామని ఆమె అన్నారు. భారత రాజ్యాంగంపై అవగాహన మరింత పెంచేందుకుగాను ప్రస్తుతం అన్ని భారతీయ భాషాల్లోను రాజ్యాంగప్రతులను అందుబాటులోకి తెచ్చామని ఆమె అన్నారు. దీనితో రాజ్యాంగంపై పూర్తి అవగాహనతోపాటు జాతీయతాభావం మరింతపెరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు మధ్య అంతరాలు పెరగకూడదని, వారధిగానే ఉండాలన్నారు. ఇందుకోసమే అనవసర చట్టాలు అనేకం రద్దు కావించామని, అనేక లొసుగులున్న బిల్లులను కూడా నిర్మూలించామన్నారు. ప్రజోపయోగకరంగా మారేందుకు చట్టాలను మరింత సరళీకృతంచేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధనలోభాగంగానే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ప్రపంచంలోని డిజిటల్ లావాదేవీల్లో 50శాతం భారత్‌లోనే కొనసాగుతున్నాయన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో గత ఏడాది మనం శత్రువులకు మన సత్తాను చూపించామని, అనేకమంది ఉగ్రవాదులు ఉనికినే కోల్పోయారని అన్నారు. రక్షణరంగంలో మన స్వయం సమృద్ధి అనడానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనమన్నారు. విలువైన పుడమితల్లి వనరులను భావితరాలకు మేలుచేసేవిధంగా సిద్ధంచేసామన్నారు.

26-01Pg3exHMNWJQE.qxd:26-01Pg3exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1



# తిరుమల సమాచారం

## సప్తవాహనాల్లో సిరుల తల్లి

### అశేషంగా విచ్చేసిన భక్తులు



**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమి పర్వదినాన సప్తవాహనాల్లో సిరులతల్లి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి ఆనందపరవశుల్ని చేసింది. రథసప్తమి వేడుకలు ఆదివారం తిరుచానూరులో అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 7గంటలకు ఆలయం వద్ద నుండి సూర్యప్రభవాహనంతో మొదలైన అమ్మవారి వాహనసేవలు వరుసగా హంసవాహనం, అశ్వ,గరుడ,చిన్నశేషవాహనాలపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 3.30గంటల నుండి 4.30గంటల వరకు అమ్మవారి ఉత్సవమూర్తికి విశేష స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు.ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అమ్మవారిని విశేషంగా అభిషేకించారు. సాయంత్రం 6గంటల నుండి పద్మావతిఅమ్మవారు చంద్రప్రభ,గజవాహనాలను అధిరోహించి భక్తులను బ్రోచారు. ఈ వాహనసేవల్లో పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ పి.హారీంద్రనాథ్, ఆలయ సూపరింటెండెంట్ సురేశ్, అర్చకులు,అధికారులు పాల్గొన్నారు.

**- సూర్యనారాయణస్వామి ఆలయంలో:** సూర్యజయంతివేళ తిరుచానూరులోని అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న సూర్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 6గంటలకు స్వామి అశ్వవాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. అశేషంగా తరలివచ్చిన భక్తులకు సాఫీగా దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా టిటిడి హిందూ దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత నృత్యకళాశాల విద్యార్థినులు బృందాల కోలాటలు, చెక్కభజనలతో స్వామివారి వాహనసేవ ముందు చక్కగా సేవలందించారు.

## ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి

### - వివిధ అలంకరణల్లో శ్రీవారి అభయం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథిసూర్యజయంతి పర్వదినాన శేషాచలంకొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చాడు. ఆదివారం ఉదయం తొలివాహనంగా 5.30గంటలకు శ్రీమన్నారాయణుడిగా సూర్యప్రభవాహనంపై దర్శనమిచ్చిన కలియుగదేవుడు ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలపై ఊరేగారు. చక్రస్నానమహోత్సవాన భక్తులు స్వామివారి పవిత్రపుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. అత్యంత ప్రధానమైన గరుడసేవలోనూ లక్షలాదిమంది భక్తులు మాఢవీధుల్లోఉండి మలయప్పస్వామిని దర్శించుకుని ముక్తిపొందారు. గంట విడిదిలో ఊరేగిన ఒక్కో వాహనసేవను ఆద్యంతం భక్తులు భక్తితో వీక్షించి స్వామివారికి కర్పూరహారతులిచ్చారు. సాధారణంగా ఏడాది బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు 16 వాహనసేవలు జరిగితే రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలపై దేవదేవుడు ఊరేగడం విశేషం. ఆపదమొక్కులవాడా గోవిందా..అనాథరక్షకా గోవింద..,మము కరుణించుస్వామీ అంటూ వేడుకున్నారు. ఆలయ మాఢవీధుల్లో ఉన్న ప్రతి భక్తునికి సంతృప్తికరంగా, ఆనందంతో అన్నప్రసాదాలు, టీ, కాఫీ, మజ్జిగ, తాగునీరు ఇలా సకల సౌకర్యాలు అందించామన్నారు.

## రథసప్తమిన 3లక్షలమంది భక్తులు

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:**సూర్యజయంతి రథసప్తమిన ఒకేరోజు 3లక్షలమంది భక్తులు స్వామివారి వాహనసేవలు వీక్షించారని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. భక్తులందరికీ సకలం సేవలు సంతృప్తికరంగా అందాయని అన్నారు. టిటిడి చేసిన ఏర్పాట్లపై భక్తులందరూ పరవశం చెందారని, చివరి వాహనసేవ వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు,14రకాల ప్రసాదాలు సేవాభావంతో అందించగలిగామన్నారు. గతంలో లేని విధంగా 15వేల వాహనాలు తిరుమలకు వచ్చాయన్నారు. ఆదివారం రాత్రి చంద్రప్రభవాహనసేవతో ముగిసిన రథసప్తమి వాహనసేవల్లో భక్తులను పలకరించి సేవలు గురించి తెలుసుకున్నారు. విజయవంతంగా రథసప్తమి ముగియడంతో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఛైర్మన్ నాయుడు అభినందనలు తెలిపారు.

## దేవదేవుని వాహనసేవల్లో న్యాయమూర్తులు



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై ఆదివారం సూర్యజయంతివేళ ఆనందోత్సాహంగా మాఢవీధుల్లో ఊరేగిన మలయప్పస్వామి ఉత్సవమూర్తులను సామాన్యభక్తులేగాక సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు కూడా కుటుంబంతో కలసిదర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి ప్రోటోకాల్ బ్రేక్ దర్శనాల్లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ ఎస్‌విఎన్ భట్టి, హైకోర్టు న్యాయమూర్తులు జస్టీస్ వెంకటజ్యోతిర్మయి ప్రతాప్, జస్టీస్ రవినాథ్ తిల్హారి,మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ దుప్పాల వెంకటరమణ కుటుంబసభ్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉదయం వేళ జరిగిన స్వామివారి సూర్యప్రభవాహనసేవలో న్యాయమూర్తులు తమతమ కుటుంబంతో కలసి సూర్యనారాయణుడి వాహనసేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించారు. రథసప్తమి వేళ ఆలయ మాఢవీధుల్లో ఊరేగిన మలయప్పస్వామి వాహనసేవల్లోనూ పాల్గొని భక్తులుగా పరవశం చెందారు.

## శ్రీవారి చెంత సేవాభాగ్యం దేవుడిచ్చిన అవకాశం

### - టిటిడి నూతన జెఇఒగా డాక్టర్ శరత్ బాధ్యతలు



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత సేవకుడిగా సేవలందించే భాగ్యం కలగడం ఆ దేవుడిచ్చిన అవకాశమని టిటిడి జెఇఒ(విద్య,వైద్యం)డాక్టర్. ఎ.శరత్ అన్నారు. అటు స్వామివారి భక్తులకు ,ఉద్యోగులకు ఇటు వైద్య,విద్యవిభాగాలకు తనవంతుగా పూర్తిస్థాయిలో సేవలందిస్తానని, అన్ని విధాలా అభివృద్ధిని కాంక్షిస్తూ పనితీరు సాగిస్తానని తెలిపారు. టిటిడి జెఇఒగా నియమితులైన విశ్రాంత ఏఎఎస్ అధికారి డాక్టర్ ఎ.శరత్ ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం ఆలయంలోపలకు చేరుకున్న శరత్ కుటుంబంతో తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు.

శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. అనంతరం డాక్టర్ శరత్‌తో రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ, బోర్డు సెల్ ఎఇఒ సుశీల ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయంలోపల దైవసన్నిధిలో తొలుత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు టిటిడి అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు. జెఇఒగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శరత్ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# ఎస్ఐఆర్ పై అనవసర వివాదం

### - ప్రజలకు ఉచిత పథకాలు అనుచితం: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### - విజయవాడ వన్‌టౌన్‌లో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించి, సుజనా హెల్త్ ఆన్ వీల్స్‌ను ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి



సుజనా హెల్త్ అన్ వీల్స్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి

**విజయవాడ,జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఐఆర్ పై అనవసర వివాదం సృష్టిస్తున్నారని మాజీ ఉప రాష్ట్రపతఇవెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తాను రిటైర్ అయ్యానని.. కానీ ఇంకా టైర్డ్ కాలేదంటూ చమత్కరించారు. ఉప రాష్ట్రపతిగా మాత్రమే తాను పదవీ విరమణ చేశాను కానీ.. పెదవి విరమణ చేయలేదంటూ వెంకయ్య నాయుడు తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. తాను ఉచిత పథకాలంటే ఇష్టపడనన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఉపాధిని చూపించాలన్నారు.క్యారెక్టర్, క్యాలిబర్, కండక్ట్, కెపాసిటీ ఉన్న ఏకైక నాయకుడు.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని భారత అభివర్ణించారు. ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలైనా.. నిస్పృహకు గురికాని నాయకుడు వాజ్‌పేయి అని గుర్తు చేశారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. విజయవాడ వెస్ట్ ని వైద్య సేవల్లో ఖిది బెస్ట్‌ఖిగా తీర్చిదిద్దడానికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి పెట్టుకొన్న లక్ష్యాన్ని నెరవేర్చడానికై రూపకల్పన చేసిన సుజనా హెల్త్ అన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా దాదాపు కోటి 35 లక్షల వ్యయంతో సుజనా ఫౌండేషన్ ద్వారా రెండు అత్యాధునిక మెడికల్ వ్యాన్స్ వెంకయ్యనాయుడు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోనికి తీసుకొని వచ్చారు. ఇందులో మొదటి వ్యాన్ లో సీనియర్ డాక్టర్ ఛాంబర్, పరీక్షా గది, బ్లడ్ ల్యాబ్ మరియు ఉచిత మందుల కోసం ఫార్మసీ ఉండగా రెండవ వ్యాన్ లో ఎక్స్ రే. ఈసీజీ., వంటి అత్యాధునిక పరికరాలతో డయాగ్నోస్టిక్ హబ్ ఏర్పాటు చేయబడింది. ఈ రెండు మెడికల్ వ్యాన్స్ స్థానిక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల తో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ఇంటి ముంగిటకే వస్తాయి. ఒకవేళ పెద్ద జబ్బులు ఉన్నట్లు తేలితే, వారికి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి (బిబిబీ) మరియు మంగళగిరి విఖి , మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. అక్కడ రోగులకు సాయం చేయడానికి ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా కోఆర్డినేటర్ ఆన్ డ్యూటీ ని నియమించారు. ఇలా ఎన్నో ఉన్నత లక్ష్యాలతో.అత్యాధునిక సదుపాయాలతో కూడిన ఈ మొబైల్ వైద్య వ్యవస్థలను నేటి ఉదయం శ్రీ యం వెంకయ్యనాయుడు, ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అనే సిద్ధాంతాన్ని వాజ్‌పేయి నమ్మారని వివరించారు. మూడు సార్లు ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడానికి వాజ్‌పేయి, అద్వానీ కారణమని చెప్పారు.వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకొని అడుగులు వేయాలంటూ మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. అట్టడుగున ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా పని చేశారంటూ వాజ్‌పేయి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. బడి, గుడి, అమ్మ ఒడిలో మాతృబాషలో మాట్లాడాలని సూచించారు. ఇంగ్లీషు రాకపోతే చదువు రాదనే మాట అబద్ధమన్నారు. వీధి బడిలో చదువుకున్న తాను ఉప రాష్ట్రపతి అయ్యానని.. మాతృభాషలో చదువుకున్న వాళ్లు రాష్ట్రపతి అయ్యారని వివరించారు. ప్రభుత్వంలో పని చేసే వాళ్లు అవినీతికి దూరంగా ఉండాలని హితవు పలికారు. పేదరికాన్ని దేశంలో నిర్మూలించాలన్నారు.

## రూ.2.50 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

### - ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన వన్‌టౌన్ పోలీసులు

**చిత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త:** చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు 2.50 లక్షల రూపాయల విలువైన 6.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ సాయినాథ్ వివరాలు వెల్లడిస్తూ చిత్తూరు వన్‌టౌన్ పోలీసులకు గంజాయి రవాణాపై కచ్చితమైన సమాచారం అందడంతో ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ సిబ్బందితో కలసి ఆదివారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్ వెనుకవైపు వున్న ఖాళీ ప్రదేశంకు వెళ్ళి నిఘా పెట్టారన్నారు. ఈ క్రమంలో అక్కడ ఒక పురుష, ఒక మహిళ అనుమానస్పదంగా కన్పించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తే గంజాయి అక్రమ రవాణా వ్యవహారం బహిర్గం అయ్యిందన్నారు. వీరి నుండి 6.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేయడంతో పాటు వారి నుండి 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు వెల్లడించారు. పట్టుబడిన వారిలో ఎస్‌ఆర్ పురం మండలం ఎఎంపురం గ్రామంకు చెందిన మహిళ బుజ్జి(27), అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడేపల్లి పంచాయతీ బయలుకించంగి గ్రామంకు చెందిన కాకరి శివతేజ(25) వున్నారన్నారు. ఈ వ్యవహారంలో మరికొంత మంది వున్నారని, వీరికి గంజాయి ఎక్కడి నుండి వస్తుంది! వీరు స్థానికంగా ఎవరెవరికి విక్రయిస్తున్నారు! అనే వివరాలను వీరితో పాటు వున్న వ్యక్తులు దొరికితే తెలుస్తుందన్నారు. వారిని సైతం ఒకటి రెండు రోజుల్లో పట్టుకుని అరెస్టు చేస్తామన్నారు.

## పోలవరానికి సింగిల్ నోడల్ ద్వారా రూ.5,929 కోట్ల నిధులివ్వండి

### - మూడో విడత అడ్వాన్స్‌పై కేంద్రానికి ప్రభుత్వం లేఖ



నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్ట్

**విజయవాడ.జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం కేటాయించిన నిధుల్లో మూడో విడత అడ్వాన్సుగా సుమారు రూ.5,929 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అధికారులు కేంద్రాన్ని కోరారు. ఈ అంశం ఆర్థిక శాఖ, కేంద్ర జలశక్తిల పరిశీలనలో ఉంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల్లో కేంద్రం ఇప్పటికే రెండు విడతలుగా దీనికి అడ్వాన్సు నిధులిచ్చింది. వీటిలో రాష్ట్రం 80 శాతానికి పైగా ఖర్చు చేసింది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు మూడో విడత ఇవ్వాలంటు కూడా లేఖ రాసింది. ఈ నిధులిచ్చే విధానాన్ని మార్చాలని కేంద్ర అధికారులు మొదట భావించారు. ప్రస్తుతం ఆ విధానం మారిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని, ఇప్పటి వరకు ఇస్తున్న సింగిల్ నోడల్ ఖాతా విధానాన్నే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ అధికారులు దీనిపై తాజాగా లేఖ రాశారు. దీంతో మూడో విడత అడ్వాన్సు నిధులు కూడా కేంద్రం నుంచి రానున్నాయి. రెండు విధానాల్లో (స్పర్శ్ విధానం, సింగిల్ నోడల్ ఏజెన్సీ) కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఆర్థికశాఖ, నిధులు విడుదల చేస్తోంది. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టుకు సింగిల్ నోడల్ ఖాతా విధానంలోనే నిధులిచ్చింది. ఇప్పుడు మాత్రం దీన్ని మార్చి స్పర్శ్ నమూనాలో విడుదల చేస్తామని పేర్కొంది.

## రాజధాని అమరావతి అభివృద్ధి కోసం భూములు ఇస్తాం..

### - ముఖ్యమంత్రి చంద్రబాబు పైన అపార నమ్మకం ఉందన్న పెదమద్దూరు రైతులు..

**విజయవాడ,జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి మండలంలోని పెదమద్దూరు సీఆర్డీఏ కార్యాలయంలో యూనిట్ సిబ్బంది, రైతులతో పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్ సమావేశం నిర్వహించారు.ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ను వేగవంతం చేయడం పై సమావేశంలో సీఆర్డీఏ సిబ్బందికి ఎమ్మెల్యే పలు సూచనలు చేసారు.,రైతులకు ఉన్న పలు అనుమానాలను స్వయంగా విని ఎమ్మెల్యే నివృత్తి చేసారు.ముఖ్యమంత్రి పై నమ్మకం ఉంచి భావితరాల భవిష్యత్తు కోసం ల్యాండ్ పూలింగ్ కు ముందుకు రావాలన్నారు..త్వరితగతిన ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేస్తే రాష్ట్ర అభివృద్ధికి దోహద పడుతుందన్నారు.సమావేశంలో సిఆర్డిఏ అధికారులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కౌలు పెంచాలని రైతులు విజ్ఞప్తి చేశారు రిటర్నబుల్ ప్లాట్లు వైకుంఠపురం గ్రామ రైతులకు ఎక్కడ ఇస్తే మాకు అక్కడే ఇవ్వమని విజ్ఞప్తి చేశారు.ఇచ్చేదానికి అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సూర్యజయంతిన సూర్యప్రభపై శ్రీమన్నారాయణుడు

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం ఉదయం సప్తగిరీశుడు సూర్యప్రభవాహనంపై శ్రీమన్నారాయణుడిగా భక్తులనుకటాక్షించాడు. సూర్యమండల మధ్యవర్తి సూర్యుడు. ఏడాదిలో తొమ్మిదిరోజులు శ్రీవారికి బ్రహ్మోత్సవాలు జరిగితే మాఘమాసం సప్తమితిథి సూర్యజయంతిన ఒకేరోజు ఏడువాహనాలపై మలయప్పస్వామి దర్శనమివ్వడం ప్రత్యేకత. ఆదివారం ఉదయం 5.30గంటలకు మలయప్పస్వామిని శ్రీమన్నారాయణుడిగా విశేష ఆభరణాలతో అలంకరించిన అర్చకులు వాహనమండపం వద్దకు వేంచేపు చేయించి సూర్యప్రభవాహనంపై కొలువుదీర్చారు. అర్చకులు కర్పూర హారతులిచ్చిన అనంతరం వాహనం మాఢవీధుల్లోకి బయలుదేరింది. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. ముందురోజురాత్రి నుండి ఏడుకొండలవాడి దర్శనం కోసం మాఢవీధుల్లోని గ్యాలరీల్లో నిరీక్షించిన భక్తులకు ఒక్కసారిగా దర్శనం కలగడంతో గోవింద..గోవింద నామస్మరణలతో మాఢవీధులు మారుమోగాయి.



సూర్యజయంతిన శ్రీవారి ఆశీస్సులు

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో సూర్యజయంతివేళ ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోవడం శుభమని పలువురు ప్రముఖులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం సినీ నిర్మాత, నటుడు మంచు మోహన్‌బాబు కుమార్తె సినీనటి మంచులక్ష్మి, ఎమ్మెల్యే, టిటిడి బోర్డుసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'మై ఇండియా మై ఓటు' థీమ్‌తో ముందుకెళ్లాలి

### - తిరుపతిలో జాతీయ ఓటర్లదినోత్సవాన ర్యాలీ

**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఓటు హక్కు ప్రాధాన్య తెలుసుకుని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి నగరపాలక కమిషనర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. 18సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతోవిలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువ ఓటర్లు తెలుసుకుని అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## ఫిబ్రవరి 17న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### - ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

**విజయవాడ.జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఫిబ్రవరి ) 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 21వ ఖిజాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంఖి జరగనుంది. ఏడాది నుంచి 19 ఏళ్లలోపు ఉన్న రాష్ట్రంలోని 1,11,63,762 మందికి అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. ఏడాది నుంచి ఐదేళ్లలోపు పిల్లలు రాష్ట్రంలో 23,09,699 మంది ఉన్నారని ఆదివారం విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మిగిలిన వారు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్నారని తెలిపారు కొందరు బడి బయట ఉన్నారన్నారు.

30వ వర్ధంతి
26 జనవరి 2026



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 30వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
(Non-Govt. Public Charitable Trust)

25-1P□g7exHMNWJQE.qxd:25-1P□g7exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1



# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకం

## ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్



విజయవాడ, జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజాస్వామ్య వ్యవస్థలో నేటి తరం అంతా ఓటు విలువ, వారి హక్కులు తెలుసుకోవాలి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ అన్నారు. ఎపి బిజెపి కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు జరిగాయి. జాతీయ జెండా మన ఎజెండా అంటూ తొలి ఓటరుకు పి.వి.ఎన్ మాధవ్ జాతీయ జెండాను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. "ప్రపంచ దేశాల అన్నింటిలో మన దేశంలోనే పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. మన దేశంలో రాజుల కాలంలో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామాల్లో ఓటింగ్ జరిగింది. దీని గురించి చాణిక్యుని అర్ధ శాస్త్రంలో ప్రస్తావన ఉంది. అలానే అమెరికా కన్నా భారతదేశంలోనే ఓల్డ్ డెమోక్రసీ ఉంది. మన దేశంలో మూడు రకాల ఎన్నికలలో ఓటు వేస్తాం. 196 దేశాలకు 50 దేశాల్లో కూడా మూడు రకాల ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంగ్లాండ్ లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మరోవైపు చైనాలో ఎన్నికలే లేవు. మన యువత ప్రజాస్వామ్యం రక్షించేందుకు పోరాటం చేయాలని పిలుపునిస్తున్నాము. ఓటు ప్రాథమిక హక్కు, ఓటు వేసిన వారికే సంక్షేమ పథకాలను అందించాలి. బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన వంతుడు.. అందువల్ల రాజ్యాంగం సమగ్ర రచన జరిగింది. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటు నమోదు జరుగుతుంది, ఆథార్ కార్డు, ఫొటో ఇస్తే ఓటు నమోదు చేస్తారు" అని ఆయన తెలిపారు.

# ఉగాది నాటికి 5 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి: మంత్రి పార్థసారధి



విజయవాడ, జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఉగాది నాటికి 5 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఉగాది నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు రోజువారీ లక్ష్యాలను నిర్ధేశించుకోవాలన్నారు. ప్రతిరోజూ ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన గృహ నిర్మాణాల్లో లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. కాలనీల్లో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేందుకు వీలుగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను వెంటనే తయారు చేయాలని, ఇతర ప్రభుత్వ శాఖలు, పంచాయతీరాజ్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## రాజధాని అమరావతి రెండో దశలో 709.6 చ.కి.మీ.ల మేరకు

# విస్తరణ మాస్టర్‌ప్లాన్



● ప్రణాళిక పరిధిలో 50 గ్రామాలు, 1.75 లక్షల ఎకరాలు

● రెండో దశలో ప్రస్తుతం 7 గ్రామాల్లోనే భూసమీకరణ

విజయవాడ, జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి రెండో దశ విస్తరణ ప్రణాళికలో భాగంగా సీఆర్డీఏ కీలక కార్యచరణ చేపట్టింది. ఇందులో భాగంగా రెండో దశలో మొత్తం 709.6 చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ రూపకల్పనకు చర్యలు చేపట్టింది. రెండో దశలో ప్రస్తుతం భూసమీకరణ చేస్తున్న ఏడు గ్రామాలు సహా మొత్తం 50 గ్రామాలున్నాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆ ప్రాంతాన్ని నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయడం, రహదారులు వంటి మౌలిక వసతుల్ని అభివృద్ధి చేసి, రాజధానితో అనుసంధానించడం లక్ష్యంగా 709.6 చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాబోయే కాలంలో ఈ ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం బృహత్ ప్రణాళిక రచించనున్నారు. స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్, అంతర్జాతీయ విమానాశ్రయం వంటివి ఈ ప్రాంతంలో రానుండగా, కీలక రహదారుల విస్తరణ భాగం కానుంది. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికలో భాగంగా రెండో దశలో మొత్తం 709.6 చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ రూపొందించనున్నారు. ఈ పరిధిలో రెండో దశలో ప్రస్తుతం భూసమీకరణ చేస్తున్న ఏడు గ్రామాలు సహా మొత్తం 50 గ్రామాలున్నాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆ ప్రాంతాన్ని నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయడం, రహదారులు వంటి మౌలిక వసతుల్ని అభివృద్ధి చేసి, రాజధానితో అనుసంధానించడం లక్ష్యంగా 709.6 చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాజధాని రెండో దశ మాస్టర్‌ప్లాన్ రూపకల్పనకు సిఆర్‌డిఏ 6 నెలల గడువు నిర్దేశించింది. రెండు దశల్లో మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారు. ప్రస్తుతం భూసమీకరణ చేస్తున్న 7 గ్రామాలకు సంబంధించి వివరణాత్మక మాస్టర్‌ప్లాన్‌తో పాటు, మిగతా 43 గ్రామాలకు స్ట్రక్చర్‌ఇండికేటివ్ ప్లాన్ రూపొందిస్తారు. ప్రస్తుతం రెండో దశలో భూసమీకరణ చేస్తున్న ప్రాంతంలో స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ వంటివి ఏర్పాటు చేయబోతున్నారు. రాజధాని విస్తరణలో భాగంగా భవిష్యత్తులో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు, అనేక ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో రాబోతున్నాయి. అప్పటి అవసరాలకు తగ్గట్టు మళ్లీ భూసమీకరణ చేస్తారు. అలా కొత్తగా భూసమీకరణ చేసిన ప్రతిసారీ ఆ కొద్ది ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ చేయడం సాధ్యం కాదు. కాబట్టి రాజధానిని ఆనుకుని ఉన్న 709.6 చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి ఇప్పుడు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నట్టు సీఆర్‌డీఏ అధికారులు తెలిపారు. రాజధాని అమరావతికి కొనసాగింపుగా రెండో దశలో ప్రణాళికాబద్ధమైన, సుస్థిర, సమీకృతాభివృద్ధి, స్పోర్ట్స్ సిటీ వంటి థీమాటిక్ సిటీలను అభివృద్ధి చేయడం ఈ మాస్టర్‌ప్లాన్ ప్రధాన లక్ష్యం. అమరావతిలో ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న ప్రధాన రహదారుల్ని రెండో దశకు విస్తరించనున్నారు. వాటిలో కొన్ని రహదారుల్ని అవుటర్‌రింగ్ రోడ్డుతో అనుసంధానించబోతున్నారు. ఈఅనుసంధానం ఎలా అనేదీ మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరుస్తారు. రాజధాని విస్తరణ ప్రణాళిక అమలుకు అవసరమయ్యే మూలధన వ్యయం, దానికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ ప్రణాళికను కూడా మాస్టర్‌ప్లాన్‌లో వివరిస్తారు. ఏ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు, ప్రాజెక్టులు, డెవలప్‌మెంట్ నోడ్‌లు ఏర్పాటు చేయాలి వంటి స్పెషియల్ ప్లానింగ్ ఉంటుంది. రవాణా, ట్రంక్‌రోడ్లు, తాగునీరు, మురుగునీటి పారుదల వ్యవస్థ, విద్యుత్ సదుపాయం వంటి మౌలిక వసతుల ప్రణాళికలనూ సిద్ధం చేస్తారు. భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు స్థలాలు కేటాయించగా సీఆర్‌డీఏకి వచ్చే భూముల్ని విక్రయించడం, దీర్ఘకాలిక లీజు, జాయింట్ డెవలప్‌మెంట్ వంటి నమూనాల ద్వారా ఆర్థిక వనరుల సమీకరణ ప్రణాళికనూ సిద్ధం చేస్తారు. ప్రస్తుతం ఉన్న గ్రామాల్ని ఏ మాత్రం కదిలించకుండా మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తారు.

# నెల్లూరు నగర వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు



నెల్లూరు క్రైమ్, జనవరి 25, ప్రభాత వార్త: రిపబ్లిక్ డే ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా ఆత్మకూరు బస్టాండ్, రైల్వేస్టేషన్ వద్ద నెల్లూరు టౌన్ ఏఎస్‌పి దీక్ష ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. జిల్లా యస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, రానున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు నవాబ్ పేట పరిధిలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద, రైల్వే స్టేషన్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఏఎస్పీ తెలిపారు. నెల్లూరు టౌన్ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా పని చేస్తుందన్నారు. ఈ తనిఖీలను ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసు బలగాలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ల సహకారంతో విస్తృతంగా నిర్వహించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ తనిఖీలల్లో సంతపేట సీఐ వైవి సోమయ్య, చిన్న బజారు సీఐ సిహెచ్ కోటేశ్వరరావు, నవాబుపేట సీఐ వేణుగోపాల్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సదుపాయాలేమీ వద్దు

## ● సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు



సిఎం చంద్రబాబుతో సత్యనారాయణ రాజు

విజయవాడ, జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్య నారాయణ రాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎపి ప్రభుత్వం తాజాగా ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ప్రత్యేకంగా ఆశ్రమం నిర్వహణతో పాటుగా ఆరోగ్య పరమైన సూచనలు.. సలహాలు ఇవ్వటం ద్వారా మంతెన ప్రముఖ గుర్తింపు పొందారు. తాజాగా సిఎం చంద్రబాబుతో మంతెన సమావేశమయ్యారు. ఈ సమయంలో ప్రకృతి వైద్య సలహాదారుగా తన బాధ్యతలపైన చర్చించారు. అదే సమయంలో సలహాదారు హోదాలో తన నిర్ణయం ఏంటో వెల్లడించారు. ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అనుభవాన్ని వినియోగించుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. డాక్టర్ రాజు రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానాలపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. మంతెన ఇప్పటికే అమరావతి సమీపంలో మంతెన ఆరోగ్యాలయం పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంతెన సత్యనారాయణ రాజు సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి డాక్టర్ మంతెన 35 సంవత్సరాల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సంజీవని ప్రాజెక్టు వంటి అనేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు లాంటి నిపుణుల సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజుకు సూచించారు. తాను ఏ హోదాలు, పోస్టులు తీసుకోకూడదనే నియమాన్ని పెట్టుకున్నానని వివరించారు. తాను వెనుక ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వ సహకారం ఉంటే తాను చేస్తున్న పనికి రెట్టింపు ఉత్సాహంతో, ఎక్కువ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని పేర్కొన్నారు. అయితే, హోదా లేకపోతే మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ముఖ్యమంత్రి వివరించారు. దీనివల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో.. మంతెన తాను సలహాదారుగా ఉండాలంటే, క్యాబినెట్ హోదాతో వచ్చే ఏ సదుపాయాలనూ తాను తీసుకోనని స్పష్టం చేశారు. ఇందులో నెల జీతం, ప్రభుత్వ కారు, ఇతర ఖర్చులు, ఇంట్లో సహాయకుల జీతాలు, విమాన, రైలు టిక్కెట్లు, కార్యాలయ సదుపాయాలు వంటివి ఏవీ స్వీకరించనని స్పష్టం చేసారు. చివరకు మంతెన అభిప్రాయాలకు ముఖ్యమంత్రి అంగీకరించారు.


## వెండిరథంపై విహరించిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి




# జై చెన్నకేశవ.. .... జై చెన్నకేశవ

## కన్నుల పండుగగా రథసప్తమి వేడుకలు

మార్కాపురం, జనవరి 25 ప్రభాతవార్త: మార్కాపురం పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ ్మ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన రథసప్తమి వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ దేవస్థానంలో పశ్చిమ ప్రాంత ప్రజల ఇలవేల్పైన శ్రీ లక్ష్మీ ్మ చెన్నకేశవ స్వామి ఒకే రోజులో ఏడు వాహనాలపై భక్తులకు దర్శనం ఇవ్వడం విశేష ఆకర్షణగా నిలిచింది. వేకువజామున సూర్యప్రభ వాహనంతో ప్రారంభమైన సప్త వాహనాల ఉత్సవాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయి. శేష వాహనం, గరుడ వాహనం, హంస వాహనం, చక్రస్నానం, చంద్రప్రభ వాహనం తదితర వాహనాలపై స్వామివారు దర్శనమివ్వగా, ప్రతి వాహనోత్సవంలో ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి డిఎస్పీ యూ నాగరాజు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. రథసప్తమి కమిటీ అధ్యక్షులు యక్కలి కాశి విశ్వనాథం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తదితర ప్రముఖులు సంప్రదాయ దుస్తులలో పాల్గొని పల్లకీ సేవలో భాగస్వాములయ్యారు. సాయంత్రం 6 గంటలకు నిర్వహించిన స్వామివారి వెండి రథోత్సవం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలాదిమంది భక్తుల మధ్య నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా ఈ ఘట్టం అంగరంగ వైభవంగా జరిగింది.



రథసప్తమి సందర్భంగా ధార్మిక, ప్రజా, వ్యాపార సంఘాలు, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రధాన వీధులలో సుమారు 25 ప్రాంతాల్లో అన్న ప్రసాదాలు, అల్పాహారాలు, మజ్జిగ, నీళ్ల పాకెట్ల పంపిణీ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రివరకు భక్తజన సందడితో పట్టణం కిటకిటలాడింది. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేపట్టగా, మున్సిపాలిటీ శాఖ పారిశుధ్య చర్యలు తీసుకుంది.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో గొలమారి శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, డీఎస్పీ యు.నాగరాజు, సీఐ పి.సుబ్బారావు, ఎస్ ఐ ఎం.సైదుబాబు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడలో తొలిసారి జిల్లాస్థాయి

# గణతంత్ర దినోత్సవాలు

విజయవాడ(గన్నవరం), జనవరి 25, ప్రభాతవార్త: విజయవాడ నగరంలో తొలిసారి జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈమేరకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగసుందరంగా ముస్తాబు చేసారు. ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాస్థాయి గణతంత్ర, స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగేవి. రాష్ట్రవిభజన అనంతరం 2014 నుండి రాష్ట్రస్థాయి వేడుకలను విజయవాడలో నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాగా విడిపోయినప్పటికీ విజయవాడలో రాష్ట్రస్థాయి ఉత్సవాలు నిర్వహిస్తుండటంతో ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రమైన విజయవాడలో జిల్లాస్థాయి ఉత్సవాలు నిర్వహించే అవకాశం రాలేదు. రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం కావటంతో ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రమైన విజయవాడలో తొలిసారి జిల్లాస్తాయి ఉత్సవాలు నిర్వహణకు సన్నాహాలు చేసారు. సోమవారం విజయవాడలో తొలిసారి నిర్వహించనున్న జిల్లాస్థాయి గణతంత్ర వేడుకలకు కలెక్టర్ లక్ష్మీశా ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. జిల్లా అభివృద్ధిని సూచించే విధంగా 18శకటాలను వేడుకలలో ప్రదర్శించేందుకు సిద్దం చేసారు. ఈఉత్సవాలకు పెద్దసంఖ్యలో విద్యార్ధులు ప్రజలు పాల్గొనేందుకు ఏర్పాట్లు చేసారు. జేసి ఇలక్కియా, ఆర్డీఓ కావూరి చైతన్యలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతీయపతాకం ఆవిష్కరణ అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించనున్నారు. నగర కమీషనర్ రాజశేఖర్‌బాబు హాజరుకానున్నట్లు అధికారులు తెలిపారు.

# నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు మృతి

● భవనం సెల్లార్ నుంచి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ టీమ్ ● 22 గంటలకుపైగా రెస్క్యూ ఆపరేషన్

● రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన ప్రభుత్వం



**హైదరాబాద్(గోషామహల్), జనవరి 25, ప్రభాతవార్త :** నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో సహాయక చర్యలు కొలిక్కి వచ్చాయి. సుమారు 22 గంటలపాటు శ్రమించి భవనంలో చిక్కుకున్న ఐదు మృతదేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. దట్టమైన పొగల కారణంగా రిస్క్యూ ఆపరేషన్ ఆలస్యమైంది. చిన్నారులు ప్రణీత్ (11), అఖిల్(7)తో పాటు బీబీ(55), మహ్మద్ ఇంతియాజ్(27), సయ్యద్ హబీబ్(40) మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. సహాయక చర్యలను డీసీపీ శిల్పవల్లి పర్యవేక్షి ంచి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అయిన వారు విగతజీవులా కనిపించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్ అమ్మమ్మ, నాన్నమ్మలు లబోదిబోమంటున్నారు. మొన్నటి వరకు తమతోనే కలిసి సరదాగా గడిపారని ఇంతలోనే ఇలాజరిగిపోయిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. హబీబ్, ఇంతియాజ్, బీబీల కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. ఆదివారం ఉదయం సెల్లార్‌లో గుంత తవ్వి రెస్క్యూ బృందంలోనికి వెళ్లారు. ఇందుకోసమే సెల్లార్‌కు జేసీబీ సాయంతో రంధ్రాలు చేశారు. లోపల పొగ అంతా బయటకు వెళ్లిన తరువాత సహాయక బృందాలు సెల్లార్‌లో గాలించాయి. భవనం లోపల చిక్కకున్నవారిని రక్షి ంచేందుకు 200 మంది సిబ్బంది శ్రమించారు. వీరిలో ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్, హైడ్రా, ఫైర్, పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాల సిబ్బంది ఉన్నారు.

**రూ.5 లక్షల పరిహారం**

అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపటాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతకుముందు భవనంలో చిక్కుకుపోయిన తమ వారి ఆచూకీ చెప్పాలంటూ ఐదుగురు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. ఓ దశలో వారు గోడ పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు, అధికారులు వారిని అతికష్టంగా నిలువరించి నచ్చచెప్పారు. సెల్లార్‌లో దట్టంగా పొగ వ్యాపించడంతో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోందని వివరించారు.

**ప్రమాద తీవ్రత పెరగడానికి కారణం అదేనా..**

నాంపల్లి స్టేషన్ రోడ్డులోని హిందీ ప్రచార్‌సభ భవనం పక్కన సాయి విశ్వాస్ ఛాంబర్స్ ఐదంతస్తుల భవనంలో బచ్చాస్ ఫర్మిచర్ దుకాణం ఉంది. శుక్రవారం రాత్రి కంటైనర్‌లో చైనా నుంచి భారీగా ఫర్మిచర్ వచ్చింది. దాన్ని రెండు సెల్లార్లలో భద్రపరిచారు. దుకాణంలో సుమారు 22 మంది పనిచేస్తున్నారు. అక్కడ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న యాదయ్య, లక్ష్మీ దంపతులు.. తమ ఇద్దరు పిల్లలు ప్రణీత్, అఖిల్‌లతో కలిసి సెల్లార్‌లో నివాసం ఉంటున్నారు. శనివారం పిల్లలిద్దరూ పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోయారు. పిల్లల్ని సెల్లార్‌లోనే ఆడుకోవాలని చెప్పి తల్లి దండ్రులు పనిమీద బయటకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భవనంలోని రెండు సెల్లార్లలో అగ్నిప్రమాదం సంభవించింది. పొగలు రావడం గమనించి సిబ్బంది బయటకు పరుగులు తీశారు. దుకాణంలో పనిచేస్తున్న మహ్మద్ ఇంతియాజ్, శాస్త్రీపురం ప్రాంతానికి చెందిన సయ్యద్ హబీబ్‌లు.. సెల్లార్లో చిక్కుకున్న ప్రణీత్, అఖిల్, బీబీ అనే వృద్ధురాలిని బయటకు తీసుకువచ్చేందుకు లోపలికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో పోలీసులు, ఫైర్, హైడ్రా సహా పలు విభాగాల సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

**భారీగా ఫర్నిచర్ నిల్వతో పెరిగిన ప్రమాదం తీవ్రత**

ఫర్నిచర్ షాప్ యాజమానికి భవనంలోని రెండు సెల్లార్లలో భారీగా ఫర్ని చర్‌ను నిల్వ ఉంచడం వలన ప్రమాదం తీవ్రత పెరిగిపోయిందని పోలీసులు, ఫైర్ సెఫ్టీ అధికారులు భావి స్తున్నారు. పార్కింగ్ కోసం ఉపయోగిం చాల్సిన సెల్లార్లలో ఫర్నిచర్ ఎందుకు నిల్వచేయాల్సి వచ్చింది ఇందుకు అనుమతి ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. సెల్లార్‌లో మంటలు ఎలా వ్యాపించాయి కారణాలేంటి? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 'నిబంధనలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగు తాయి. తనిఖీలు నిర్వహించినప్పుడు మాత్రమే నిబంధనలు పాటించి, ఆ తర్వాత అక్రమదందా సాగిస్తు న్నారు. సెల్లార్‌ను కేవలం పార్కింగ్ అవసరాలకు మాత్రమే వాడుకోకుండా వ్యాపారాలకు వినియోగించడం వల్లే సమస్య పెద్దదవుతోంది' విక్రమ్‌మాన్ సింగ్ పేర్కొన్నారు.

# సెల్లార్‌లో రసాయనాలతోపాటు రెగ్జిన్, ఫర్నీచర్ నిల్వ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** నాంపల్లిలో ఫర్నీచర్ గోదాములో శనివారం సంభవించిన భారీ అగ్నిప్రమాదంపై ఫైర్‌సర్వీస్ డిజి విక్రం సింగ్‌మాన్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. ఈ ఫర్నీచర్ గోదాములో సెల్లార్‌లో అక్రమంగా పెద్దఎత్తున ఫర్నీచర్‌తో పాటు రసాయనాలు, రెగ్జిన్ సామాగ్రి నిలువ వుంచడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగిందని తెలిపారు. బహుళ అంతస్తుల భవనాల్లో సెల్లార్‌లు కేవలం వాహనాల పార్కింగ్ కోసమేనని, అయితే ఇక్కడ అక్రమంగా ఫర్నీచర్‌తోపాటు రసాయనాలు, భారీగా ఇతర వస్తువులు ఉంచారని ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో సెల్లార్‌కు వెళ్లే మెట్ల మార్గంలోనూ పెద్ద ఎత్తున అనేకరకాల సామాగ్రి నిలువ వుంచారని, దీని వల్ల లోపలవున్న వారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో మరో ర్యాంప్ మార్గం కూడా సామాగ్రి వల్ల మూసుకు పోయిందని ఆయన తెలిపారు. సెల్లార్‌ను అక్రమంగా గోదాముగా మార్చడంతో అందులోని వస్తువులు అగ్ని ప్రమాదం కారణంగా మంటలకు ఆహుతయ్యాయని, ఇదే సమయంలో మంటలతో పాటు పొగ బయటకు వెళ్లేందుకు మార్గం లేక పోవడంతో సెల్లార్‌లో చిక్కుకున్న ఇద్దరు చిన్నారులతో పాటు ఐదుగురు మృత్యువాత పడ్డారని ఆయన అన్నారు. చెక్కలతో వున్న ఫర్నీచర్‌కు తోడు రెగ్జిన్, రసాయనాలు ఒకేసారి కలవడం వల్ల మంటల తీవ్రత పెరగడంతో వాటిని అదుపు చేయడం తమ సిబ్బందికి కష్టంగా మారిందని ఆయన అన్నారు.



# ఫర్మిచర్ షాపు యజమాని అరెస్టు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** బచ్చాస్ ఫర్మిచర్ షాపు కేసుకు సంబంధించి షాపు యజమాని సతీష్ బచాస్‌ను పోలీ సులు అరెస్టు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సతీష్..సెల్లార్‌లో ఫర్మిచర్ షాపు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం నాంపల్లిలోని నాలుగు అంతస్తుల భవనంలోని సెల్లార్‌లో ఉన్న ఫర్మిచర్ షాపులో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. దుకాణంలో పనిచేస్తున్న సుభాన్‌పుర నివాసి మహ్మద్ ఇంతియాజ్, శాస్త్రీపురం చెందిన సయ్యద్ హబీబ్‌లతో పాటు సెల్లార్‌లో చిక్కుకున్న ప్రవీణ్, అఖిల్, బీబీలు మృత్యువాతపడ్డారు. ఈ ఘటనలో మరణించిన పిల్లల తండ్రి యాదయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సతీష్ బచాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

26-1Pg5ex H.qxd:26-1Pg5ex H.qxd 1/1/02 5:54 AM Page 1



# జలసంరక్షణలో 'అనంత' మార్గదర్శకం



## మన్‌కిబాత్‌లో అనంతపురం ప్రజలను అభినందించిన ప్రధాని మోడీ
## ప్రకృతి పరిరక్షణలో ఆ జిల్లా రోల్ మోడల్ - సంస్కృతి, సంప్రదాయాలను మలేసియాలోని భారతీయులు పరిరక్షిస్తున్నారని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జనవరి 25:** జలనవరులను పునరుద్ధరించడానికి కృషి చేస్తున్న అనంతపురం ప్రజలు అభినందనీయులని ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. జలసంరక్షణలో మార్గదర్శకులుగా, ప్రకృతి పరిరక్షణలో రోల్ మోడల్‌గా నిలిచారని కొనియాడారు. ఆదివారం 130వ మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం లో ప్రజా భాగస్వామ్య ప్రయత్నమే ఒకటి కనిపించింది. అనంతపురం జిల్లా తీవ్ర కరువుతో అల్లాడుతున్న ప్రాంతం. ఇక్కడి నేల ఎర్రగా, ఇసుకతో కూడి ఉంటుంది, అందుకే ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారు. ఇక్కడి చాలా ప్రాంతాలలో చాలా కాలం పాటు వర్షాలు కురవవు. ప్రజలు కొన్నిసార్లు అనంతపురం జిల్లాను ఎడారి కరువుతో కూడా పోలుస్తారు. ఈ సమస్యను పరిష్కరించ దానికి, స్థానికులు చెరువులను శుభ్రం చేయాలని సంకల్పించారు. ఆ తర్వాత, ప్రభుత్వ యంత్రాంగం మద్దతుతో 'అనంత నీరు సంరక్షణ ప్రాజెక్ట్' ప్రారంభించబడింది. ఈ ప్రయత్నం కింద, 10కి పైగా చెరువులకు పునరుజ్జీవం పోశారు. ఇప్పుడు ఈ చెరువులు నీటితో నిండుతున్నాయి. అదే సమయంలో, 7వేలకు పైగా మొక్కలు నాటారు. అంటే, నీటి సంరక్షణతో పాటు అనంతపురంలో పచ్చదనం కూడా పెరిగింది. ఇప్పుడు పిల్లలు కూడా ఇక్కడ ఈత కొట్టి ఆనందించగలుగు తున్నారు. ఒక విధంగా, ఇక్కడి మొత్తం పర్యావరణ వ్యవస్థకు పునరుజ్జీవం లభించింది" అంటూ అనంతపురం జిల్లా ప్రజలను అభినందించారు. జలసంరక్షణకు కృషి చేయడాన్ని ప్రజలు కర్తవ్యంగా భావించారని ప్రధాని మోడీ దేశ ప్రజలకు వివరించారు. అనంతపురం జిల్లా ప్రజల స్ఫూర్తి ప్రశంస నీయమైనదని పేర్కొన్నారు. సంస్కృతి, సంప్ర దాయాలను పరిరక్షించడంలో మలేసియాలో భారతీయు కృషి అభినందనీ యమని, మలేసియా పర్యటనలో తాను స్వయంగా పరిశీలించానని ప్రధాని వివరించారు. తమిళం, తెలుగు, పంజాబీ, ఇతర భాషలను బోధించడం నుండి వారసత్వ నడకలను నిర్వహించడం వరకు, అలాగే వస్త్రాలతోపాటు పశ్చిమబెంగాల్ సంగీతాన్ని ప్రదర్శించడం వంటి అద్భుతాలను మలేసియాలోని భారతీయ సమాజం చేస్తున్నదని పేర్కొన్నారు. ఇక జనవరి 26న, మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని ప్రధాని మోడీ తెలిపారు. మన రాజ్యాంగం ఈ రోజున అమల్లోకి వచ్చింది. జనవరి 26 మన రాజ్యాంగ వ్యవస్థాపకులకు నివాళి అర్పించే అవకాశాన్ని అందిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అలాగే, జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ముఖ్యమైన పండుగలా జరుపుకోవాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ అని, ఒక యువకుడు మొదటిసారి ఓటరుగా మారినప్పుడల్లా, మొత్తం పొరుగు ప్రాంతం, గ్రామం, నగరం వారిని అభినందించడానికి స్వీట్లు పంచి అభినందించాలన్నారు.

ఇది ఓటు వేయడం గురించి అవగాహన పెంచుతుంది.

మీకు 18 ఏళ్లు నిండితే, వెంటనే మీరు ఓటరుగా నమోదు చేసుకోండి అని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

# హెచ్-1బి దరఖాస్తుదారులకు షాక్..

## స్టాంపింగ్ ఇంటర్వ్యూలు 2027లోకి మార్పు!



**వాషింగ్టన్, జనవరి 25:** భారతీయ వృత్తి నిపుణులకు అమెరికా ప్రయాణాల్లో మరింత జాప్యం చోటుచేసుకోనుంది. హెచ్-1బి వీసాల స్టాంపింగ్ ఇంటర్వ్యూల అపాయింట్‌మెంట్లు 2027లోకి మారాయి. కొత్త ఇంటర్వ్యూల స్లాట్లకు కొరత ఏర్పడటంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో వేలాది మంది వృత్తి నిపుణులు భారత్‌లోనే చిక్కుకుపోయే పరిస్థితి నెలకొంది. మరికొందరి ఉద్యోగాలు ప్రమాదంలో పడే పరిస్థితి తలెత్తింది. భారత్‌లోని అమెరికా కాన్సులేట్లలో బ్యాక్‌లాగ్‌లు భారీగా పెరిగిపోయాయి. ఫలితంగా వీసా స్టాంపింగ్ ఇంటర్వ్యూలు 2027లోకి మారాయి. వాస్తవానికి డిసెంబరు 2025లో వీటిలో తొలిసారి జాప్యం చోటుచేసుకుంది. నాడు ఇంటర్వ్యూలను 2026 మార్చికి మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆ తేదీలు అక్టోబరుకు.. ఇప్పుడు 2027కు మారినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా కేంద్రాల్లో కొత్త ఇంటర్వ్యూ స్లాట్లు లేవు. దీంతో ప్రస్తుతం ఉన్న అపాయింట్‌మెంట్లను అధికారులు 18 నెలలు తర్వాతకు మార్చాల్సి వచ్చింది. ఫలితంగా 2027 సంవత్సరం మధ్యలోకి అవి చేరాయి. దీంతో ఇమిగ్రేషన్ నిపుణులు ప్రస్తుతం అమెరికాలో ఉన్న వృత్తి నిపుణులు వీసా స్టాంపింగ్ కోసం తిరిగి భారత్‌కు వెల్లవద్దని సూచిస్తున్నారు. హ్యూస్టన్‌కు చెందిన ఇమిగ్రేషన్ సంస్థ భాగస్వామి ఎమిలీ న్యూమన్ మాట్లాడుతూ.. తాము గత 50 రోజుల్లో భారత్ కోసం కొత్త వీసా ఇంటర్వ్యూల స్లాట్లు ఉన్నట్లు చూడలేదన్నారు. అదే సమయంలో అమెరికాలో ఉన్న వృత్తి నిపుణులు కూడా భారత్‌లో స్టాంపింగ్ ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ల కోసం ప్రయత్నించడం లేదని చెప్పారు. 2027 వరకు ఎటువంటి రెగ్యులర్ అపాయింట్‌మెంట్లు లేవని 'అమెరికన్ బజార్' వెల్లడించింది. ఇప్పటికే స్టాంపింగ్ కోసం భారత్‌కు వచ్చిన వారికి కూడా ఇంటర్వ్యూలు రద్దయినట్లు తెలిపింది. జనవరి, ఫిబ్రవరి అపాయింట్‌మెంట్లు ఉన్న వారికి కూడా.. వాటిలో మార్పులు చేసి యేడాది తర్వాత డేట్లను కేటాయిస్తూ ఈ మెయిల్స్ వచ్చాయి. ఇప్పటికే వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు చేరుకొన్న వేలాది మంది వృత్తి నిపుణులు తిరిగి అమెరికా వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. వీరిలో కొందరి భార్యాపిల్లలు అమెరికాలో ఉండగా..

తల్లిదండ్రులు భారత్‌లో ఉండిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎంప్లాయిమెంట్ కాంట్రాక్టులు, హౌసింగ్ అగ్రిమెంట్లలో సమస్యలు తలెత్తుతున్నాయి. వీసా గడువు ముగిసిన చాలామంది ఉద్యోగులకు.. వారి సంస్థల యజమానులు పొడిగింపులను కూడా ఇవ్వడం లేదు. దీనికి తోడు లక్ష డాలర్ల ఫీజు ఉండటంతో కొత్త హెచ్-1బి వీసాల కోసం కంపెనీలు దరఖాస్తులు చేయడంలేదు. మరోవైపు ఈ సమస్యను మరింత జఠిలం చేసేలా అమెరికా విదేశాంగ శాఖ కొన్నాళ్ల క్రితం కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం భారతీయులు మరో దేశంలోని అమెరికా కాన్సులేట్లలో వీసా స్టాంపింగ్ చేయించుకునే అవకాశాన్ని నిలిపివేసింది.

దీంతో భారతీయ కాన్సులేట్లలో అపాయింట్‌మెంట్లకు డిమాండ్ ఒక్కసారిగా పెరిగిపోయింది.

## దేశభవిష్యత్తు రూపకల్పనలో కీలకం ఓటుహక్కు.. ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ,జనవరి 25:** ప్రజాస్వామ్య ప్రక్రియల్లో యువత భాగం కావాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఓటు హక్కును వినియోగించుకోవడం కేవలం దేశ ప్రజల హక్కు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును రూపొందించడంలో మనకు ఉన్న బాధ్యత అని అన్నారు. ఓటు వేయడం రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప హక్కు అని చెప్పారు.ఓటు ద్వారానే దేశ భవిష్యత్తుకు దారి ఏర్పడుతుందని ప్రధాని అన్నారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలకపాత్ర పోషించే భాగ్యవిధాతలు ఓటర్లేనని చెప్పారు. మన దేశ విధిని మార్చగలిగే శక్తి ప్రజలు వేసే ఓట్లకు ఉంటుందని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మై భారత్ వాలంటీర్లకు మోడీ లేఖలు రాసారు. ప్రజాస్వామ్య ప్రక్రియలను బలోపేతం చేయడానికి భారత ఎన్నికల కమిషన్ చేస్తున్న కృషిని ప్రధాని అభినందించారు. దేశంలో ఎన్నికలను ఈసీ నిబద్ధతతో నిర్వహిస్తోందని చెప్పారు. ఏదైనా రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడు ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన ఎందరో తమ గ్రామాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటుంటారని మోదీ పేర్కొన్నారు. హిమాలయాలలో, అండమాన్ దీవుల్లో, దట్టమైన అడవుల్లో ఉన్నా ఎన్నికల సమయానికి తమ స్వస్థలాలకు చేరుకుంటారని చెప్పారు. ఈ చర్యలు ప్రజాస్వామ్య విలువల పట్ల వారికున్న బాధ్యతను తెలియజేస్తాయని అన్నారు. రాబోయే తరాలు కూడా ఇదే నిబద్ధతతో ఉండాలని హితవు పలికారు.

## జీవనశైలి మార్పులతో గుండెపోటు ముప్పు!

**న్యూఢిల్లీ, జనవరి 25:** దేశ ప్రజల్లో అత్యధిక శాతం మందిలో రక్తంలో చెడు కొలెస్టరాల్ అధికంగా ఉండటంతో గుండె జబ్బులు పెరుగుతున్నాయి. విదేశీయులతో పోలిస్తే పదేండ్ల ముందుగానే వారు గుండె జబ్బుల బారిన పడుతున్నారు. భారతీయుల్లో అధిక చెడు కొలెస్టరాల్ ఎందుకు ఉంటుందనే విషయాన్ని జన్యు శాస్త్రం కొంతవరకు వివరిస్తున్నాయని నిపుణులు తెలిపారు. బాడీ మేకప్, కొవ్వులు, చక్కెరలను కణాలు ఉపయోగించుకునే తీరు, వారసత్వ లక్షణాలు భారతీయులకు త్వరగా గుండె జబ్బులు రావడానికి అనుకూలంగా మారుతున్నాయన్నారు. ఇది కేవలం ఆహారం, జన్యువులకు సంబంధించిన విషయం కాదని,జన్యుపరమైన ఈ ధోరణి వల్ల చాలా మంది భారతీయులకు పాశ్చాత్య దేశాల్లోని వారి కన్నా పదేండ్ల ముందుగానే గుండె సమస్యలు వస్తాయని చెప్పారు. చెడు కొలెస్టరాల్ కేవలం జన్యువుల నుంచి మాత్రమే రాదు, జీవన శైలి వల్ల కూడా వస్తుందన్నారు. అనారోగ్యకరమైన ఆహారం, జంక్ ఫుడ్, చక్కెర ఎక్కువగా ఉండే స్నాక్స్, ఫ్యాటీ మీల్స్ తినడం, రోజూ తగినంత వ్యాయామం చేయకపోవడం, ఒత్తిళ్లు, బరువు పెరగడం వంటివి కూడా ప్రభావం చూపుతాయని తెలిపారు. వీటివల్ల చెడు కొలెస్టరాల్ (ఎల్‌డీఎల్) పెరగడం మాత్రమే కాకుండా మంచి కొలెస్టరాల్ (హెచ్‌డీఎల్) తగ్గుతుంది. ఎల్‌డీఎల్ పెరిగి, హెచ్‌డీఎల్ తగ్గితే, గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది. అందుకే 30 ఏండ్లు పైబడినవారు, తమ వంశంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. చెడు కొలెస్టరాల్‌ను తగ్గించుకోవాలనుకొనే వారు పండ్లు, కూరగాయలు, పప్పులు, లీన్ ప్రొటీన్స్ తినాలి. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడవాలి. ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలను తీసుకోవడం తగ్గించాలి. ఒత్తిడిని మేనేజ్ చేసుకోవాలి, బరువును నియంత్రించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఆర్జేడి వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా తేజస్వియాదవ్

### సోదరుడి నియామకంపై సోదరి రోహిణి సెటైర్లు



**పాట్నా,జనవరి 25:** బీహార్‌కు చెందిన రాజకీయ పార్టీ ఆర్జేడీ (రాష్ట్రీయ జనతా దళ్) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వి యాదవ్ నియమితులయ్యారుఈ పార్టీ జాతీయ కార్యనిర్వాహక కమిటీ ఆమోదం తెలిపింది. బీహార్ రాజధాని పాట్నాలోని ఒక హోటల్‌లో ఆదివారం జరిగిన సమావేశానికి పార్టీ అధినేత, బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన సతీమణి, మాజీ సీఎం రబ్రీదేవి, తేజస్వి యాదవ్, మిసా భారతి సహా కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలోనే తేజస్విని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రకటించింది. పార్టీలో నాయకత్వ మార్పు అవసరమని, అలాగే యువతకు అవకాశం ఇవ్వాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత లాలూ కొన్నేళ్లుగా వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో పార్టీ నిర్వహణ కష్టమైపోతోంది. అందుకే కొత్త నాయకుడిగా తేజస్వి యాదవ్‌ను ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం జరుగుతున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో పార్టీకి సంబంధించి మరికొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. పార్టీ భవిష్యత్ వ్యూహాలు, నిర్మాణాత్మక మార్పులు, నిర్వహణ లోపాలు సరిదిద్దడం, పార్టీ కమిటీల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నారు. వచ్చే తరాల్ని ఆకట్టుకునేలా పార్టీని సమూలంగా మార్చాలని తేజస్వి భావిస్తున్నట్లు తెలుస్తోంది. తేజస్వి నియామకంపై లాలూ కుమార్తె రోహిణి ఆచార్య తేజస్వీపై పరోక్ష విమర్శలుచేసారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఏర్పాటుచేసినపార్టీని కొందరు నాశనంచేయాలని చూస్తున్నారని అన్నారు.

## భార్యకు చికిత్సకోసం రిక్షాపైనే 600 కిమీ.. ప్రయాణం



**సంబల్‌పూర్,జనవరి 25:** అంబులెన్స్‌కోసం సొమ్ములులేని దీనావస్థలో ఒక నిరుపేద 600 కిలోమీటర్లు రిక్షా తొక్కడానికి సిద్ధపడ్డాడు ఓ 70 ఏళ్ల వృద్ధుడు. 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి అదే విధంగా ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యాడు. ఈ ఎముకలు కొరికే చలి, రోడ్డు ప్రమాదం జరిగినా ఆగిపోలేదు. ఒరిస్సాలో జరిగిన ఘటన హృదయాలను కలచివేస్తోంది. సంబల్‌పూర్‌లోని మోడిపాడ ప్రాంతానికి చెందిన బాబు లోహార్ రిక్షా తొక్కుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2025 నవంబర్‌లో అతడి భార్య జ్యోతి పెరాలటిక్ స్ట్రోక్ (మెదడుకు రక్త ప్రసరణలో అంతరాయం ఏర్పడి మెదడు కణాలు చనిపోవడానికి దారితీసే పరిస్థితి) వచ్చింది. దీంతో స్థానిక వైద్యులు కటక్‌లో ఉన్న ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి సిఫార్సు చేశారు. ఇందుకోసం అంబులెన్స్‌లో లేదా ఇతర వాహనంలో తన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి బాబు లోహార్ వద్ద డబ్బులు లేవు. దీంతో తన రిక్షాలోనే భార్యను ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించుకున్నాడు. బాబు లోహార్ రిక్షాపై కొన్ని పాత మెత్తలు వేసి తన భార్యను వాటిపై కూర్చోబెట్టాడు. అనంతరం దేవుడి నామాన్ని జపిస్తూ రిక్షా తొక్కినట్లు తెలిపాడు. "నాకు జీవితంలో కేవలం రెండు ప్రేమలు మాత్రమే ఉన్నాయి. ఒకటి నేను ఇంటికి తిరిగి తీసుకెళ్తున్న నా భార్య. మరొకటి నా రిక్షా. ఈ రెండింటిలో ఏది లేకున్నా నేను ఉండలేనని చెప్పాడు. రోజుకు దాదాపు 30 కిలోమీటర్ల చొప్పున రిక్షా తొక్కాడు బాబు లోహార్. పగలు ప్రయాణిస్తూ, రాత్రిపూట రోడ్డు పక్కన ఉన్న దుకాణాల దగ్గర ఆగుతూ.. తొమ్మిది రోజుల తర్వాత కటక్ ఆసుపత్రికి చేరుకున్నాడు. రెండు నెలల సుదీర్ఘ చికిత్స తర్వాత లోహార్ ఈనెల 19న మోడిపాడలోని తన ఇంటికి తిరిగి ప్రయాణం ప్రారంభించాడు. ఈ క్రమంలో కటక్ జిల్లాలోని టంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌద్వార్ సమీపంలో ఈ దంపతులు ఒక చిన్న ప్రమాదానికి గురయ్యారు. ఓ వాహనం ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు రిక్షాను రాసుకుంటూ వెళ్ళింది. దాంతో జ్యోతి రోడ్డుపై పడి తలకు గాయమైంది. లోహార్‌కు ఎలాంటి గాయం కాలేదు. అనంతరం జ్యోతికి స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స అందించాడు. రాత్రి బస చేసి 20వ తేదీ ఉదయం సంబల్‌పూర్‌కు తమ ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించారు.

## స్వతంత్రంగానే పోటీ చేస్తాం

### రాజీపడే ప్రసక్తి లేదు: టివికె చీఫ్ విజయ్



**మహాబలిపురం, జనవరి 25:** తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేవలం పోటీగా కాకుండా అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య యుద్ధంగా అభివర్ణించారు టీవీకే విజయ్. ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేనికీ రాజీపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా బిజెపికి సరెండర్ అయ్యాయని విమర్శించారు. తమిళనాడులో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైందని చెప్పారు. డిఎంకె ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఆదివారం మహాబలిపురంలో నిర్వహించిన సభలో విజయ్ మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు జరగబోయేది కేవలం ఎన్నిక కాదు. ఒక ప్రజాస్వామ్య యుద్ధం. దీనికి నాయకత్వం వహించబోయే సేనాపతులు మీరే. ప్రస్తుతం అధికారంలో ఉన్న దుష్టశక్తిని, గతంలో రాష్ట్రాన్ని పాలించిన అవినీతి శక్తిని ఎదుర్కొనే ధైర్యం, దృఢ సంకల్పం కేవలం టీవీకేకు మాత్రమే ఉంది. ఏ దుష్ట లేదా అవినీతి శక్తులు రెండూ తమిళనాడును పాలించకూడదు. అలాంటి పార్టీలను నిజంగా ధైర్యంగా వ్యతిరేకించే ధైర్యం, ధృడ సంకల్పం కేవలం మాకు మాత్రమే ఉంది. ప్రజలను రక్షించడానికి, హాని తలపెట్టే వారి నుంచి ఈ నేలను కాపాడానికి మేం ఇక్కడ ఉన్నాం. రాజకీయ నిజాయితీకి కట్టుబడి ఉంటాం. మేం ఎవరి కోసమో లేదా దేనికోసమో ఎప్పటికీ రాజీ పడం అని విజయ్ అన్నారు. ఎన్నికలు, పొత్తుల గురించి చాలా అంచనాలు వేస్తున్నారని, తనని కూడా తక్కువ చేసి మాట్లాడతున్నారని విజయ్ తెలిపారు. మా కోసం ఎవరూ నిలబడరని చెబుతున్నారు.




## బంగ్లాదేశ్‌లో మరో హిందూ
# యువకుడి సజీవ దహనం

### పథకం ప్రకారమే హత్య చేశారు: మృతుడి కుటుంబం ఆరోపణ

**ఢాకా, జనవరి 25: బంగ్లాదేశ్‌లో మైనార్టీలు,** ముఖ్యంగా హిందువుల హత్యాకాండలు ఆగడం లేదు. తాజాగా మరో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గ్యారేజ్‌లో నిద్రపోతున్న యువకుడిని సజీవ దహనం చేశారు. ఈ ఘటన బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు 50 కి.మీ. దూరంలో నార్సింగ్ది ప్రాంతంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. తాజా ఘటనతో బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రతపై ఆందోళనలు అధికమయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. కుమిల్లా జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఖోకాన్ చంద్రభౌమిక్ కుమారుడు చంచల్‌చంద్ర భౌమిక్ (23) నార్సింగ్ది పట్టణంలోని ఖానాబరీ మసీదు మార్కెట్ ప్రాంతంలోని గ్యారేజ్‌లో పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి తన పని ముగించుకున్న భౌమిక్.. అలసిపోయి గ్యారేజ్ లోపలే నిద్రపోయాడు. ఇంతలో అల్లరి మూక షట్టర్ మూసివేసి పెట్రోల్‌పోసి నిప్పు అంటించింది. దీంతో నిద్రపోతున్న చంచల్ భౌమిక్ మంటల్లో కాలిబూడిదయ్యాడు. అతడు చనిపోయాడని ధ్రువీకరించుకున్న తర్వాతే దుండగులు పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చంచల్ భౌమిక్ తండ్రి కొన్నేళ్ల కిందటే చనిపోగా.. తల్లి, ఇద్దరు సోదరులు ఉన్నారు. అతడి సంపాదనపైనే ఆ కుటుంబం ఆధారపడి జీవిస్తోంది. గ్యారేజీలో గత ఆరేళ్లుగా అతడు పని చేస్తున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. గ్యారేజ్ సమీపంలోని సిసిటివి ఫుటేజ్‌లను స్వాధీనం చేసుకున్నారు. కుట్రదారులను గుర్తించి, అరెస్టు చేయడానికి గాలింపు కొనసాగుతున్నది. వివిధ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పక్కా పథకం ప్రకారమే దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం, గ్యారేజ్ యజమాని ఆరోపిస్తున్నారు. గతేడాది డిసెంబరులో దీపుచంద్రదాస్, ఖోకొన్ దాస్ అనే వ్యక్తులను కూడా అల్లరిమూక ఈ విధంగా హత్య చేసిన విషయం తెలిసిందే. గత వారం రాజ్‌బరి జిల్లాలలో బంకులో పెట్రోల్ పోయించుకుని డబ్బులు అడిగినందుకు హిందూ యుకుడిని కారుతో తొక్కి చంపి పారిపోయారు. బంగ్లాదేశ్ జనాభాలో దాదాపు 8 శాతంగా ఉన్న హిందువులు.. ప్రస్తుతం భయం భయంగా బతుకుతున్నారు.


## వాయుకాలుష్యంతో కోట్లాదిమందిపై భారం
### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జనవరి 25:** వాయు కాలుష్యం సమస్య కారణంగా ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. ఈ సంక్షోభాన్ని విస్మరించకూడదని, మార్పు దిశగా మొదటి అడుగు మన గళాన్ని వినిపించడమేనని తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు 'వాయు కాలుష్యం కారణంగా ఆరోగ్యం, ఆర్థిక రూపంలో ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. కోట్లాది మంది సామాన్య పౌరులు రోజూ ఈ భారాన్ని మోస్తున్నారు. ప్రజల జీవనోపాధి దెబ్బతింటోంది. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలపై తీవ్ర ప్రభావం పడుతోంది' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. వాయు కాలుష్యం ఎలా ప్రభావితం చేసిందో ప్రజలు తమ అనుభవాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినిపించడం తన కర్తవ్యమని చెప్పారు. ఢిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దేశ రాజధానికి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతోపాటు ఢిల్లీ ప్రభుత్వానికి స్పష్టమైన గడువు విధించింది. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ.. రాబోయే 4 వారాల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

## సంక్షిప్తంగా..

### తాడు లేకుండానే 101 అంతస్తుల భవనం ఎక్కిన రాక్‌క్లైంబర్



**తైపీ, జనవరి 25:** తైవాన్‌లోని అత్యంత ఎత్తయిన భవనం తైపీ 101ను రాక్ క్లైంబర్ అలెక్స్ హోన్నోల్డ్ అత్యంత సునాయాసంగా అధిరోంచాడు. ఈ సాహసాన్ని వేలాది మంది వీధుల్లో నిలబడి వీక్షించారు. 508 మీటర్ల ఎత్తున్న ఈ భవనాన్ని ఎక్కేందుకు అతడు ఎటువంటి తాడు లేదా.. ఇతర పరికరాలను ఉపయోగించలేదు కేవలం ఒట్టి చేతులతో ఈ సాహసం చేయడం గమనార్హం. మొత్తం 1,667 అడుగుల ఎత్తుకు చేరుకొనేందుకు అతడికి 90 నిమిషాల సమయం పట్టింది. ఆ భవనంలో ఎత్తయిన ప్రదేశానికి చేరుకొన్నాక అతడు చేతులు ఊపి ప్రజలకు అభివాదం చేశాడు. గతంలో హోన్నోల్డ్ యస్మైట్ నేషనల్ పార్క్‌లోని 900 మీటర్ల ఎత్తున్న ఎల్ క్యాప్టన్ అనే భారీ శిలను ఎక్కి పాపులర్ అయ్యాడు. తాజాగా అతడు తైపీ 101 భవనం బయట భాగంలో ఓ ఉన్న ఎల్ ఆకారపు నిర్మాణాలను చేత్తో పట్టుకొని ఎక్కాడు.

### అమెరికా రాయబారితో జైశంకర్ కీలక భేటీ!



**న్యూఢిల్లీ, జనవరి 25:** అమెరికా రాయబారి, ట్రంప్ సన్నిహితుడు సెర్గియా గోర్‌తో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ నేడు భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య భద్రత, వాణిజ్యం, సంక్లిష్ట టెక్నాలజీల్లో సహకారం వంటి అంశాలు పురోగతి సాధించేలా చర్చలు జరిగినట్లు ఎస్.జైశంకర్, గోర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్న వేళ ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకొంది. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ గణనీయంగా తగ్గించిన నేపథ్యంలో 25 శాతం టారిఫ్‌లను వెనక్కి తీసుకునే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆ దేశ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ కూడా ఇటీవల ధ్రువీకరించారు.

### తమిళనాడులో ఎప్పటికీ హిందీకి చోటు ఉండదు: స్టాలిన్



**చెన్నై,జనవరి 25:** తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తల ముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళుల ర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్క రించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు.

### కెనడాలో భారత సంతతి వ్యక్తి హత్య



బర్నబే(కెనడా), జనవరి 25: కెనడాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి దారుణ హత్య కు గురయ్యాడు. దిల్ రాజ్ సింగ్ గిల్ అనే 28 ఏళ్ల వ్యక్తిని గుర్తుతెలియని దుండగులు హతమార్చారు. ఈ ఘటన బ్రిటిష్ కొలంబియాలోని బర్నబే వద్ద చోటుచేసుకుంది. వాంకోవర్ వాసి అయిన దిల్‌రాజ్ హత్యకు గ్యాంగ్ వార్ కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నెల 22న3700 కెనడా వ్లే లో కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు అక్కడికి చేరుకునేసరికి అక్కడ ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉన్నాడు. అతడిని కాపాడేందుకు పోలీ సులు యత్నించినా ఫలితం లేకుండాపోయింది. ఆ తర్వా త బక్స్‌టోన్ వీధిలో ఓ వాహనం తగలబడటాన్ని అధికారులు గుర్తించారు. ఈ రెండు ఘటనల మధ్య సంబంధం ఉండి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

26-1Pg6exHMNWJQE.qxd:26-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1





## కోనలో వైభవంగా రథసప్తమి వేడుకలు

రాపూరు (నెల్లూరు), జనవరి 25, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆదివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారికి సప్త(ఏడు) వాహనాలపె అంగ రంగ వైభవంగా క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూలమూర్తికి ప్రత్యేకంగా అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 6 గంటలకు స్వామి వారికి ప్రత్యేక్ష దేవుడైన సూర్యప్రభ వాహనంపై క్షేత్రోత్సవం నిర్వహించారు. తదుపరి ఉదయం 8 గంటకు శ్రీమణ్ణారాయుని పాన్పు అయిన శేషవాహనంపై వుంచి స్వామి వారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. 10 గంటలకు స్వామి వారికి సింహ వాహన సేవ నిర్వహించారు. 12 గంటలు స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన బంగారు గరుడవాహన సేవ నిర్వహించారు. 2 గంటలకు స్వామి వారి చక్రతళ్వార్‌కు, సుదర్శన చక్రానికి స్వామి వారి పుష్కరిణిలో చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు స్వామి వారికి బంగారు హనుమంత వాహన సేవ నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి అశ్వవాహన సేవ నిర్వహించారు. రాత్రి 8 గంటలకు స్వామి వారికి చంద్రప్రభ వాహన సేవ నిర్వహించారు. ఒకే రోజు ఏడు వాహానాలపై కోనలో విహరిస్తున్న స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు పెంచలకోనకు చేరుకోని స్వామి వారి ఉత్సవాలతో నడుస్తూ గోవింద నామస్మరణలతో చేస్తు పరవశించి పోయారు.

## శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తజనం



శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త: ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఆదివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 30 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే ఆరువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు.

**సత్యవ్రత భాస్కరక్షేత్రంలో రథసప్తమి వేడుకలు**

శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు. ఈ అభిషేకాల్లో ఇఓ డి.బాపిరెడ్డి దంపతులు పాల్గొని పూజలు జరిపించారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్యదేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కుకున్నారు. అలాగే జలవినాయకుని సమీపం లోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు. అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. ఉత్సవంతో పాటు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి రాగా వాహానాల మండపం వద్ద శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు. పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు. ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, దఫేదార్ రాజా, ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది.



భక్తులతో కిటకిటలాడుతున్న క్యూలైన్లు

## జనసంద్రంగా కాణిపాకం ఆలయం

కాణిపాకం, జనవరి 25ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి అలయం ఆదివారం భక్తులతోపోటెత్తింది. రథసప్తమి పండుగ పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అనూహ్యంగాఆలయ దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు. అలాగే సాధారణ భక్తులతో పాటు తిరుమల తీర్ధజనం కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం రావడంతో ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు తీవ్రస్థాయిలోరద్దీనెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. అలాగే ఆలయ పరిసరాలన్ని జనసంద్రంగా మారింది. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిసి ్థతి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు, నాలుగు గంటల సమయం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 150 టిక్కెట్ తీసుకున్న భక్తులు మాడా వీధుల్లో స్వామి దర్శనం కోసం బారులు తీరి నిలబడ్డారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా త్వరితగతిన స్వామివారి దర ్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## ఉత్సవాలు మన మూలాలు

● కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, జనవరి 25 ప్రభాతవార్త: దేశంలోనే పూజలు జరిగే ఏకైక సూర్యదేవాలయం అరసవల్లి ఆదిత్యుని ఆలయంలో సూర్యజయంతి వేడుకలను రాష్ట్ర పండుగ హోదాలో ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఉత్సవాలు మన మూలాలు అని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆదివారం అరసవల్లి ఆదిత్యుని ఆలయంలో రథసప్తమి సందర్భంగా రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, అనిత, ఎంపి కలిశెట్టి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్, జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి పట్టువస్త్రాలను సమర్పించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన రామ్మోహన్ నాయుడును ఆలయ అధికారులు స్వాగతం పలికారు. పట్టువస్త్రాలతో అలయంలోపలికి ప్రవేశించి క్షీరాభిషేక సేవలో పాల్గొన్నారు. రథసప్తమి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. సూర్యున్ని ఆరాధించే ప్రతీ భక్తునికి సూర్యజయంతి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ ఉత్సవాలను రాష్ట్ర పండుగ హోదాలో జరిపేందుకు తోడ్పాటు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అరసవల్లి ఆలయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామని రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.

## పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు

రాష్ట్ర ప్రభుత్వం రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు శనివారం రాత్రి నుండి కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. శనివారం అర్ధరాత్రి 12.30 గంటల నుంచి స్వామి వారికి క్షీరాభిషేకాలు ప్రారంభమయ్యాయి. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సభ్యులతో కలసి శనివారం అర్ధరాత్రి సమర్పించారు. అలాగే జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు దంపతులు, హోం మంత్రి వంగలపూడి అనిత, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణణ్, శాసన సభ్యులు గొండు శంకర్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అహ్మద్ మౌలానా, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, తదితర అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి



ఏలూరు/ ఆగిరిపల్లి, జనవరి 25 ప్రభాతవార్త: ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహా స్వామి వారి సన్నిధిలో రథసప్తమి వేడుకలు రంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి రథసప్తమి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధికి ఆలయ అధికారులు, వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి మంత్రి కొలుసు పార్థసారథి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారికి ప్రార్ధించానన్నారు. వచ్చేఏడాది స్వామిసన్నిధిని సుమారు రూ.15 కోట్లతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు, ఇప్పటికే సుమారు రూ.3.50 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం ఆగిరిపల్లి స్వామి వారి సన్నిధిని త్వరలో సుమారు. రూ 15 కోట్లతో టూరిజం గెస్ట్ రూమ్స్, కాటేజెస్, భక్తులకు విశ్రాంతి భవనాలు ఇలా పలు భవనాలు నిర్మించి సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా ఆగిరిపల్లి స్వామివారి ఆలయాన్ని త్వరలో తీర్చిదిద్దుతామన్నారు. స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ అవకాశాలు ద్వారా మంచి పరిపాలన అందాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, వేదపండితులు, ఆలయ అర్చకులు, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు



## దుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా రథసప్తమి

ఇంద్రకీలాద్రి, జనవరి 25, ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం మాఘ శుద్ధ సప్తమి సందర్భంగా రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ ఉషా, ఛాయా సమేత సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు జరిపారు. సూర్యోపాసన సేవ నిర్వహించారు. సూర్యభగవానునికి ప్రీతిపాత్రమైన రంగవల్లికలు తీర్దిదిద్ది పువ్వులతో అలంకరించి సూర్య నమస్కారాలు, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్యస్తుతి తదితర వేద మంత్ర పఠనాల నడుమ ద్వాదశ ఆదిత్యులకు పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో శెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. ఇఓ ప్రత్యేక చర్యలు తీసుకుని క్యూలైన్లలోని భక్తులకు త్వరగా దర్శనమయ్యే ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.



## దశాబ్దాల కలకు మళ్లీ జీవం

● అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం పునః ప్రారంభం
● భూమి పూజ చేసి ప్రారంభించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
● ఏడాదిలోపు పథకాన్ని పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో: దశబ్దాల కల మళ్లీ జీవం పోసుకుంది. అత్యంత కరవు ప్రాంతమైన రామగిరి మండలంలోని పేరూరు ప్రాజెక్టుకు కృష్ణాజలాలు అందించే కార్యక్రమానికి మళ్లీ అడుగులు పడ్డాయి. రాప్తాడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం పనులు పునః ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆత్మకూరు మండలం, పి.కొత్తపల్లి పంప్ హౌస్-2 దగ్గర ఈ పనులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలసి ప్రారంభించారు. రామగిరి మండలం పేరూరు వద్ద 1.81 టి.యం.సిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో 10వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఈ ప్రాజెక్టుకు నీరందించాలని మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చాలా ప్రయత్నాలు చేశారు. కానీ ఆ రోజున్న పరిస్థితుల్లో అది సాధ్యం కాలేదు. ఆ కలను ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో సాధించేందుకు అడుగులు వేశారు. వాస్తవంగా 2018లోనే ఈ ప్రాజెక్టుకు కృష్ణజలాలు అందించే పనులు ప్రారంభమయ్యాయి. కానీ వైసిపి వచ్చాక ఈ ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించింది. ఇప్పుడు మరోసారి టిడిపి ప్రభుత్వ హయాంలోనే పనులు ప్రారంభమయ్యాయి.

ఆదివారం ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళి అర్పించిన తర్వాత కొత్తపల్లి పంప్ హౌస్-2 వద్ద ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభం తర్వాత ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పరిటాల రవితో పాటు ఈప్రాంత ప్రజల చిరకాల స్వప్నం ఈ ప్రాజెక్టు అన్నారు. 2018లో పరిటాల రవి వర్ధంతి రోజున రూ.804కోట్లతో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేసారన్నారు.

ప్రాజెక్టు వద్ద ఒక పైలాన్ కూడా నిర్మించినట్టు చెప్పారు. జీడిపల్లి నుంచి పేరూరు వరకు 54కిలోమీటర్ల మేర కాలువ, 4లిఫ్ట్‌లు, 112 స్ట్రక్చర్లతో పాటు, సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఏడాది లోపు ఈ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందిస్తామని ఆమె చెప్పారు. భూములిచ్చిన రైతులందరికీ పరిహారం అందిస్తామని.. ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. కరవు పరిస్థితులతో అల్లాడిన ఈ నేలపై మూడున్నర టిఎంసిల నీరు పారుతుందంటే.. ఇక్కడ ప్రజలు నమ్మలేకపోతున్నారన్నారు. ఏడాది లోపు వారి సంతోషాన్ని ప్రత్యక్షంగా చూసేలా ప్రాజెక్టు పూర్తవుతుందని శ్రీరామ్ అన్నారు.

## ఎన్నికల నిర్వహణలో నెల్లూరు ఫస్ట్

● స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో విశేష ప్రతిభకు గుర్తింపుగా అవార్డు
● అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు కలెక్టరేట్, జనవరి 25 ప్రభాతవార్త: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్ని కల మ్యాపింగ్‌ను సమర్థవంతంగా అమలు చేసినందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా నెల్లూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించింది. ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (పదవీ విరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎన్నికల ఉప తహాశీల్దార్ ఆషర్, ఉత్తమ బిఎల్ఓ పర్యవేక్షకుడిగా టి.ఎ. గూడూరుకు చెందిన రాంప్రసాద్, అలాగే జిల్లాలో అత్యధిక మ్యాపింగ్ సాధించిన ఉత్తమ బిఎల్ఓగా బొల్లం వెంకట రమణయ్యలకు కూడా అవార్డులు అందుకున్నారు.

## నెల్లూరు మున్సిపల్ పాఠశాలలపై మంత్రి నారాయణ స్పెషల్ ఫోకస్



● రూ.5.5 కోట్లతో బీవీఎస్ పాఠశాల ఆధునీకరణ
● కార్పొరేట్ శైలిలో 15 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

నెల్లూరు, జనవరి 25 ప్రభాతవార్త-వైద్యం: నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పురపాలక, పట్టణా భివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నడుం బిగించారు. సామాన్యుల పిల్లలకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో ఆయన నెల్లూరులోని మున్సిపల్ పాఠశాలలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు స్టోన్‌హౌస్ పేటలోని బీవీఎస్ మున్సిపల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీవీఎస్ పాఠశాలను సందర్శించి మంత్రి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధి కోసం సుమారు రూ.5.5 కోట్ల సీఎస్ఆర్ నిధులను ఓ దాత కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కేవలం భవనాలే కాకుండా అత్యాధునిక ల్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూమ్‌లతో ఈ పాఠశాలను కార్పొరేట్ సంస్థలకు ధీటుగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. బీవీఎస్ పాఠశాల మాత్రమే కాకుండా, నెల్లూరు నగర వ్యాప్తంగా 15 మున్సిపల్ హైస్కూల్స్‌ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి, అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.15కోట్లతో కేవలం నాలుగు నెలల రికార్డు కాలంలో వీఆర్ హైస్కూల్‌ను పునర్నిర్మించినట్లు చెప్పారు. దాతల సహకారం మరవలేనిదన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, డీఎస్ రెడ్డి వంటి ప్రముఖులు, జిగ్మా, రెడ్డి ల్యాబ్స్ వంటి కార్పొరేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధులతో ఈ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవు తున్నారన్నారు. ముఖ్యంగా 42, 43, 48 డివిజన్లలో పాఠశాలల కొరతను తీర్చేందుకు, 5 ఎకరాల స్థలంలో కొత్త పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దీని కోసం ఎంపీ సీఎం రమేష్ సుమారు రూ.20 కోట్ల సాయం అందించేందుకు ముందుకు రావడం విశేషమన్నారు. పారిశుధ్య కార్మికులు, కూలీల పిల్లలు చదువుకునే ఈ మున్సిపల్ పాఠశాలలు ప్రపంచంలోనే అత్యుత్తమ పాఠశాలలుగా నిలుపుతామన్నారు. ప్రస్తుతం ఉన్న 54 మున్సిపల్ స్కూల్స్‌లో 10 వేల మంది చదువుతుంటే, మేము అభివృద్ధి చేస్తున్న ఈ 15 స్కూల్స్‌లోనే భవిష్యత్తులో 15 వేల మందికి పైగా విద్యార్థులు చేరేలా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. క్రీడల కోసం స్టేడియంలను కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

మంత్రి నారాయణ తీసుకుంటున్న ఈ చొరవతో నెల్లూరు విద్యా హబ్‌గా మారడమే కాకుండా, పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.



## బిసి గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు (నెల్లూరు), జనవరి 25 ప్రభాతవార్త: ఆత్మకూరులోని బిసి గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రథసప్తమి పర్వదినాన విద్యార్థుల చదువుల తల్లి అయిన సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విగ్రహ మండపం నిర్మాణానికి ఆర్థికసహకారం అందించిన దాత కంచి పరమేశ్వర్‌రెడ్డి, గురుకుల పాఠశాల అధ్యాపకులను మంత్రి అభినందించారు. గురుకుల పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు అవసరమని కోరిన వెంటనే మంత్రి నారా లోకేష్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. త్వరలోనే సంబంధిత అధికారులతో అంచనాలు తయారు చేయించి వచ్చే విద్యాసంవత్సరం నాటికి ప్రహరీగోడను పూర్తిస్థాయిలో నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలకు అవసరమైన అదనపు వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ పావని, తహసిల్దార్ పద్మజ, దాత కంచిపరమేశ్వర్‌రెడ్డి, గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లలితా సహస్రనామ పఠనం అవరోధాలకు అవకాశం

● చదువు కాదు బుద్ది ముఖ్యం ● మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు



గ్రంధాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్‌సివి నాయుడు తదితరులు

శ్రీకాళహస్తి, జనవరి 25 ప్రభాతవార్త: లలిత సహస్రనామార్చన పఠనంతో ఎన్నో అవరోధాలను అధిగమించవచ్చునని అంతేకాక మనిషికి చదువు కాదు ముఖ్యం బుద్ధి అని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగడా ఉన్న కైలాససదన్ లో ప్రముఖ రచయిత పి దొరస్వామిచే రచించిన శ్రీకాళహస్తీశ్వర మహాక్షేత్ర మహాత్మ్యం రహస్యం అనే గ్రంధాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాల సారం 'సూక్ష్మంలో మోక్షం' సాధించటానికే అన్నారు. దొరస్వామి రచించిన ఐదు గ్రంధాలు భారత, భాగవత, రామాయణ మూల గ్రంధాల ఆధారంగా వాడుక భాషలో రచించటం అభినందనీయం అన్నారు. సమావేశంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జోత్స్న, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బి.వెంకయ్య, బాలాజి తదితరులు హాజరై ప్రసంగించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



దత్తిరాజేరు (విజయనగరం జిల్లా), జనవరి 25 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా బొండపల్లి మండలం గొట్లాం బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో పిల్లా రాము నాయుడు (33), మిత్తిరెడ్డి ఇల్లయ్య (52) ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని బొండపల్లి ఎస్ఐ మహేష్ తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు అందించిన వివరాలిలా ఉన్నాయి. మృతి చెందిన వారు దత్తిరాజేరు మండలం పోరలి గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. పోరలి నుండి విజయనగరం మూల వ్యాధి ఆస్పత్రికి బయలుదేరి బైకు మీద వెళుతుండగా గొట్లాం జంక్షన్ వద్ద ఈ ప్రమాదం జరగడంతో విషయం తెలిసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పిల్ల రామనాయుడుకు భార్య సాయి, కూతురు, తల్లి సింహాచలం ఉన్నారు. కుటుంబాన్ని పోషించిన తండ్రి చనిపోవడంతో భార్యాపిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాలను శవపంచనామా నిమిత్తం విజయనగరం తరలించి అక్కడ నుండి పోరలి స్వగ్రామానికి పంపిస్తారన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## యువతిపై అత్యాచారం

తిరుపతి, జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఇంస్టాగ్రామ్‌లో పరిచయమై మాయమాటలతో నమ్మించి ఓ యువతిని గదికి తీసుకెళ్ళి అత్యాచారం చేసిన యువకుడి ఉదంతం ఆలస్యంగా వెలుగుచూసింది. తిరుపతి అలిపిరి పోలీసుల కథనం మేరకు తిరుపతి రూరల్ మండలంలో నివాసముంటున్న 19ఏళ్ల యువతికి కడపకు చెందిన యువకుడు పరిచయమయ్యాడు. ఈ పరిచయంతో ఆమెను తిరుపతిలోని ఓ హోటల్ గదికి తీసుకెళ్ళాడు. ఆమెపై అత్యాచారం చేశాడు. దీంతో యువతి తల్లిదండ్రులతో కలసి అలిపిరి పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేసింది. అలిపిరి సిఐ రామకిశోర్ హోటల్‌కు చేరకుని ఆధారాలు సేకరించి కేసు నమోదు చేశారు.

## గణతంత్ర దినోత్సవం



త్యాగధనుల బలిదానంపు క్రియలచే
స్వాతంత్ర్య పాలన పాదుకొల్పి
దిట్టతనముతోడ దీపించు ప్రజలలో
సమతాను రాగంబు చక్కబరచి
ఆంగ్ల ముష్కరమూక ఆగడాలు తొలగ
సత్యాగ్రహులనెల్ల శాంతపరచి
మూడు రంగుల తోడ పొలుపారు జెండాకు
మనసార వందన మాచరించి.
విమల రాజ్యాంగ నిర్మాణ మమలుకాగ
సార్వభౌమాధికారంబు సాగుచుండ
జనవరి యిరువదారున చక్రగతిని
తిరిగి వచ్చిన గణతంత్ర దినమునకు
స్వాగతము పల్కు మిత్రమా!సాదరముగ!!

**- విద్వాన్ చింతలపాటి పూర్ణచంద్ర రావు.**

## తిరంగా బర్ఫీ



కావలసినవి: వేపుడు సెనగలు రెండు కప్పులు, పంచదార కప్పు, బాదం, జీడిపప్పు, పిస్తా పలుకులు పది చొప్పున, యాలకుల పొడిచిటికెడు, నెయ్యినాలుగు టేబుల్స్పూన్లు, మీగడపావుకప్పు, చిక్కటిపాలుఅరకప్పు, ఆరెంజ్పుడ్ కలర్, గ్రీన్పుడ్కలర్టీస్పూన్ చొప్పున. తయారీ: వేపుడు సెనగలను పొట్టు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. పంచదార, బాదం, జీడిపప్పు పలుకులను మిక్సీ జార్లో వేసి పొడి చేసుకోవాలి. తర్వాత సెనగలు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ రెండిటిని వెడల్పాటి గిన్నెలో వేసి, నెయ్యి, మీగడ జతచేసి బాగా కలపాలి. మీగడ బదులు మిల్క్ పౌడర్ కూడా వేసుకోవచ్చు. కొంచెం కొంచెం పాలు పోస్తూ పిండిని ముద్దలా చేయాలి. దీన్ని మూడు బాగాలు చేసుకోవాలి. ఒకదాంట్లో ఆరెంజుడ్కలర్, మరోదాంట్లో గ్రీన్పుడ్కలర్ వేసి బాగా కలపాలి. ప్లేటుకు నెయ్యి రాసి జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులు వేసుకోవాలి. ముందుగా ఆరెంజ్ రంగులో ఉన్న ముద్దను వేసి ప్లేటు నిండా పరచాలి. తర్వాత తెల్లని ముద్దను, చివరగా పచ్చరంగులో ఉన్న ముద్దను వేసి సమానం గా పరచాలి. గంటపాటు కదపకుండా పక్కన పెట్టేయాలి, తర్వాత చాకుతో నలుచ దరంగా ముక్కలు చేసుకోవాలి. అంతే మూడు రంగుల ముచ్చటైన బర్ఫీ రెడీ.

## బంజరు బంగారమాయెనే ! ఎడారిలో ఆపిల్ పూలు పూచెనే!



మహిళలు వంటింటికే పరిమితం కాకుండా బయటకు వచ్చి దేశ ఆర్థిక, ఆహార స్వయం సమృద్ధిలో తన వంతు కృషి చేయాలని సంతోష్ దేవి పిలుపునిస్తున్నారు. సాగుకు ఏ మాత్రం అనుకూలం కాని బీడు భూముల్లో దానిమ్మ, యాపిల్ వంటి పండ్లను పండించి, రాజస్థాన్కు చెందిన ఓ మహిళ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి అరుదైన గౌరవం దక్కించుకుంది. రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితురాలిగా ఎంపికైంది. సికార్ జిల్లాలోని బేరీ గ్రామానికి చెందిన సంతోష్ దేవి.

తన సంకల్పబలంతో ఈ ఘనత సాధించింది. రసాయన రహిత సాగుతో భారత దేశంలో మహిళా సాధికారత, స్థిరమైన వ్యవసాయానికి శక్తి వంతమైన చిహ్నంగా మారింది.



సాంప్రదాయ వ్యవసాయం అరుదుగా వృద్ధి చెందే పొడి, ప్రతి కూలమైన భూభాగంలో ఆమె విజయ వంతంగా పండ్లను పండించింది. ఆమె ఎంపిక రాజస్థాన్ మహిళా రైతులకు ఓ ప్రేరణ. సంతోష్ దేవి విజయం దాదాపు రెండు దశాబ్దాల పట్టుదల ఫలితం. నిరంతర ప్రయోగాలు , సంకల్పం ద్వారా, ఆమె బంజరు భూమిని ఉత్పాదక తోటలుగా మార్చింది. ముఖ్యంగా దానిమ్మ సాగులో చేసిన కృషి రాష్ట్ర స్థాయిలో ఆమెకు గుర్తింపును తెచ్చిపెట్టింది. రసాయనాలు లేని సేంద్రియ పద్ధతిలో దానిమ్మ, యాపిల్, జామ పండ్లను సంతోష్ దేవి సాగు చేస్తోంది. ఆమె పొలంలో పండిన దానిమ్మ పండ్లు 800 గ్రాముల వరకు, యాపిల్స్ 200 గ్రాముల వరకు బరువు తూగుతుండటం విశేషం. ఒకప్పుడు తన భర్త ఆదాయం రూ.3 వేల కాగా, ఇప్పుడు తాను ఆపిల్, దానిమ్మ సాగులో నెలకు రూ.40 వేల సంపాదిస్తున్నట్లు వివరించింది. సుస్థిర వ్యవసాయం , మహిళా సాధికారతకు ఆమె మద్దతు ఇస్తున్నారు. ప్రతికూల పరిస్థితుల్లో వ్యవసాయం గురించి మాట్లాడుతూ, దానిమ్మ, ఆపిల్ , జామ పండ్లను పండించేటప్పుడు రసాయన రహిత వ్యవసాయాన్ని పాటించడంపై తాను ప్రత్యేక శ్రద్ధ పెట్టానని ఆమె చెప్పారు. ఆమె ప్రయాణం ఇప్పటికే వేలాది మంది మహిళలను ఉద్యానవన పంటలను జీవనో పాధిగా స్వీకరించడానికి ప్రేరేపించింది. వ్యవ సాయంతో పాటు, ఆమె పర్యావరణ పరిరక్షణకు కూడా కట్టుబడి ఉంది. తోటి రైతులతో కలిసి ప్రతి సంవత్సరం దాదాపు 80 వేల మొక్కలను నాటుతుంది. 17 సంవత్స రాల ఎడారి పరిస్థితులలో దానిమ్మ , ఆపిల్లను పెంచి కోసం గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించబడిన రాజస్థాన్ రైతు సంతోష్ దేవి. గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ఆమె ఎంపిక మహిళా సాధికారత , అసమానతలకు వ్యతి రేకంగా కొత్త ఆవిష్కరణలు చేసే రైతులను గుర్తించడం ప్రాముఖ్యతపై బలమైన సందేశంగా భావిస్తున్నారు.

ఆమె ఉత్పత్తుల నాణ్యతలో సంతోష్ దేవి సాధించిన విజయం స్థాయి ప్రతిబింబిస్తుంది.

## అందానికి చెరకు



రుచితో పాటు పోషకాలు నిండి ఉన్న చెరకు రసం ఆరోగ్యానికే కాదు.. అందానికి, కేశ సౌందర్యానికీ మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..

**చర్మకాంతికి..** చెరకురసంలో కొద్దిగా ముల్తానీ మట్టిని కలిపి పేస్ట్ చేసుకుని ముఖానికి పట్టిస్తే చర్మంపై ఉన్న నల్ల మచ్చలు తొలగిపోతాయి. ఇందులో ఉండే సమ్మేళనాలు చర్మకణాలను పునరుత్తేజితం చేస్తాయి. చెరకు రసంలో తేనె కలిపి.. ఈ మిశ్రమంతో పావుగంట పాటు చర్మానికి మర్దన చేయాలి. తర్వాత ఇరవై నిమిషాల పాటు ఉంచి కడిగే యాలి. వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా మారు తుంది.. కాఫీపొడికి కాస్త చెరకు రసాన్ని చేర్చి స్క్రాబ్లో ఉపయోగిస్తే చర్మం కాంతులీను తుంది. నిమ్మరసం, యాపిల్ జ్యూస్, ద్రాక్ష రసం, కొబ్బరి పాలు, చెరకు రసం.. వీటని సమపాళ్లలో తీసుకొని బాగా కలుపు కోవాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉన్న మొటిమలు, మచ్చలు తొలగిపోయి మేనికి మెరుపు వస్తుంది. చర్మాన్ని యవ్వనంగా, బిగుతుగా ఉంచడానికి మామూలు ఐస్క్యూబ్ల కన్నా చెరకు రసంతో తయారు చేసుకున్న ఐస్ క్యూబ్ను వాడితే రెట్టింపు ఫలితాలుంటా యని నిపుణులు భావిస్తున్నారు. బొప్పాయి గుజ్జులో చెరకు రసాన్ని కలిపి పట్టించడం వల్ల చర్మం బిగుతుగా మారుతుంది.స్వచ్ఛమైన చెరకు రసాన్ని ప్రతిరోజూ రాత్రి పడు కునే ముందు చర్మానికి పట్టిస్తే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది.చెరకు రసం జుట్టుకు సహజ సిద్ధమైన కండిషనర్గా ఉపయోగపడుతుంది.


అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, సకల దేవాధిదేవుడు శ్రీమన్నా రాయణుడు. జగన్నాథు డైన ఆ మహావిష్ణువు ధరించిన దశావతారాల్లో ప్రతి ఒక్కటీ ప్రత్యేకమే. ఓం నమో నారాయ ణాయ' అన్న అష్టాక్షరీ మంత్ర పూర్ణ స్వరూపం శ్రీకృష్ణ భగవానుడు. 'కృష్ణస్తు భగవాన్ స్వయమ్' అన్న మహర్షుల వాక్కుకు ప్రతిగా శిష్టరక్షకుడిగా,

## నీ వెనకే నేనుంటా !

దుష్టశిక్షకుడిగా, ధర్మపరిరక్షకుడిగా ఆయన అవతరిం చాడు. 'కృష్ణ' అన్న పేరు పరమ పవిత్రమైంది. అతి విశిష్టమైంది. కృష్ణ అన్న పదంలోని 'క' కారం బ్రహ్మ =చకం. 'ఋ'కారం విష్ణు వాచకం. 'ష'కారం శివ వాచకం. 'ణ' కారం ధర్మవాచకం. ఆ పేరులో కల దేవతలూ నిక్షి ప్తమై ఉన్నారు. ఒక్క కృష్ణ నామస్మరణం సర్వదేవతా ప్రార్థనా పుణ్య పాదితమై, ధర్మమార్గ ప్రబోధితమై, సకల పాపహరణమై నిలిచి, తలచిన వారికి ముక్తిని పాదిస్తుంది. తయుగంలో ధ్యానం వల్ల, త్రేతాయుగంలో యజ్ఞం వల్ల, ద్వాపర యుగంలో పూజలు, వ్రతాల వల్ల అదే ఫలితాలన్నీ కలియుగంలో కేవలం హరేరామ హరేరామ రామరామ హరేహరే, హరేకృష్ణ కృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అన్న నామమంత్ర స్మరణతో పొందగలుగు తారు. దీన్ని స్వయంగా మ్మదేవుడు నారదుడికి వివరించాడని పురాణ వచనం. హావిష్ణువు మహోన్నత అవతారమైన శ్రీకృష్ణుడు... అసంఖ్యాక రాక్షసుల అరాచకాలను వెంచలేక, ఆ దుష్టుల భారాన్ని మోయలేక, శరణు కోరిన భూదేవి కోరికను మన్నించాడు. మిపై అవతరించాడు. శ్రీముఖ నామ సంవత్సరం, శ్రావణమాసం, బహుళ అష్టమి తిథి, రోహిణీ వృషభ లగ్నంలో జన్మించిన అత్యంత శుభ ముహూర్తం. కంసుడి బారినపడకుండా దేవుణ్ణి గోకులంలో దించాడు వసుదేవుడు. అక్కడ పూతన, శకటాసుర, వృత్రాసుర, ధేనుకాసుర, సురాది ఎందరో రాక్షసులను బాల్యంలోనే సంహరించాడు మాధవుడు. బాలకృష్ణుడిగా, చిలిపి అడిగా, రాధాకృష్ణుడిగా దర్శనమిచ్చాడు. శ్రీకృష్ణ లీలంటే ఇష్టపడని వాళ్లుండరు. కానీ ఆ లీలు వివరించే కథలు కేవలం కాలక్షేపం కోసం కాదు. జ్ఞాన వైరాగ్యాలతో కూడకుని, భక్తి శ్రద్ధలకు నెలవైనవి. అందులో నివృత్తి మార్గం వివరించడం విశేషం.



## కళ్లారా నవ్వండి..



నవ్వడం ఒక భోగం - నవ్వించడం ఒక యోగం - నవ్వలేకపోవడం ఒక రోగం' అన్నట్టు గానే నవ్వు.. ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. అనేక పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. తాజాగా, మనస్ఫూర్తిగా నవ్వడం వల్ల కళ్లకు ఎంతో మేలు జరుగుతుందని మరో అధ్యయనం తేల్చింది. 'డ్రై ఐస్'లాంటి కంటి సమస్యల నుంచి నవ్వు ఉపశమనం కలిగిస్తుందని బ్రిటిష్ మెడికల్ జర్నల్లో ఓ కథనం ప్రచురితమైంది. బాగా నవ్విన పుడు కళ్ల నుంచి నీరుకారడం చూస్తుంటాం.అలా కళ్లలో చేరిన తడి వల్ల.. డ్రై ఐస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎక్కువగా నవ్వడం వల్ల.. శరీరంలో ఎండార్ఫిన్ల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది ఒత్తిడి స్థాయులను తగ్గించి.. నాడీ వ్యవస్థ సమతుల్యతను కాపాడటంలో సాయపడుతుంది. ఇది కన్నీటి ఉత్పత్తిని పెంచుతుంది. మరోవిషయం ఏమిటంటే, నవ్వు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కళ్లకు కూడా రక్త ప్రసరణ ఎక్కువగా జరిగి.. దురద, మంట లాంటి ఇబ్బందులను దూరం చేస్తుందని అధ్యయనంలో తేలింది. ఇక 'డ్రై ఐస్ సిండ్రోమ్'ను తగ్గించడంలో లాఫింగ్ థెరపీ గొప్పగా పనిచేస్తుంది.

## రాగి ఇడియప్పం



**కావలసినవి:**
రాగి పిండి: ఒక కప్పు, బియ్యపు పిండి: అర కప్పు, నూనె: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత .

**తయారీ విధానం**
స్టవ్మీద పాన్ పెట్టి రాగి పిండి, బియ్యపు పిండి వేసి సన్నని మంటపై అయిదు నిమిషాలు వేయించాలి. ఒక గిన్నెలో ఒకటిన్నర కప్పు నీళ్లు, ఒక టీస్పూన్ నూనె, కొద్దిగా ఉప్పు వేసి మరిగించాలి. వేడి నీళ్లను పిండిలో వేసి బాగా కలిపి చల్లారే వరకు పక్కనపెట్టాలి. చల్లారిన పిండిని ముద్దలా చేయాలి. స్టవ్మీద ఇడ్లీ పాత్ర కానీ, గిన్నె కానీ పెట్టి ఆవిరికి నీళ్లు పెట్టాలి. పిండి ముద్దను కొద్దికొద్దిగా తీసుకుని జంతికల గొట్టంలో వేసి ఒత్తుకుని ఆవిరిపై ఉడికిస్తే వేడివేడి రాగి ఇడియప్పం సిద్ధం. ఇష్టపడేవాళ్లు పైనుంచి పచ్చికొబ్బరి చల్లుకోవచ్చు.

## ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా 'స్వయంభు' రిలీజ్



పాన్ఇండియా బ్లాక్బస్టర్ కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్, ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం 'స్వయంభు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్ఇండియా విజన్ తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెంచర్లలో ఒకటిగా నిలుస్తుంది.స్వయంభు ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్గా రిలీజ్ కానుంది. సమ్మర్ రిలీజ్ కి ఇది పర్ఫెక్ట్ డేట్.స్వయంభు విఎఫ్ఎక్స్ అద్భుతంగా వుండబోతున్నాయి. ఇండియాలో టాప్ విఎఫ్ఎక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నాయి. విజువల్ వండర్ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం కోసం కావాల్సినంత సమయం తీసుకొని, వరల్డ్ క్లాస్ అవుట్పుట్ అందించేందుకు మేకర్స్ పూర్తి కమిట్మెంట్తో పని చేస్తున్నారు.స్వయంభు నిఖిల్ కెరియర్ లో హైయెస్ట్ బడ్జెట్ సినిమా. కార్తికేయ 2 తర్వాత పాన్ ఇండియా స్థాయిలో హ్యూజ్ బజ్ వున్న సినిమా.ఇందులో తన పాత్ర కోసం నిఖిల్ పూర్తిగా ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వడంతో పాటు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఇప్పటివరకు రిలీజ్ చేసిన ప్రమోషన్ కంటెంట్ సినిమా మీద భారీ అంచనాలను పెంచింది .

## తెర

## 'మన శంకరవరప్రసాద్ గారు' అదిరిపోద్ది సాంగ్ విడుదల



భీమ్స్ సంగీతంలో కాసర్ల శ్యామ్ రాసిన మాస్ గీతం సోషల్ మీడియాలో ట్రెండింగ్గా మారిన మెగా విక్టరీ సాంగ్ అగ్ర కథానాయకులు మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ కలిసి తెరపై కనిపిస్తే అభిమానులకు కనుల పండుగే. అలాంటిది వారిద్దరూ కలిసి మాస్ స్టెప్పులేస్తే ఆ సందడి రెట్టింపు అవుతుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ సినిమాలో ప్రత్యేక పాత్రలో కనిపించిన వెంకటేశ్.. చిరంజీవితో కలిసి అదిరిపోద్ది సంక్రాంతి అనే పాటలో సందడి చేశారు. తాజాగా ఈ మెగా విక్టరీ మాస్ సాంగ్పూర్తి వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది.సంక్రాంతి కానుకగా విడుదలై ఘన విజయం సాధించిన ఈ చిత్రంలో చిరు, వెంకీ కలిసి చేసిన ఈ ప్రత్యేక గీతం కీలక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన ఊపునిచ్చే సంగీతానికి, గీత రచయిత కాసర్ల శ్యామ్ మాస్ పల్స్ తెలిసిన సాహిత్యాన్ని అందించారు. గాయకులు నకాశ్ అజీజ్, విశాల్ దద్లానీ తమ ఎనర్జిటిక్ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. థియేటర్లలో అభిమానులను ఉర్రూతలూగించిన ఈ పాట పూర్తి వీడియో కోసం ఎదురుచూస్తున్న వారికి చిత్ర యూనిట్ ట్రీట్ అందించింది .ప్రస్తుతం ఈ ఫుల్ వీడియో సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్లో ఉంది. ఇద్దరు లెజెండ్స్ మధ్య కెమిస్ట్రీ, వారి గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ అద్భుతంగా ఉన్నాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## నితిన్ 36వ సినిమా షూటింగ్ ప్రారంభం



వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో నితిన్ తన 36 సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెర్సటైల్ డైరెక్టర్ వి.ఐ.ఆనంద్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. పవన్ కుమార్ సమర్పణలో సక్సెస్ఫుల్ బ్యానర్ శ్రీనివాస సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రథ సప్తమి సందర్భంగా సైఫై ఎంటర్టైనర్ను మేకర్స్ అనౌన్స్ చేశారు.విభిన్నమైన కథలు, కథనాలతో సినిమాలను రూపొందించే దర్శకుడు వి.ఐ.ఆనంద్ మరోసారి ఈ భారీ ప్రాజెక్ట్తో క్రియేటివ్ బౌండరీస్ రేంజ్ను మరింత పెంచటానికి సిద్ధమయ్యారు. సినీ ప్రేక్షకులకు ఇప్పటి వరకు చూడని సరికొత్త సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను ఇచ్చేలా ఈ క్రేజీ సినిమా రూపొందనుంది. ఊరు పేరు భైరవకోన చిత్రం తర్వాత ఈ విజనరీ డైరెక్టర్ హై కాన్సెప్ట్ సైఫై ఎంటర్టైనర్తో ప్రేక్షకులను మెప్పించనున్నారు.టాలెంటెడ్ యాక్టర్ నితిన్ హీరోగా నటిస్తుండటంతో ఈ మూవీపై ఎగ్జయిట్మెంట్ మరింతగా పెరిగింది. వెర్సటైల్, పవర్ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్తో ప్రేక్షకులను ఆకట్టుకునే నితిన్ వంటి కథానాయకుడితో..క్వాలిటీ సినిమాలను గ్రాండ్ స్కేల్లో సినిమాను రూపొందించే శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ సంస్థ చేతులు కలపటం ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.ఈ ప్రెస్టీజియస్ కాంబోను చూస్తుంటే సినిమాపై నిర్మాత శ్రీనివాస చిట్టూరికి ఉన్న ప్యాషన్ కనిపిస్తోంది. ఆదివారం (జనవరి 25) రథ సప్తమి సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా అనౌన్స్ చేశారు. త్వరలోనే షూటింగ్ స్టార్ట్ కానుంది. టాలెంటెడ్ హీరో, వైవిధ్యంగా సినిమాను తెరకెక్కించే దర్శకుడు, గ్రాండ్గా సినిమాను నిర్మించే సంస్థ కలయికలో రూపొందబోయే ఈ సైఫై ఎంటర్టైనర్ నితిన్ కెరీర్లో అత్యంత ఆసక్తికరమై ప్రాజెక్ట్స్లో ఒకటిగా మారనుంది.

## 30న రిలీజ్ కు వస్తున్న 'త్రిముఖ' మూవీ..



యోగేష్ కల్లె హీరోగా, సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా "త్రిముఖ". అకృతి అగర్వాల్, దిːదీ ఆదిత్య శ్రీవాస్తవ, మొట్టా రాజేంద్రన్, ఆశు రెడ్డి, సాహితీ దాసరి, ప్రవీణ్, షకలక శంకర్, సుమన్, రవి ప్రకాష్, జీవా, సమ్మెట గాంధీ, జెమినీ సురేశ్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అఖిరా డ్రీమ్ క్రియేషన్స్ బ్యానర్ మీద శ్రీదేవి మద్దాలి, రమేష్ మద్దాలి నిర్మిస్తున్నారు. ఈ మూవీకి రాజేష్ నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. ఐదు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించిన ఈ మూవీని భారీ బడ్జెట్తో నిర్మించారు.పాన్ఇండియా ప్రాజెక్ట్గా రానున్న "త్రిముఖ" సినిమానిఈ నెల 30న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఈ రోజు "త్రిముఖ" సినిమా డేట్ అనౌన్స్ మెంట్ ప్రెస్ మీట్ హైదరాబాద్ ఫిలించాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగానటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ, స్క్రీన్ ప్లే బేస్డ్ సినిమాలు మనకు తక్కువగా వస్తుంటాయి. అలాంటి మంచి స్క్రీన్ ప్లే బేస్డ్ సినిమా "త్రిముఖ". మంచి కంటెంట్ తో వస్తున్న ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది. నటుడు ప్రవీణ్ మాట్లాడుతూ,"త్రిముఖ" సినిమా ఈ నెల 30న మీ ముందుకు వస్తోంది. స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న చిత్రమిది. మేమంతా మంచి క్యారెక్టర్స్ చేశాం. ది. నటుడిగా నాకు మంచి సంతృప్తినిచ్చిన చిత్రవి అన్నారు. నటి సాహితీ దాసరిమాట్లాడుతూ, థ్రిల్లర్ ఎలిమెంట్స్తో పాటు మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చే చిత్రమిది. ఈ సినిమాలో నేనొక ఇంపార్టెంట్ రోల్. డైరెక్టర్ రాజేశ్ నాయుడు మాట్లాడుతూ, ఒక మంచి కథతో, బలమైన స్క్రీన్ ప్లే తో"త్రిముఖ" చిత్రాన్ని రూపొందించాను.

## పురుష నుండి పాట విడుదల..



భార్యాభర్తల తగువులు, గిల్లికజ్జాలు, సంసారం చుట్టూ అల్లే కథలు ఎప్పటికీ ఆడియెన్స్కి బోర్ కొట్టవు. ఇక ప్రస్తుత ట్రెండ్కు తగ్గట్టుగా భార్యాభర్తల బంధాన్ని వివిధ కోణాల్లో టచ్ చేస్తూ తీస్తున్న చిత్రం 'పురుష'. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై బత్తుల కోటేశ్వరరావు ఈ"పురుష: సినిమాను నిర్మిస్తున్నారు. వీరు వులవల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతున్నాడు. కేవలం పోస్టర్లు, ఫస్ట్ లుక్స్తోనే జనాల్లో ఇంట్రెస్ట్ను క్రియేట్ చేసిన మేకర్స్ రీసెంట్గా టీజర్తో అందరినీ తెగ నవ్వించేశారు.ఇక తాజాగా ఈ చిత్రంలోని థీమ్ సాంగ్ అన్నట్టుగా. మగాడి మీద జాలి కలిగేలా, మగాడి పరిస్థితిపై సానుభూతి పెరిగేలా జాలి పడేదెవ్వడు. మగాడి మీద జాలి పడేదెవ్వడు అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను ఎం. ఎం. కీరవాణి అద్భుతంగా ఆలపించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్గా సతీష్ ముత్యాల, ఎడిటర్గా కోటి, ఆర్ట్ డైరెక్టర్గా రవిబాబు దొండపాటి వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.

## ఫిబ్రవరి 6న 'స్పై' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్



మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణం. శ్రీరాజు, పృధ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా 'స్పై' . పృధ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. 'స్పై' సినిమా ఫిబ్రవరి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.ఈ రోజు 'స్పై' సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే ఫ్రెండ్స్ మధ్య జరిగే సరదా సన్నివేశాలతో ట్రైలర్ మొదలవుతుంది. హీరో హీరోయిన్స్ మధ్య పరిచయం ప్రేమగా మారడం, వారి ప్రేమలోని ఎమోషన్ ఆకట్టుకునేలా చిత్రీకరించారు. హీరోయిన్ క్యారెక్టర్ స్ట్రాంగ్ గా డిజైన్ చేసినట్లు ట్రైలర్ తో తెలుస్తోంది. హీరో పర్సనల్ లైఫ్ ఫ్లాష్ బ్యాక్ హార్ట్ టచింగ్ గా ఉంది. కొన్ని అపార్థాలతో హీరో హీరోయిన్ ప్రేమలోనూ కొన్ని విబేధాలు వస్తాయి. ఈ జంట ఎలా తిరిగి ఒక్కటయ్యారు ?, హీరో పర్సనల్ లైఫ్ లో తండ్రితో ఉన్న ఫ్లాష్ బ్యాక్ ట్రాజెడీ ఏంటి? అనేది తెరపై చూడాలి.

26-1pg10exBTCHA.qxd:26-1pg10exBTCHA.qxd 1/1/02 6:03 AM Page 1



# ప్రపంచ కప్‌తో కటాఫ్



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో ఐసిసి టోర్నీలు అంటేనే హై వోల్టేజ్ పోరుకు కేరాఫ్ అడ్రస్. కానీ కొన్నిసార్లు ఆటగాళ్ల టాలెంట్ కంటే రాజకీయ వైషమ్యాలు, భద్రతాపరమైన ఆందోళనలే కీలకంగా మారుతాయి. తాజాగా 2026 టి20 వరల్డ్ కప్ కోసం భారత్ వచ్చేందుకు బంగ్లాదేశ్ సృష్టిస్తున్న రచ్చ ఈ చర్చను మళ్లీఊ తెరపైకి తెచ్చింది. గత 30 ఏళ్లలో వరల్డ్ కప్ ఆడేందుకు నిరాకరించిన ఆరు ప్రధాన ఘటనలు ఉన్నాయి. వీటిలో క్రికెట్ చరిత్రలో తొలిసారిగా ఒక పెద్ద జట్టు 1996, వరల్డ్ కప్ ఆడబోమని తేల్చి చెప్పింది. శ్రీలంక, భారత్, పాకిస్థాన్‌లు సంయుక్తంగా ఈ టోర్నీని నిర్వహించాయి. అప్పట్లో శ్రీలంకలో ఎల్టీటీఈ అంతర్యుద్ధం తారాస్థాయిలో ఉంది. కొలంబోలోని సెంట్రల్ బ్యాంక్ సమీపంలో భారీ బాంబు పేలుడు సంభవించడంతో ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లు లంకలో అడుగుపెట్టేందుకు భయపడ్డాయి. ఐసిసి ఎన్ని హామీలు ఇచ్చినా అవి వినలేదు. ఫలితంగా శ్రీలంకకు వాకోవర్ లభించింది. అలాగే సౌతాఫ్రికా, జింబాబ్వే, కెన్యా వేదికగా 2003లో ఈ టోర్నీ జరిగింది. అప్పట్లో జింబాబ్వేలో రాబర్ట్ ముగాబే పాలనపై తీవ్ర నిరసనలు ఉండేవి. మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ ఇంగ్లండ్ హరారేలో జింబాబ్వేతో ఆడేందుకు నిరాకరించింది.

## బోర్డర్ల గొడవ, బాంబుల భయం

## 30 యేళ్లలో 6 ప్రధాన జట్లు బాయ్‌కాట్

ఈ నిర్ణయంతో ఇంగ్లండ్ పాయింట్లను కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్ర మించాల్సి వచ్చింది. అదే 2003 వరల్డ్ కప్‌లో మరో వివాదం చోటుచేసుకుంది. నైరోబీలో భద్రతా పరిస్థితులు ఏమాత్రం బాగాలేవని, తీవ్రవాద ముప్పు పొంచి ఉందని న్యూజిలాండ్ కెన్యాలో ఆడేందుకు నిరాకరించింది.

ఐసిసి పట్టుబట్టినప్పటికీ న్యూజిలాండ్ వెనక్కి తగ్గలేదు. దీనివల్ల కెన్యాకు పాయింట్లు లభించాయి. 2009 టోర్నీ మిగిలిన వాటికంటే కాస్త డిఫరెంట్. బ్రిటన్‌తో ఉన్న దౌత్యపరమైన విభేదాల కారణంగా జింబాబ్వే ఇంగ్లండ్‌లో జరగాల్సి న వరల్డ్ కప్ నుంచి తన పేరును వెనక్కి తీసుకుంది. జింబాబ్వే క్రికెటర్లకు వీసాలు ఇచ్చేందుకు ఇంగ్లండ్ నిరాకరించడంతో ఈ వివాదం తలెత్తింది. దీంతో ఆ ప్లేస్‌లో స్కాట్లాండ్‌కు అవకాశం వచ్చింది. బంగ్లాదేశ్ వేదికగా 2016 అండర్19 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా రాలేదు. తమ దేశ ఇంటలిజెన్సీ హెచ్చరికలతో బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని ఆసీస్ భావించింది.

ఐసీసీ అత్యున్నత భద్రత కల్పిస్తామని చెప్పినా ఆసిస్ బహిష్కరించడంతో ఆ ప్లేస్‌లో ఐర్లాండ్ పాల్గొంది. ఇప్పుడు 2026 టీ20 వరల్డ్ కప్‌కు భారత్ రావడానికి బంగ్లాదేశ్ నిరాకరిస్తోంది. దౌత్యపరమైన ఉద్రిక్తతల వల్ల తాము ఇండియాలో ఆడలేమని బంగ్లాదేశ్ ప్రకటించింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరింది. అయితే భద్రతా పరంగా భారత్‌లో ఎలాంటి ఇబ్బంది లేదని ఐసీసీ తేల్చి చెప్పినా బంగ్లాదేశ్ మొండికేస్తోంది.



## టాటా స్టీల్ చెస్ ..

# అర్జున్, గుకేశ్, అరవింద్ ఓటమి

## డ్రా గా ముగించిన ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026 లో భారత్ గ్రాండ్ మాస్టర్లు ఎరిగైసి అర్జున్, దొమ్మరాజు గుకేశ్, అరవింద్ చితంబరం ఓటమిపాలవ్వగా, ప్రజ్ఞానంద డ్రా గా ముగించాడు. దీంతో వీరు పట్టికలో అట్టడుగు 5 స్థానాలకు పడిపోయారు. నెదర్లాండ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో తెల్లటి పావులు కలిగి ఉన్న అర్జున్ రూక్‌బిషప్ ఎండ్ గేమ్‌లో టర్కీకి చెందిన 14 ఏళ్ల యాగిజ్ కాన్ ఎర్డోగ్మస్ చేతిలో ఓడిపోయాడు. గత మూడు ఆటల్లో కేవలం సగం పాయింట్ మాత్రమే గెలిచిన అర్జున్ ఇప్పుడు కేవలం 3/7 పాయింట్లతో 9వ స్థానానికి పడిపోయాడు. టైటిల్ రేసులోకి తిరిగి రావడానికి సుదీర్ఘ విజయాలు సాధించాల్సి ఉంది. అలాగే 7వ రౌండ్‌లో 37మూవ్‌ల మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్ అనిష్ గిరిపై గుకేష్ టోర్నమెంట్‌లో వరుసగా రెండో ఓటమిని ఎదుర్కొన్నాడు.

అంతకుముందు, ఆరో రౌండ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌పై గుకేష్ ఇలాంటి పొరపాటు చేశాడు. ఫలితంగా అతని స్టాండింగ్‌లు భారీగా పడిపోయాయి. ఈ ఓటమితో ఇప్పుడు 7 ఆటల్లో కేవలం 3 పాయింట్లతో టాప్ 10 నుండి నిష్క్రమించాడు. నోడిర్బెక్ కంటే 2.5 పాయింట్ల భారీ తేడాతో వెనుకబడి ఉన్నాడు. అలాగే ప్రజ్ఞాన్ తన ఏడవ రౌండ్ మ్యాచ్‌అప్‌లో జర్మనీకి చెందిన మథియాస్ బ్లూబామ్‌తో వరుసగా ఐదవ డ్రా ఆడాడు. డిఫెండింగ్ ఛాంపియన్ ఇప్పుడు 2.5/7 తో ఉన్నాడు. మరోవైపు, గ్రాండ్ మాస్టర్ అరవింద్ చితంబరం డచ్ గ్రాండ్ మాస్టర్ జోర్డెన్ వాన్ ఫారెస్ట్ చేతిలో ఈ టోర్నమెంట్‌లో తన మూడవ ఓటమిని ఎదుర్కొన్నాడు, కేవలం 2 పాయింట్లతో మొత్తం పట్టికలో చివరి స్థానానికి పడిపోయాడు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో..
## క్వార్టర్ ఫైనల్స్‌కు సబలెంకా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్-2026లో ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా ఎంబోకోను ఓడించి 13వ గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మెల్‌బోర్న్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సబలెంకా 6-1, 7-6 (1) తేడాతో విక్టోరియా ఎంబోకోను ఓడించి వరుసగా నాలుగో సంవత్సరం కూడా క్వార్టర్ ఫైనల్‌కు దూసుకొచ్చింది. సబలెంకా గ్రాండ్ స్లామ్ స్థాయిలో వరుసగా 20వ టైబ్రేక్‌ను గెలుచుకుంది. 2005 మరియు 2007 మధ్య వింబుల్డన్‌లో వరుసగా 19 టైబ్రేక్‌లను గెలిచిన నోవాక్ జొకోవిచ్ పేరిట ఉన్న దాదాపు రెండు దశాబ్దాల నాటి రికార్డును ఇప్పుడు సబలెంకా అధిగమించింది. సబలెంకా మ్యాచ్‌ను శక్తివంతమైన ఫామ్‌లో ప్రారంభించి 45 నిమిషాలకు పైగా వ్యవధిలోనే 6-1, 4-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ మూడు మ్యాచ్ పాయింట్లను మార్చడంలో విఫలమైన తర్వాత, 5-4తో సహా రెండవ సెట్‌లో టిప్ సీడ్ సర్వీస్ రెండుసార్లు బ్రేక్ చేయబడింది. తర్వాత, ఎంబోకో 12వ గేమ్‌ను డ్రా గా ముగించడంతో ఆమె మూడవ సెట్‌కు వెళ్లేందుకు రెండు పాయింట్ల దూరంలో ఉంది. కానీ చివరికి, సబలెంకా గ్రాండ్‌స్లామ్‌లో టైబ్రేక్ సెట్‌లో అజేయ పరంపరను 20కి మెరుగుపరుచుకుంది, చివరికి 1 గంట 26 నిమిషాల్లో ఎంబోకో సవాలును అధిగమించి సబలెంకా ఆధిక్యాన్ని సంపాదించింది. ఇక మంగళవారం జరిగే క్వార్టర్ ఫైనల్‌లో, సబలెంకా 29వ సీడ్ ఇవా జోవిక్‌తో తలపడనుంది.

# స్కార్చర్స్‌కు బిగ్‌బాష్ టైటిల్



## సిడ్నీ సిక్సర్స్ 6 వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిగ్‌బాష్ లీగ్ 2025-26 టైటిల్‌ను పెర్త్ స్కార్చర్స్ గెలుచుకుంది. ఫైనల్‌లో సిడ్నీ సిక్సర్స్‌ను ఓడించి అఖండ విజయం సాధించింది. ఇది స్కార్చర్స్‌కు ఆరో బిగ్ బాష్ లీగ్ టైటిల్. పెర్త్‌లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో స్కార్చర్స్ 6 వికెట్ల తేడాతో సిడ్నీని ఏకపక్షంగా ఓడించింది. దీనితో, పెర్త్ స్కార్చర్స్ బిగ్ బాష్ లీగ్‌లో ఆరో టైటిల్‌ను గెలుచుకుంది. పెర్త్ అత్యధిక బిగ్ బాష్ టైటిళ్లను గెలుచుకున్న జట్టుగా అగ్రస్థానంలో ఉండగా, బిగ్ బాష్ లీగ్‌ను 3సార్లు గెలుచుకున్న సిడ్నీ సిక్సర్స్ రెండవ స్థానంలో ఉంది. టాస్ గెలిచి ముందుగా స్కార్చర్స్ కెప్టెన్ ఆష్టన్ టర్నర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. సిడ్నీ సిక్సర్స్ 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌట్ అయింది. స్టీవ్ స్మిత్, జోష్ ఫిలిప్, మోయిసెస్ హెన్రిక్స్ తలా 24 పరుగులు చేశారు. ఈ ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు తప్ప మిగిలినవారు 20 పరుగుల మార్కును దాటలేకపోయాడు. పెర్త్ తరపున జై రిచర్డ్‌సన్, డేవిడ్ పైన్ మూడేసి వికెట్లు, మహ్లీ బియర్డ్‌మాన్ 2 వికెట్లు పడగొట్టగా, ఆరోన్ హార్డీ కూడా ఒక వికెట్ తీశాడు. సిక్సర్స్ నిర్దేశించిన 133 పరుగుల లక్ష్యాన్ని 17.3 ఓవర్లలోనే స్కార్చర్స్ ఛేదించింది. పెర్త్ ఫైనల్ మ్యాచ్‌ను 15 బంతులు, ఆరు వికెట్లు మిగిలి ఉండగానే గెలుచుకుంది. స్కార్చర్స్ తరఫున ఓపెనర్లు మిచెల్ మార్ష్, ఫిన్ అల్లెన్ అద్భుతమైన ఆరంభం ఇచ్చారు. వీరిద్దరూ కలిసి 8.2 ఓవర్లలో మొదటి వికెట్‌కు 80 పరుగులు జోడించారు. ఫిన్ అల్లెన్ 36 పరుగుల వద్ద ఔటయ్యాడు. స్కార్చర్స్ తరఫున మిచెల్ మార్ష్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, చివరిలో జోష్ ఇంగ్లిస్ 29 పరుగులతో, కూపర్ కొన్నోలీ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. కెప్టెన్ టర్నర్ కేవలం రెండు పరుగులకే ఔటయ్యాడు. సిడ్నీ సిక్సర్స్ తరఫున సీన్ అబాట్ రెండు వికెట్లు పడగొట్టగా, మిచెల్ స్టార్క్, జాక్ ఎడ్వర్డ్స్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.

**వాణిజ్యం**




## టాప్ ఏడు కంపెనీల్లో రూ.2.51 లక్షల కోట్లు ఆవిరి

**ముంబయి, జనవరి 25:** భారత్ స్టాక్ మార్కెట్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో ప్రతికూల సెంటిమెంట్ కారణంగా దేశంలోని అత్యంత విలువైన టాప్10 కంపెనీలలో తొమ్మిది సంస్థల మార్కెట్ విలువ ఏకంగా రూ. 2.51 లక్షల కోట్లు హరించుకుపోయింది. సూచీలు భారీగా పతనం కావడంతో పెట్టుబడిదారులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నష్టాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా దెబ్బతింది. ఆ సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ.96,960.17 కోట్లు తగ్గి రూ. 18,75,533.04 కోట్లకు చేరింది. బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ విలువ కూడా రూ. 14,093.93 కోట్లు పడిపోయి రూ.5,77,353.23కోట్లకు పరిమితమైంది. ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 48,644కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ. 22,923 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ. 17,533కోట్ల చొప్పున తమ మార్కెట్ విలువను కోల్పోయాయి. ప్రపంచ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిరంతర అమ్మకాలు, రూపాయి బలహీనపడటం వంటి అంశాలు మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ దేశీయ, అంతర్జాతీయ ఆందోళనల కారణంగా అమ్మకందారులు మార్కెట్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నారని తెలిపారు. ఈ వారంలో సెన్సెక్స్ 2,032 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఇతర దిగ్గజాలైన టీసీఎస్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్ కూడా తమ మార్కెట్ విలువలో గణనీయమైన నష్టాలను చవిచూశాయి. ఈ అమ్మకాల సునామీలోనూ హిందుస్థాన్ యూనిలీవర్ ఒక్కటేలాభపడిన సంస్థగానిలిచింది. దాని మార్కెట్ విలువ రూ. 12,311.86 కోట్లు పెరిగి రూ.5,66,733.16 కోట్లకు చేరడంవిశేషం. ఈ నష్టాల తర్వాత కూడా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే విలువైన కంపెనీగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

## జిడిపిలో 3.3%కి చేరిన ఆర్థికలోటు




**న్యూఢిల్లీ,జనవరి 25:** రాష్ట్రాల స్థూల ఆర్థిక లోటు జిడిపిలో 3.3 శాతానికి చేరింది. 2024-25లో ఈ మొత్తం ఉన్నట్లు రిజర్వు బ్యాంకు ప్రకటించింది. ఆతర్వాత మూడు ఆర్థికసంవత్సరాల్లో కూడా 3శాతం కంటే తక్కువగానే ఉందని వెల్లడించింది. ఆర్‌బిఐ కేంద్ర ఆర్థికవనరులు బడ్జెట్‌ల అధ్యయనం పేరుతో నివేదికలు విడుదల చేసింది. 2025-26 సంవత్సరంలో ప్రభుత్వాలు జిడిపిలో స్థూల ఆర్థికలోటును 3.3శాతంగా ప్రకటించాయి. రెవెన్యూ వ్యయాన్ని నియంత్రించడం ద్వారా ఆర్థికలోటును అదుపులోకి తీసుకురాగలిగినట్లు ఆర్బీఐ విశ్లేషించింది. ఆర్థికలోటు అంటూ పెరిగితే కేవలం 50ఏళ్లకు వడ్డీరహిత రుణాలు ఇవ్వడమే కారణం అవుతుంది. కేంద్రంనుంచి మూలధన వ్యయంకోసం రాష్ట్రాలకు 50ఏళ్లకాలానికి వడ్డీరహిత రుణాలను అందించింది. అయితే ఈమొత్తం సగటు నికర రుణపరిమితికంటే ఎగువన ఉంది. 2025-26లో రాష్ట్రాలు స్థూల ఆర్థికలోటును సమిష్టిగా జిడిపిలో 3.3శాతంగా పేర్కొన్నాయి. అలాగే 2023-24,2024-25 సంవత్సరాల్లో మూలధన వ్యయం స్థిరంగా జిడిపిలో 2.7శాతంగానే ఉంది. 2025-26 బడ్జెట్‌లో మాత్రం 3.2శాతంగా చూపించింది. రాష్ట్రాల మొత్తం అప్పులను పరిశీలిస్తే జిడిపిలో 28.1శాతానికి తగ్గాయి. 2021 మార్చి కాలంలో 31శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. మార్చి 2026 నాటికి రుణబకాయిలు జిడిపిలో 29.2శాతానికి పెరగవచ్చని ఆర్బీఐ అంచనావేసింది.

# ఇయు కార్లపై దిగుమతి సుంకాల రద్దుకు కేంద్రం యోచన

## ఇయుతో ట్రేడ్ డీల్ ఖరారు కాగానే అమలుకు నిర్ణయం



**న్యూఢిల్లీ, జనవరి 26:** ఐరోపా కూటమి దేశాలనుంచి దిగుమతిచేసుకుంటున్న కార్లపై సుంకాలను రద్దుచేసేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. ప్రస్తుతం ఈయూ కార్లపై 40 నుంచి 110శాతం వరకూ సుంకాలు వేస్తున్నారు. వీటిని భారీగా తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం వంటిచేస్తే వాణిజ్యం మరింతపెరుగుతుందని పారిశ్రామిక రంగ నిపుణులు కేంద్రాలనికి సూచనలచేసారు. అయితే యూరోపియన్ యూనియన్‌తో జరిగే వాణిజ్య ఒప్పందం ఖరారయిన తర్వాత అమలులోకి వచ్చినవెంటనే ఈ సుంకాల రద్దు అమలుచేయాలని నిర్ణఇంచారు. ప్రధానిమోడీ ప్రభుత్వం కొన్ని ఎంపికచేసిన కేటగిరీ కార్లపై 27దేశాల కూటమినుంచి దిగుమతులు చేసుకున్నవాటికి రూ.15వేల యూరోలు అంటే o17,739 డాలర్లకు పన్నులు తగ్గించేందుకు అంగీకరించారు. ఆ తర్వాత ఈ సుంకాలను 10శాతానికి చేరుస్తారని తెలుస్తోంది. భారతీయ మార్కెట్‌లోకి యూరోపియన్ ఆటోమేకర్లు వోక్స్‌వ్యాగన్, మెర్సిడిసిస్ బెంజ్, బిఎం డబ్ల్యు వంటి వాహనాలు మరింతగా వచ్చేందుకు వెసులుబాటు కల్పించేందుకు కేంద్ర నిర్ణయించింది. అయితే ఈచర్చల దశలోనే ఈప్రతిపాదనలున్నాయని చివరినిమిషంలో మళ్లీ మార్పులు ఉండవచ్చని కూడా అధికార వర్గాలుపేర్కొంటున్నాయి. స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఈయూ భారత్‌లమధ్య చర్చలుపూర్తి అయ్యాయి. అన్ని డీల్స్‌కు తల్లివంటిది అని పేర్కొంటున్న ఈ డీల్ ముసాయిదాను కూడా విడుదలచేస్తారని అంచనా. ఈ ఒప్పందం అమలుకువస్తే ద్వైపాక్షిక వాణిజ్యం కింద భారతీయ ఉత్పత్తులు టెక్స్‌టైల్స్, జ్యూయెలరీ వంటివాటి ఎగుమతులు మరింత పెరుగుతాయి. అమెరికా, చైనాల తర్వాత భారత్‌మూడో అతిపెద్ద కార్ల మార్కెట్‌గా నిలిచింది. ప్రస్తుతం 70 నుంచి 110శాతం దిగుమతి సుంకాలు వేస్తున్నారు. కంబస్టన్ ఇంజిన్‌కార్లు రెండు లక్షలవరకూ సుంకాలను 40 శాతం తగ్గించింది. విద్యుత్ వాహనాలకు మాత్రం ముందు ఐదేళ్లపాటు ఎలాంటిసుంకాల రాయితీ ఉండదని తెలుస్తోంది. భారత్ ఆటో మార్కెట్‌లో యూరోపియన్‌కార్ల తయారీదారులు నాలుగుశాతం వాటాతో ఉన్నారు. జపాన్‌సుజుకి మోటార్ ఆధిపత్యంతో ఉంది. ఆ తర్వాత మహీంద్ర, టాటా రెండుసంస్థలు కూడా మూడింట రెండొంతుల వాటాలతో ఉన్నాయి. 2030 నాటికి భారత్ కార్లమార్కెట్ 60 లక్షలవరకూ ఉంటుందని అంచనా.

# భారత్‌లోనే బ్రెజిల్ ఎంబ్రాయిర్ విమానాల తయారీ

## అదానీ, ఎంబ్రాయిర్‌ల మధ్య ఖరారవుతున్న ఎంఒయు




**ముంబయి, జనవరి 25:** ఆదానిగ్రూప్ బ్రెజిల్ ఏరోస్పేస్ దిగ్గజం ఎంబ్రాయిర్‌తో కలిసి పౌర విమానాల తయారీ అసెంబ్లింగ్‌యూనిట్‌ను భారత్‌లోనే ఏర్పాటుచేయాలని నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి రెండు సంస్థలమధ్య చర్చలు కొలిక్కివచ్చినట్లు సమాచారం. ప్రపంచదేశాలన్నింటితోపాటుగా భారత్‌లో కూడా ఎయిర్‌ట్రాఫిక్ విపరీతంగాపెరుగుతోంది. ఉడాన్ సర్వీసులతో సెకండ్ ఎసి ప్రయాణీకులు ఇపుడు విమానాల్లోనే రావాలనియోచిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆదాని డిఫెన్స్ ఏరోస్పేస్, ఎంబ్రాయిర్ కంపెనీలమధ్య పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఈనెల 27వ తేదీ ఒప్పందాలు జరగనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు కలిపి ఎంబ్రాయిర్ ఫైనల్ అసెంబ్లీలైన్‌ను భారత్‌లోనే ఏర్పా టుచేస్తాయి. దీనితో బ్రెజిల్ ఎంబ్రాయిర్ కంపెనీ విమానాలు ఇక భారత్‌లోనే తయా రవుతాయి. ఎంబ్రాయిర్ వాణిజ్య విమానాలు 150 వరకూ సీట్లతో ఉంటాయి. ఈ ఫైనల్ అసెంబ్లింగ్‌లైన్, ఆదాని గ్రూప్‌లు ఇప్పటికే ఏవియేషన్ మార్కెట్‌లో శరవేగంగా వెళుతున్న సంస్థలుగా నిలిచాయి. ఇపుడు విమానాల తయారీతో భారత్ మార్కెట్‌లో లీడర్ స్థాయికి ఆదాని ఎంబ్రాయిర్ జాయింట్ వెంచర్ చేరుతుందన్న అంచనాలున్నాయి. ఇప్పటికేబ్రెజిట్ సంస్థ ఢిల్లీలో తన కార్యాలయాన్ని ప్రారంభించింది. 2005నుంచి ఎంబ్రాయిర్‌జెట్లు భారత్‌లో నడుస్తున్నాయి. 50 విమానాలు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ప్రభుత్వ ఏజెన్సీలు, బిజినెస్ జెట్ ఆపరేటర్లు, వాణిజ్య ఎయిర్‌లైన్ స్టార్ ఎయిర్‌తో కలిసి నడుపుతోంది. 80-146 సీట్లున్న విమానాలు సుమారు 500 వరకూ అవసరం అవుతాయని అంచనా ఉంది. బ్రెజిల్ సంస్థ తరహాలోనే ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ కూడా తన విమానాల లీప్ ఇంజిన్లకు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని భారత్‌లోనే ఏర్పాటుచేస్తున్నట్లుప్రకటించిన సంగతి తెలిసిందే.

# క్రెడిట్ కమ్ డెబిట్ కార్డు తెస్తున్న 'వీసా'..

**ముంబయి,జనవరి 25:** అంతర్జాతీయ కార్డు నెట్‌వర్క్ సంస్థ 'వీసా' క్రెడిట్ కమ్ డెబిట్ కార్డును తీసుకురానుంది. ఈ తరహా కార్డు జపాన్‌లో విజయవంతం అయిన క్రమంలో భారత్‌లోనూ తీసుకురావాలని సన్నాహాలు చేస్తోంది. వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ పేరుతో ఈ కొత్త కార్డును తీసుకురానున్నది. ఈ కార్డును క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులాగానూ వినియోగించుకోవచ్చు. ట్రాన్సాక్షన్ విలువను బట్టి, మర్చంట్ టైప్ బట్టి, వ్యక్తుల అవసరాలను బట్టి మీకు నచ్చిన విధంగా ఈ కార్డును మార్చుకోవచ్చని వీసా చెబుతోంది. కార్డుపై ఉండే 16 అంకెల సంఖ్యల్లో మాత్రం ఏ మార్పు ఉండదని, చిన్న చిన్న ట్రాన్సాక్షన్లకు డెబిట్ కార్డు, పెద్ద ట్రాన్సాక్షన్లకు క్రెడిట్ కార్డు అని సంబంధిత బ్యాంక్ యాప్‌లో ముందుగానే సెట్ చేసుకోవచ్చని తెలిపింది. ప్రీపెయిడ్, ఫారెక్స్ కార్డుగానూ వినియోగించుకునే వీలుంటుందని తెలిపింది. ఇకపై వేరు వేరు అవసరాల కోసం వేరు వేరు కార్డులు వినియోగించాల్సి న అవసరం ఉండదని వీసా ఇండియా అండ్ సౌత్ ఏషియా కంట్రీ మేనేజర్ సందీప్ ఘోష్ తెలిపారు. జపాన్ దేశంలో సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్, సుమిటోమో మిత్సుయి కార్డ్ కంపెనీల భాగస్వామ్యంతో వీసా సంస్థ ఆలివ్ పేరుతో ఈ తరహా క్రెడిట్ కమ్ డెబిట్ కార్డును లాంచ్ చేసింది. క్రెడిట్, డెబిట్, రివార్డ్ పాయింట్స్ యాక్సెస్ చేసే వెసులుబాటు కల్పిస్తోంది. సుమారు 50 లక్షల మంది కస్టమర్లు దీనిని వినియోగిస్తున్నారు. వియాత్నం దేశంలోనూ ఇలాంటి సేవలనే వీసా నెట్‌వర్క్ మొదలు పెట్టింది. ఇప్పుడు భారత్ లోనూ ఈ కార్డును తీసుకురావాలని, అందుకు సంబంధించి నియంత్రణ సంస్థల ఆమోదం కోసం దరఖాస్తు చేసుకుంది. వివిధ బ్యాంకులతో కలిసి ఈ కార్డును తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇండస్ ఇండ్ బ్యాంక్ డెబిట్ కమ్ క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. ఇందులో రెండు రకాల చిప్పులు, రెండు వేరు వేరు నంబర్లు ఉంటాయి. ఒకవైపు డెబిట్ కార్డు, మరోవైపు క్రెడిట్ కార్డులా పని చేస్తుంది.





## చెన్నై పెట్రోలియం కంపెనీ నికరలాభం రూ.1001.59 కోట్లు

**చెన్నై,జనవరి 25:** చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ మూడో త్రైమాసిక నికరలాభాలు రూ.1001.59 కోట్లు సాధించింది. నిర్వహణ సామర్థ్యం పెంచుకోవడంతో నికరలాభాలు పెరిగాయని కంపెనీ చెపుతోంది. చెన్నై కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ గత ఏడాది ఇదే కాలంలో కేవలం రూ. 20.78 కోట్లు మాత్రమే రాబట్టింది. తొమ్మిది నెలల కాలానికిగాను సిపిసిఎల్ నికరలాభం 1680.85 కోట్లుగా ఉంది. ఇదే కాలంలో గత ఏడాది రూ.255.83 కోట్లు నష్టం చివచూసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌గ్రూప్ కంపనీ అయిన చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ 2.79 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడిచమురును శుద్ధిచేసింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 2.55 మిలియన్ మెట్రిక్ టన్నులతో పోలిస్తే గణనీయంగా వృద్ధి నమోదుచేసింది. దీనితో కెపాసిటీ వినియోగం 105శాతానికి పెరిగింది. ప్లాంట్ నిర్వహణ మరింత సమర్థవంతంగా పని చేయడంతో ఎక్కువ చమురును మార్కెట 'చేయగలిగినట్లు కంపెనీ చెపుతోంది. అలాగే ఈత్రైమాసికంలో రిఫైనింగ్ మార్జిన్లుకూడా పెరిగినటన్లు కంపెనీ చెపుతోంది. డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ మొత్తం రాబడులు రూ.19,467.40 కోట్లకు పెరిగాయి. అదే గత ఏడాది మూడునెలలకుగాను రూ.15,687.64కోట్లుగా ఉంది. ఇక ఏప్రిల్ డిసెంబరునెలల మధ్యకాలంలో గత ఏడాది సాధించిన రూ. 50,482.20 కోట్లనుంచి పెంచుకోగలిగింది. ఈ ఏడాది ఏప్రిల్ డిసెంబరు నెలల మధ్య రూ. 58,200 కోట్లు రాబడులు సాధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



ఆదివారం విశాఖ ఉత్సవ్ లో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సినీ నటి భూమిక చావ్లా, దర్శకుడు గుణశేఖర్ తదితరులు

## దార్ల రవి ప్రతిభ!





(నక్కపల్లి, ప్రభాతవార్త) మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రెండు పావురాలు జాతీయ పతాకాన్ని మోసుకొని వెళ్లేలా చెక్కతో తయారు చేశాడు. ఇది తయారు చేయడానికి గంటన్నర సమయం పట్టిందని స్థానిక విలేకరులకు తెలిపారు.







విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త

## ఘనంగా పట్టాభిరామ్ ప్రమాణస్వీకారం ప్రధాన కార్యదర్శిగా లోడగల కృష్ణ

విశాఖపట్నం, జనవరి 25 ప్రభాతవార్త



విశాఖపట్నం పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులుగా చోడే వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శిగా లోడగల కృష్ణ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా సంపత్ వినాయక ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా అభిమానులతో కలసి టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. విశాఖపట్నం కార్యవర్గాన్ని అభినందిస్తూ జిల్లా ఇన్చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి అనిత, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, నగర మేయర్ పీ లా శ్రీనివాసరావు, విఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ గోపాల్ తోపాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లీలా మాధవస్వామి ఆలయంలో మాఘమాసం ప్రత్యేక పూజలు

- దేవాలయంలో ఘనంగా అన్నదానం

మాధవధార :జనవరి 25, ప్రభాతవార్త



స్థానిక మాధవధారలో గల శ్రీ లీలా మాధవస్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా ఆదివారం వేకువజాము నుంచి ఆలయ అనువంశిక అర్చకులు సనపల వరహనరసింహం, సనపల శ్రీనివాసం, సనపల గోవింద, సనపల రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం ఆదివారం సందర్భంగా మాధవస్వామి ఆలయం వద్ద భక్త జనం పోటెత్తారు. ఏటా మాఘమాసంలో ఈ ఆలయంలో ఉత్సవాలు జరగడం సంప్రదాయంగా వస్తోంది. తెల్లవారు జాము నుంచి మాధవధార వద్ద గల జలదారలో స్నానాలు చేసి భక్తులు మాధవ స్వామిని దర్శించుకున్నారు. నగర చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్త జనంతో మాధవధార కొండ ప్రాంతం కోలాహలంగా మారింది. ప్రకృతి సహజ సిద్ధంగా ఎత్తయిన కొండపై ఉన్న ఈ దేవాలయం ఎంతో పవిత్రమైనదని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా మొదటి ఆదివారం సందర్భంగా చౌదరి కళ్యాణ్ కుమార్ జ్ఞాపకర్థం వారి కుటుంబ సభ్యులు అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ సనపల బంగార్రాజు విచ్చేసి అన్న సమారాధన ప్రారంభించారు. సుమారు 1000 మంది వరకు భక్తులు విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించారని నిర్వాహకులు తెలిపారు.

మిగతా 8..లో

## అత్యంత వైభవంగా రథసప్తమి మహోత్సవాలు

గోపాలపట్నం, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో సూర్యనారాయణ భగవానుని ఆరాధనకు ప్రతీకగా జరుపుకునే పవిత్ర రథసప్తమి మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కొండ దిగువన ఉన్న కృష్ణాపురం గోశాల వద్ద తెల్లవారుజామున 05.30 గంటల నుండి సూర్యనారాయణ స్వామివారి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. రథసప్తమి పర్వదినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శన భాగ్యం పొందారు. గోశాల ప్రాంగణం అంతా నామస్మరణలతో మారుమోగింది.

మిగతా 8..లో

## వైభవంగా సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహఆవిష్కరణ

అనకాపల్లి.జనవరి25:( ప్రభాత వార్త)



ప్రముఖ సినిగేయరతయిత దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహ ఆవిష్కరణ వేడుకలు ఆయన జన్మస్తలమైన అనకాపల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. స్తానిక గాంది నగరంలో సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహాన్ని ప్రముఖ సినిదర్శకులు త్రివిక్రమ శ్రీనివాస్ ప్రధాన అతిదిగా విచ్చేసి ఆవిష్కరించారు. జోహార్ సిరివెన్నెల ,జోహార్ , జోహార్ అంటూ అబిమానులు నివాళులు అర్పించారు. . తానా సాహిత్య విభాగం తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో అనకాపల్లి సిరివెన్నెల కళాపీఠం ఆధ్వర్యంలో జరిగి నఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ

మిగతా 8..లో

తెలుగు గేయ సాహిత్యం ద్వారా సమాజానికి

# “ సిరివెన్నెల” సేవలు చిరస్మరణీయం

- విగ్రహావిష్కరణ సభలో ప్రముఖ సినీదర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్



అనకాపల్లి, జనవరి25: ( ప్రభాత వార్త) తెలుగు సాహిత్యం ద్వారా ప్రముఖ సినీగేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి సమాజానికి అత్యున్నత మైన సేవలు అందించారని ప్రముఖ సినీ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. స్తానిక పెంచుకోవటం కన్వెన్షన్ హాలులో ఆదివారం సాయంత్రం జరిగిన సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహ ఆవిష్కరణ సభకు ప్రదాన అయిందిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. ఉత్తరాంధ్ర ఎందరో అత్యున్నతమైన సాహితీ కవులను అందించిన ఘనత ఉందన్నారు. శ్రీ ,శ్రీ, రాచకొండ విశ్వనాథ శాస్త్రి, గురజాడ అప్పారావు వంటి మహాకవులు వరసలో అనకాపల్లి కి చెందిన సిరివెన్నెల స్తానం సంపాదించారని కొనియాడారు. సినీగేయరచనలు ద్వారా సిరివెన్నెల సమాజాన్ని ప్రబావితం చేశారని కొనియాడారు. విగ్రహలు ఏర్పాటు ద్వారా సమాజానికి మంచి చేసినవారు ప్రజలు గుండెల్లో చెరగని ముద్రవేసుకుంటారని అన్నారు. సిరివెన్వల కుటుంబీకుల తరుపున కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు పాదాబివందనం చేస్తున్నా అన్నారు. సభాధ్యక్షులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు సాహిత్యం ద్వారా సమాజ సేవ చేసిన సరివెన్వల అనకాపల్లి వాసి కావడం ఈ ప్రాంతానికి గర్వకారణం గా పేర్కొన్నారు. ప్రతి ఏటా సిరివెన్నెల పేరిట యువసాహితీ వేత్తలకు స్మారక అవార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రథసప్తమి రోజున అనకాపల్లి పుట్టి అనకాపల్లి పెరిగి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఒక సాహిత్య వేత్తగా ఒక గేయ రచయితగా అనకాపల్లి గౌరవాన్ని తీసుకొచ్చిన సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహ ఆవిష్కరణ ఆయన పుట్టిన ప్రాంతంలో ఆయన తిరిగి ప్రాంతంలో గాంధీనగర్ లో ఏర్పాటు చేయడం ఆ విగ్రహ ఆవిష్కరణకు సిరివెన్నెల సీతారామశాస్త్రి అల్లుడు మంచి అభిమాని అయినా ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆయన చేతుల మీద పద్మశ్రీ అవార్డు గ్రహీత సిరివెన్నెల సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ జరగడం గొప్ప విషయం అని, సిరివెన్నెల సీతారామశాస్త్రి కళాపేట ఏర్పాటు చేసి



మిగతా 8..లో

# స్వచ్ఛ రథాలను ప్రారంభించిన గంటా

విశాఖపట్నం, జనవరి 25: ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించిన స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఎంవీపీ కాలనీలోని నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు కేటాయించిన స్వచ్ఛ రథం ఆటోలను పరిశీలించారు. అనంతరం అందులోని నిత్యావసరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలోని చెత్తకు బదులుగా కొబ్బరినూనె, సబ్బులు, బిస్కట్ తదితరాలను అందజేస్తారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రవేశపెట్టిందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని గంటా పిలుపునిచ్చారు. నెలలో 25 రోజులు ఈ వాహనాలు గ్రామాల్లో తిరుగుతాయని, మిగిలిన రోజుల్లో ఎం.పి.డి.ఓ. కార్యాలయాల్లో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో భీమిలి ఎం.పి.డి.ఓ.లు నరసింహారావు, జానకి, రూపేష్, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, సరగడ అప్పారావు, తాత్రాజు అప్పారావు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, లోడగల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 29న అరకులోయకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- సీఎం చేతుల మీదగా అరకు చలి ఉత్సవాలు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు
- సీఎం పర్యటన, అరకు చలి ఉత్సవాలు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

అరకులోయ, జనవరి 25, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 29 వ తేదీ గురువారం నాడు అరకులోయ పర్యటనకు రానున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. అరకులోయలో ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు అత్యంత వైభవంగా అరకు చలి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పర్యవేక్షణకు ఆదివారం అరకులోయకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ అరకు చలి ఉత్సవాలు జరిగే క్రీడా మైదానాన్ని పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 29 వ తేదీ గురువారం అరకులోయకు వస్తున్నట్లు తెలిపారు.

మిగతా 8..లో

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి...

- పతకావిష్కరణ చేయనున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ - పోలీస్ పరేడ్ మైదానంలో ఉదయం 9.00 నుంచి ప్రారంభం కానున్న వేడుకలు - సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబిస్తూ ఎనిమిది శకటాలు, ఎనిమిది స్టాళ్లు - వివిధ పథకాల కింద రూ.809.15 కోట్ల నగదు ప్రోత్సాహకాలను అందజేయనున్న కలెక్టర్ .-ఎనిమిది పాఠశాలలకు చెందిన 440 మంది విద్యార్థుల చేత సాంస్కృతిక ప్రదర్శనలు






మిగతా 8..లో

## రథసప్తమి సందర్భంగా అరసవిల్లిలో పులిహోర-మజ్జిగ వితరణ

గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త



అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివాడ సత్యారావు ఆధ్వర్యంలో ఆదివారం పులిహోర, మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఏదైనా సేవ చేయాలన్న సంకల్పంతో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు 5,000 మంది భక్తులకు అన్నదాన సేవ అందించారు. ఈ కార్యక్రమంలో సక్క ధనుంజయరావు, గురుగుబెల్లి ఉమామహేశ్వరరావు, కునుకు యమున, నల్ల శ్రీనివాసరావు, బొమ్మలాట బాస్కరరావు, మాస్టర్ జస్వంత్, మాస్టర్ జైరమేష్ తదితరులు పాల్గొన్నారు. రథసప్తమి వంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని బలివాడ సత్యారావు ఈ సందర్భంగా తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో రథసప్తమి ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుకి ప్రత్యేక పూజలు

విశాఖపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త



రథసప్తమి సందర్భంగా ఆదివారం భక్తిశ్రద్ధలతో సూర్యభగవానుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యోదయం ముందే సముద్ర స్నానాలు ఆచరించి చిక్కుడుకాయలు, జిల్లేడు ఆకులతో సూర్య భగవాని రధాన్ని తయారుచేసి ఆవు పిడకలతో ఆవు పాలను పొంగించి క్షీరాన్నం తయారుచేసి స్వామివారికి నివేదించారు. ఈస్ట్ బాబా ఆలయంలో గల సూర్యనారాయణ మూర్తి నీ భక్తులు దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు చేశారు.



మొదటి పేజీ తరువాయిలు

## సిరివెన్నెల సేవలు చిరస్మరణీయం



ప్రతి సంవత్సరం ఒక అవార్డు ఇవ్వాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని మొదలు మొదలుపెట్టారని, ఈ ఏడేది విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి చేయడం జరిగిందని. విగ్రహ ఏర్పాటుకు తానా ప్రపంచ సాహిత్య వేదిక వారు సహకారం అందించారని అన్నారు. . తానా సాహిత్య విభాగం తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో అనకాపల్లి సిరివెన్నెల కళాపీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోశాసనసభ్యులు,అవనిగడ్డ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, తానాపూర్వ అధ్యక్షులు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా తోటకూర ప్రసాద్, ముఖ్య అతిథి గా సిరివెన్నెల ధర్మపత్ని దెంబోలు పద్మావతి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ గీత రచయిత రామ జోగయ్య శాస్త్రి, , సిరివెన్నెల గురువు విశ్రాంత అధ్యాపకులు యల్రం శెట్టి సత్యారావు, ప్రముఖ రచయిత ఎర్రాప్రగడ రామకృష్ణ తదితరులు విచ్చేసి ఉపన్యసించారు. కార్యక్రమ ప్రారంభం లో సిరివెన్నెల చిత్రపటానికి అతిథులు నివాళులు అర్పించారు. సిరివెన్నెల రచనల సాహితీ సంచికలను ఆవిష్కరించారు. అతిథులను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సత్కరించారు. సిరివెన్నెల సోదరులు వెంకట రామశాస్త్రి ,దూలం గోపి,ఆళ్ల రామచంద్రరావు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైభవంగా సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహఆవిష్కరణ

నేతృత్వం వహించారు. అతిథులుగా,అవనిగడ్డ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, తానాపూర్వ అధ్యక్షులు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా తోటకూర ప్రసాద్ , ముఖ్య అతిథి గా సిరివెన్నెల ధర్మపత్ని దెంబోలు పద్మావతి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ గీత రచయిత రామ జోగయ్య శాస్త్రి, , సిరివెన్నెల గురువు విశ్రాంత అధ్యాపకులు యల్రం శెట్టి సత్యారావు, ప్రముఖ రచయిత ఎర్రాప్రగడ రామకృష్ణ , మాజీ ఎమ్మెల్యే ,అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యన్నారాయణ, జనసేన అనకాపల్లి ఇన్ఛార్జి పీలా మీరమ్మసెట్టి రాంకీ, సిరివెన్నెల సోదరులు వెంకట రామశాస్త్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లీలా మాధవస్వామి ఆలయంలో మాఘమాసం ప్రత్యేక పూజలు

ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించేవారని,మాఘంలో ఎవరికి వారు విలువైనదిగా నది,చెరువు,వేగంగా ప్రవహించే నీళ్లలో చేసే స్నానాలు శ్రేష్ఠమన్నారు.అదే విధంగా జనవరి 29న లీలా మాధవస్వామి దేవాలయం ప్రాంగణంలో భీష్మ ఏకాదశి రోజున సాయంత్రం వేద పండితుల చేత మాధవస్వామి కళ్యాణం నిర్వహించనున్నారని,సాయంత్రం నుంచి మాధవవారిలో తీరుపతి నిర్వహించనున్నారని భక్తులు గమనించాలని కోరారు.కార్యక్రమంలో చౌదరి అప్పారావు,వప్పల సునీత,మూల రాము,ఎస్ ఎం ఎం కృష్ణ,వప్పల వరాహనరసింహం ఉన్నారు.

## అత్యంత వైభవంగా రథసప్తమి మహోత్సవాలు

రాతి రథంపై స్వామివారి దివ్య దర్శనం ప్రధాన ఆలయంలో ఉదయాన్నే నిత్యారాధనలు అనంతరం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ ప్రాకారంలోని ప్రాచీన "రాతి రథం" పై వేంచేయించారు. స్థానాచార్యులు రాజగోపాల్ ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు పర్యవేక్షణలో ఈ సీతారామాచార్యులు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనాలతో కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాతి రథంపైనే విశేష అలంకారాలు, అర్చనలు, ఆరాధనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం 10.00 గంటలకు రథంపైనే స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించబడింది. సాయంత్రం సూర్యప్రభ వాహన సేవ సాయంత్రం 05.00 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనం పై తిరువీధులలో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## 29న అరకులోయకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



అరకు వలీ ఉత్సవాలను గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈనెల 24 వ తేదీన విశాఖ ఉత్సవ్ ప్రారంభమైందని, విశాఖ ఉత్సవాలతో పాటు అనకాపల్లి, అరకులోయ లో కూడా ఉత్సవాలు జరుగుతాయని, అరకు లోయలో ఈనెల 30 31, ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఉత్సవాలు అత్యంత ఘనంగా జరగనున్నాయని చెప్పారు. దీనిలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకులోయ కు వస్తున్నారని, ఈ సమాచారాన్ని అధికారులు కు, ప్రజా ప్రతినిధులు తెలియవరచి ఏర్పాట్లు మొదలుపెట్టినట్లు కలెక్టర్ తెలిపారు. సీఎం అరకు పర్యటనలో మండలంలోని పెదలబుడు పంచాయతీ హోం స్టేని సందర్శిస్తారని చెప్పారు. అలాగే ఈ ప్రాంత మౌలిక సదుపాయాల గురించి తెలుసుకుంటారని తెలిపారు. కాఫీ టూరిజం గురించి సీఎం కి వివరించడం జరుగుతుందన్నారు. దీనిలో కాఫీ రైతు లు గైడ్ లుగా మారి ఇక్కడి ప్రాంతాల సందర్శనకు విచ్చేసే పర్యాటకులకు కాఫీ గురించి వివరిస్తారని, కాఫీ ని ఏ విధంగా పండిస్తారు, ఏ విధంగా ఉత్పత్తి చేస్తారు తదితర విషయాల గురించి కాఫీ రైతు పర్యాటకులకు వివరించడం జరుగుతుందన్నారు. దీని గురించి ముఖ్యమంత్రికి వివరించడం జరుగుతుందన్నారు . అదేవిధంగా గిరిజన, ఆచార సాంప్రదాయాలపైన, గిరిజన పండగల పైన ఒక సర్క్యూట్ ఏర్పాటు చేసి ఇక్కడకు వచ్చే పర్యాటకులకు వివరించ వచ్చునని, దీనిపై కూడా సీఎంకు తెలియపరచనున్నట్లు కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా ఉత్సవాల్లో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 300 నుండి 400 మంది కళాకారుల ద్వారా ఒక గిరిజన గ్రాండ్ కార్నివాల్ ను ముఖ్యమంత్రి తో ప్రారంభించడం జరుగుతుందన్నారు. దీని కొరకు ఉత్సవాలు జరిగే ప్రధాన వేదిక వద్దకు ముఖ్యమంత్రి విచ్చేసి అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభిస్తారన్నారు. అలాగే మూడు రోజులపాటు అలరించనున్న హాట్ ఎయిర్ బెలూన్, పారా గ్లైడింగ్ ను సీఎం ప్రారంభిస్తారని కలెక్టర్ చెప్పారు. కాగా అరకు వలీ ఉత్సవాల సందర్భంగా 9 ప్రదేశాలలో 12 కార్యక్రమాలు జరగనున్నాయని, ఈ ఉత్సవాలలో ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. అరకు వలీ ఉత్సవాల్లో ప్రతిరోజు సాయంత్రం వేదిక వద్ద కళాకారుల ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి...

**విశాఖపట్నం, జనవరి 25 : ప్రభాతవార్త**

పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను, సాధించిన ఫలితాలను తెలియజేసే విధంగా ఎనిమిది విభాగాల ఆధ్వర్యంలో శకటాలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లు ప్రదర్శించేందుకు చర్యలు తీసుకున్నారు. జెండా వందనం జరిగే మైదానంలో పైలెట్ వాహనానికి ట్రయల్ రన్ నిర్వహించి సిద్ధం చేశారు. గౌరవ వందనం సమర్పించేందుకు, పరేడ్ నిర్వహించేందుకు వీలుగా వివిధ రక్షణ బృందాల సభ్యులకు శిక్షణ అందజేశారు. ఎనిమిది పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని చాటుతూ నృత్యాలు చేసేందుకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. పరేడ్ నిర్వహణకు, ఇతర కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బందులు మైదానంలో రోలింగ్ చేశారు. అవరసమైతే వాతావరణం లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. బ్యారికేడ్స్ ప్రాంగణంలోని గోడలకు, మెట్లకు జాతీయ జెండా నమూనాలతో కూడిన రంగులు వేశారు. ప్రధాన వేదికను పూలతో సుందరంగా అలంకరించారు. శాంతికి చిహ్నంగా బెలూన్లను సిద్ధం చేశారు. ప్రధాన వేదికకు రెండు వైపులా అతిథులు, సాధారణ పౌరులు ఆసీనులయ్యేందుకు గాను సోఫాలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. కుండీలతో మొక్కలు ఏర్పాటు చేసి వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. అభివృద్ధి.. సంక్షేమం.. ప్రతిబింబించేలా స్టాళ్లు, శకటాలుజిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. దీవకటాల విరాలను తెలియజేస్తూ స్టాళ్లను సిద్ధం చేశారు. స్వర్ణ ఆంధ్ర స్వర్ణ విశాఖ లక్ష్యాలను తెలుపుతూ జీవీఎంసీ, భవిష్యత్తు విశాఖ కొరకై సుస్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధి, శాఖావరమైన కార్యకలాలను మేళవిస్తూ వీఎంఆర్డీఏ, దీపం పథకం ఫలాలను వివరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ విభాగం, నా ఆరోగ్యం నా హక్కు అనే అంశంతో వైద్యారోగ్య శాఖ, మన ఇల్లు.. మన గౌరవం పేరుతో గృహ నిర్మాణ శాఖ, బిటీ కంపెనీల రాక... కేటాయింపులను వివరిస్తూ ఏపీఐఐసీ, మహిళా సాధికారతను ప్రతిబింబిస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్య విలువలతో అభివృద్ధి.. సామర్థ్యాభివృద్ధి నినాదంతో సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖలు శకటాలను ప్రదర్శించనున్నాయి. సంక్షేమ పథకాలను, ప్రయోజనాలను వివరిస్తూ డీఆర్డీఏ, జీవీఎంసీయూసీడీ, సమగ్ర శిక్ష, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖలు, ఏపీఎంఐపీ, డ్వామా, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల కింద 13,113 మందికి రూ.809.15 కోట్ల నగదు ప్రోత్సాహకాలను కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధిత పత్రాలను సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు చెందిన 440 మంది సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు గాను అధికారులను సన్నద్ధం చేస్తూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పలు దఫాలు సమావేశాలు నిర్వహించటంతో పాటు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## విశాఖ పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షులుగా కరణం పదవి స్వీకరణ

- కరణం సత్యారావుకి శుభాకాంక్షలు తెలియజేసిన అగనంపూడి టిడిపి నాయకులు

**అగనంపూడి ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా టిడిపి కార్యాలయంలో నూతనంగా వేసిన టిడిపి కమిటీని మాజీ మంత్రివర్యులు మాడుగులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రమాణ స్వీకారం చేపించారు వారిలో ఉపాధ్యక్షులుగా కరణం సత్యారావు ప్రమా ణస్వీకారం చేశారు అనంతరం కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర అగనంపూడి టిడిపి నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కరణం సత్యరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేను పని చేస్తున్నానని విశాఖపట్నం రూరల్ జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులుగా విశాఖ స్టీల్ ప్లాంట్ టిఎన్టియుసి అధ్యక్షులుగా అగనంపూడి ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్గా సీఎం నారా చంద్రబాబు నాయుడు గారిచే శ్రమశక్తి అవార్డు స్వీకరించడం జరిగిందని. 2007వ సంవత్సరంలో టిడిపి తరఫున 56వ వార్డు కార్పొరేటర్ గా నా భార్యకి సీట్ ఇవ్వడం జరిగిందని స్వల్ప మెజార్టీతో ఓటమి చెందడం జరిగిందని అన్నారు. కేంద్ర టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టిడిపి మరింత బలోపాతానికి కృషి చేస్తానని అన్నారు. విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కరణం సత్యరావు టిడిపికి అంకితభావంతో పనిచేసిన మనిషిని టిడిపి కార్యకర్తలను నాయకులు కలుపుకొని పార్టీ మరింత ఉత్సాహంతో కార్యకర్తలు పని చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. 85 వార్డు సీనియర్ టిడిపి నాయకులు నెల్లి శ్రీనివాసరావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొర్రాయి జగదీష్ దేగ నర్సింగరావు మేడిశెట్టి వెంకటేశ్వరరావు రాంబాబు దేవులపల్లి సీతారాం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లపై గొడ్డలి వేటు..

### లైన్ కొత్తూరు పంచాయతీ పరిధిలో ఘటన...

**ఎలమంచిలి జనవరి 24 ప్రభాతవార్త:**



మండలంలోని లైన్ కొత్తూరు పంచాయతీ పరిధిలోని సోమన్నపాలెం మర్రిబంద మధ్యలో రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో ఉన్న సుమారు 8 చెట్లను శుక్రవారం ఉదయం కోసి వేశారు. దీనిపై ఆ గ్రామానికి చెందిన కొందరు స్థానిక ఎమ్మార్వో కు తెలుపగా ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఆర్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని ఎన్ని చెట్లను తొలగించారు వీటిపై పంచాయతీ సెక్రెటరీ పంచాయతీ సర్పంచులను పూర్తిస్థాయిలో నివేదికను తీసుకుంటామని తెలిపారు. ఒక పక్కన నియోజకవర్గంలోని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చెట్లను సంరక్షించే బాధ్యతను తీసుకొని రాష్ట్రంలోనే మంచి కార్యక్రమానికి నాంది పలికారు. అలాంటిది నియోజకవర్గ ఎలమంచిలి మండలంలో చెట్లను తొలగించడం అధికారులు ఉన్నారా అన్నట్లు ఈ వ్యవహారం జరిగింది. దీనిపై పంచాయతీ సెక్రెటరీ ని చరవాణి లో సంప్రదించగా సోమన్నపాలెం నుండి మర్రిబందకు రోడ్డుకు చీకటిగా ఉండడం పాములు ఎక్కువగా వస్తున్నాయని ఉద్దేశంతో వీధిలైట్లు వేయవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులను కోరామని చెట్లు తొలగించమని ఎక్కడ మేము చెప్పలేదని ఇది ఎవరు చేశారు అన్నదానిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని తెలిపారు. ఏది ఏమైనా మొక్కలను పెంచండి స్వచ్ఛమైన ఆక్సిజన్ వస్తుందని ఒక ప్రక్కన ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఇస్తున్న కనీసం అధికారులు దానితో అనుగుణంగా ఎందుకు చర్యలు చేపట్టలేదు అన్నది అంతు పట్టకుండా ఉన్నది. స్వయంగా కొద్ది రోజుల క్రితమే జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే సమక్షంలో అచ్యుతాపురం నుండి అనకాపల్లి వెళ్ళు మార్గంలో చెట్లు తొలగించినప్పుడు వాటిని వన సంరక్షణ పేరుతో వేరొక చోటన వాటిని ఏర్పాటు చేశారని ఇది రాష్ట్రంలోనూ ఎంతగానో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు పేరు వచ్చిందని అలాంటిది మండలంలోని లైన్ కొత్తూరు పంచాయతీ పరిధిలో సోమన్నపాలెం నుండి మర్రి వద్ద సుమారు 7 చెట్లను నరకడం ఎంతవరకు సమంజసమని పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా చెట్లను పూర్తిస్థాయిలో తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఓటు హక్కు.. ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు..!

**కొయ్యూరు జనవరి 25 ప్రభాతవార్త**

ఓటు హక్కు, ప్రతి భారత పౌరుని ప్రాథమిక హక్కు అని, ఇది భారత రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన అవకాశమని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. మంచి ప్రభుత్వం ఏర్పడాలంటే మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని, ఆ ఎన్నుకునే అధికారం ఓటు హక్కు ద్వారా ప్రతి పౌరుడికి లభించిందని, ఈ హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అటుపై కేజీబీవీ విద్యార్థినులతో కలిసి మండల కేంద్రంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటిచెప్పుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజన్న దొర, వీఆర్వో సత్యనారాయణ, ఇతర రెవిన్యూ సిబ్బంది, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాములు గ్రామంపై ప్రేమ తగ్గబోదు

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెవివిఎన్ మూర్తి

**ముంచంగిపుట్టు జనవరి 25 (ప్రభాతవార్త)**

కించాయిపుట్టు పంచాయితీ రాములు గ్రామంపై తమకు ఎప్పుడూ ప్రేమ ఉంటూనే ఉంటుందని అది ఎప్పుడూ తగ్గబోదని ఆ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా జడ్పీ చైర్పర్సన్ ..సుభద్ర పనిచేస్తూ ఉంటారని ఆమె భర్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జె వి వి ఎన్ మూర్తి అన్నారు. ఆ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పర్యటించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటన కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు సుభద్ర కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాము అడగకుండానే గతంలో జడ్పీ చైర్పర్సన్ సిసి రోడ్డు మంజూరు చేశారని ఇప్పుడు కూడా తామడగకుండానే మూర్తి మా గ్రామానికి వచ్చి సమస్యలను తెలియజేయమని అడుగుతున్నారన్నారు. తమ కోసం తమ గ్రామం కోసం పనిచేస్తున్న సుభద్ర కు ఈ సందర్భంగా గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇదే క్రమంలో గ్రామస్తులు సిసి రోడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. దీంతోపాటు గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులు, కొన్ని సమస్యలను మూర్తి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తులు తెలియజేసిన సమస్యలను పరిష్కరిస్తామని, సిసి రోడ్డు నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేయించే బాధ్యతను తాను తీసుకుంటారని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గొల్లోరి సన్యాసిరావు, చెండా పాపారావు, పంచాయతీ కోఆర్డినేటర్ గంపరాయి ధనార్జన్, రొబ్బ రాజారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతూరు వద్ద శబరి నదిలో యువకుడు గల్లంతు

**చింతూరు జనవరి 25 ప్రభాత వార్త**

చింతూరు మండల కేంద్రానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు అనే విద్యార్థి శబరి నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎర్రం వెంకట దుర్గాప్రసాద్, చల్లా వెంకటేశ్వర్లు ఇద్దరి కుటుంబాలు పక్కపక్కనే ఉండటంతో వీరు చిన్ననాటి స్నేహితులు,ఆదివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వాకింగ్ వెళ్ళిన వీళ్లు చింతూరులోని ఎయిర్ టెల్ టవర్ సమీపంలోని రాళ్ల వద్ద శబరి నదిలో స్నానానికి దిగారు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో అక్కడ లోతు ఎక్కువగా ఉండటంతో చల్లా వెంకటేశ్వర్లు నీటిలో మునిగిపోయాడు, స్నేహితుడు నీళ్లలో మునిగిపోవటాన్ని గమనించిన ఎర్రం దుర్గాప్రసాద్ రోడ్డుపైకి పరుగులు పెట్టి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు వెళ్లి పరిశీలించాగా అప్పటికి మునిగిపోయాడు. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసి చింతూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చీకటి పడటంతో గాలింపు సాధ్యం కాలేదు, గల్లంతైన యువకుడి తండి చల్లా కృష్ణ చింతూరులో తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు.

## ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ స్థాయి సంస్థగత సమావేశం

**చింతూరు జనవరి 25 ప్రభాతవార్త**

ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ చింతూరు డివిజన్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ సంస్థగత ఎన్నికలు ఫిబ్రవరి 15 న, 4 మండలాల్లో అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశంలో వారు పేర్కొన్నారు తదానంతరం డివిజన్ జిల్లా స్థాయి ఎన్నికలు నిర్వహించబడును ఏజెన్సీ లో ఆదివాసి చట్టాలు అమలుకు నోచుకుపోవడం పై ఏజెన్సీలో రాజకీయ పార్టీల కుట్రలను త్రిప్పికొట్టుటకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించుటకు ఆదివాసి సంక్షేమ పరిషత్ సిద్ధమవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వీరభద్రం డివిజన్ అధ్యక్షులు కారం రవి నాలుగు మండలాల అధ్యక్షులు పాయం లక్ష్మణరావు ,మినప నాగేశ్వరరావు సోడే ప్రసాద్ ,కారం సంకురమ్మ పొడియం లక్ష్మణ్, పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

**చోడవరం, జనవరి 25, ప్రభాతవార్త**

బాల్యవివాహాలను నిరోధించాలి అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు.చోడవరం పట్టణములోని, మహాత్మజ్యోతిరావు పూలే బాలికల విద్యా కేంద్రంలో బాలికలకు అవగాహన సదస్సు కల్పించారు. బాల్య వివాహాలను నిరోధించాలిన్నారు. బాలికలకు వివాహ వయస్సు 19 సంవత్సరాలు,బాలురకు వివాహ వయస్సు 21 సంవత్సరాలని అన్నారు. బాలికలందరూ గుడ్డు టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, కళ ,మనీ, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీతారాముల తీర్థంలో స్వామివారిని దర్శించుకున్న తిప్పల దేవన్ రెడ్డి

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త**

జీవీఎంసీ 68వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీలో నిర్వహించిన సీతారాముల తీర్థం సందర్భంగా ఆదివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలిసి తీర్థ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లా చిన్నతల్లి, గుర్రం త్రినాథ్, జీలకర్ర నాగేంద్ర, పల్లా పెంటారావు, గుర్రం రాజేష్, సంతోష్, సింహాచలం, దాడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్లపూడి డీపీఎస్ హార్టికల్చర్ సొసైటీకి తక్షణ ఎన్నికలు జరపాలి

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త**

వడ్లపూడి డిస్ట్రెస్డ్ పర్సన్స్ హార్టికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం వడ్లపూడి కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్లో జరిగింది. సొసైటీ కమిటీ కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు, సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా సొసైటీ కార్యకలాపాలు సక్రమంగా సాగాలంటే కొత్త కమిటీ ఎన్నికలు అవసరమని పలువురు సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బోండా జగన్తో పాటు గ్రామ పెద్దలు ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు,సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శి, ఖజానాదారు, డైరెక్టర్లు, వర్కర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కణితి రోడ్డులో వృథాగా పోతున్న తాగునీరు

- వాహనదారులకు అవస్థలు

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త**

గాజువాక జోన్ జీవీఎంసీ పరిధిలోని 66వ వార్డు కణితి రోడ్డులో ఆదివారం తాగునీరు వృథాగా ప్రవహించడం స్థానికుల ఆందోళనకు గురి చేసింది. తాగునీటి పైప్లైన్ దెబ్బతినడంతో భారీగా నీరు రోడ్డుపైకి వచ్చి ప్రధాన మార్గమంతా ప్రవహించింది. ఈ కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కణితి రోడ్డులో రోజువారీగా రాకపోకలు అధికంగా ఉండటంతో నీరు పొంగిపొర్లిన ప్రాంతంలో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు జారి పడే ప్రమాదం ఉండటంతో కొందరు వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సి వచ్చింది. వర్షం పడకపోయినా రోడ్డుపై నీరు నిల్వ ఉండటంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. ఇప్పటికే తాగునీటి సరఫరా సక్రమంగా లేనని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. అలాంటి పరిస్థితుల్లో విలువైన తాగునీరు వృథాగా పోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పైప్లైన్కు వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను కోరారు.ఈ ఘటనపై సంబంధిత విభాగం అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## 87వ వార్డులో నూతన బోర్ల ప్రారంభం

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త**

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని తారకరామానగర్, పాత వడ్లపూడి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్లను కార్పొరేటర్ బోండా జగన్నాథ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికులు చాలాకాలంగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని జీవీఎంసీ నిధులతో రెండు బోర్లను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ బోర్ల ద్వారా తారకరామానగర్, పాత వడ్లపూడి ప్రాంతాల ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు. బోర్ల ప్రారంభంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాడుతున్న అయిదుగురి అరెస్ట్

**ఆనందపురం, జనవరి 25, ప్రభాతవార్త:**

ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకేరు గ్రామం శివారులో బహిరంగ ప్రదేశంలో పేకాడుతున్న అయిదుగురిని ఆనందపురం పోలీస్ లు ఆదివారం అరెస్ట్ చేసారు. సిఐ వాసునాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొంతమంది వ్యక్తులు చేరి పీకదుతున్నారని ఆనందపురం పోలీస్ స్టేషన్ సిఐ కు వచ్చిన సమాచారం మేరకు ఎ ఎస్ ఐ బాలం నాయుడు వారి సిబ్బంది ఆ ప్రదేశానికి వెళ్లి దాడి చేయగా ఐదుగురు వ్యక్తులు కూర్చొని పేకాడుతుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుండి 52 పేక ముక్కలు రూ.4810 నగదును స్వాధీనం చేసుకున్నారు. సిఐ చింతా వాసునాయుడు కేసు నమోదు చేయగా ఎస్ ఐ ఎం.హరీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓ ఎన్ జి సి పైపులైన్ సర్వే పనులపై రైతులు అభ్యంతరం అంగీకారం

**(రాంబిల్లి జనవరి 25 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలం కట్టు బోలు గ్రామ పొలాల్లో ఓఎన్జిసి పైప్ లైన్ సర్వేను గ్రామస్తులు అడ్డుకున్నారు, కాకినాడ నుండి విశాఖపట్నం వరకు నిర్మించే ఆయిల్ అండ్ నేచర్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్జిసి) పైప్ లైన్ సర్వే పనులను ఆదివారం రైతులు అడ్డుకున్నారు, మాకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మీరు సర్వే పనులు మొదలుపెట్టడం ఏమిటని నిలదీశారు, సర్వే పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ నేల స్వభావం తెలుసుకోవడం కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని పైప్ లైన్ ఏ దిశగా వెళుతున్నది ఇప్పుడే చెప్పలేమని గ్రామస్తులకు తెలిపారు, సుమారు 100 ఏళ్ల మ్యాపింగ్ ఆధారంగా సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు, కట్టు బోలు గ్రామ పెద్ద అగ్రహారపు. బాబురావు మరికొందరు రైతులకు వివరించగా దీంతో నేల స్వభావాన్ని తెలుసుకొనుటకు అంగీకరించారు.

## ప్రజాస్వామ్యం వ్యవస్థ మనుగడకు ఓటు కీలకం..

- ఓటు ద్వారానే రాజ్యాధికారం 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి: తాసిల్దార్ ఆర్. "నరసింహమూర్తి"

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**

సమాజంలో 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని, ఆరు నెలలకు మించి నివాసం ఉన్న చోటనే ఓటుప్రజాస్వామ్యం వ్యవస్థ లో మనుగడకు ఓటు కీలకం.. ఓటు ద్వారానే రాజ్యాధికారం 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి: తాసిల్దార్ ఆర్. "నరసింహమూర్తి" (నక్కపల్లి, ప్రభాతవార్త )సమాజంలో 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని, ఆరు నెలలకు మించి నివాసం ఉన్న చోటనే ఓటు నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు చాలా కీలకమని ఇది ప్రతి ఒక్కరు గుర్తించాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి కోరారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం స్థానిక బాలుర హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని బి.ఎల్.ఒ. లకు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు, శుద్ధమైన ఓటరు లిస్టు కీలకమని, ఓటరు లిస్టు వత్తిడులకు3 బి.ఎల్.ఒ. ల పాత్ర కీలకమని తెలిపారు. ఎటువంటి వత్తిడులకు3 లోనుకాకుండా ఓటరు లిస్టు చేర్పులు, తొలగింపులు నిబంధనల ప్రకారం చేపట్టాలన్నారు. ఆరు నెలలకు మించి నివాసం ఉన్నచోటనే ఓటు పొందే హక్కు ప్రతి బారతజాతీయునికి ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు వారు నివాసం ఉన్నచోటనే ఓటు హక్కు నమోదుచేసుకోవాలని కోరారు. సమాజంలో అంతరాలు తగ్గించి, ప్రతి ఒక్కరికి అన్ని అవకాశాలు అందించుటకు ప్రజాస్వామ్యం వ్యవస్థ రూపొందిందని, ఈ వ్యవస్థలో ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారం వస్తుందని, కావున ప్రతి ఒక్కరు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా వారి ఓటు హక్కువినియోగించుకొనుట ద్వారా సరియైన నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుందన్నారు . అనంతరం వివిధ పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు తాసిల్దార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ మేరకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్ లు కొలనాటి అప్పారావు, అబ్దుల్ అజీమ్, కోన నూకరాజు ,బంగారి అప్పారావు లను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు, ఎలక్షన్ డిటి, విఆర్వోలు ,ఉప సర్పంచ్ వీసం రాజు బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలునాటి నానాజీ, వీఆర్వో ,ఆర్ఐ రవి తదితరులు ఉన్నారు. నమోదు చేసుకొవాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు చాలా కీలకమని ఇది ప్రతి ఒక్కరు గుర్తించాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి కోరారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం స్థానిక బాలుర హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని బి.ఎల్.ఒ. లకు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు, శుద్ధమైన ఓటరు లిస్టు కీలకమని, ఓటరు లిస్టు తయారీలో బి.ఎల్.ఒ. ల పాత్ర కీలకమని తెలిపారు. ఆరు నెలలకు మించి నివాసం ఉన్నచోటనే ఓటు పొందే హక్కు ప్రతి బారతజాతీయునికి ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు వారు నివాసం ఉన్నచోటనే ఓటు హక్కు నమోదుచేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికి అన్ని అవకాశాలు అందించుటకు ప్రజాస్వామ్యం వ్యవస్థ రూపొందిందని, ఈ వ్యవస్థలో ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారం వస్తుందని, కావున ప్రతి ఒక్కరు ఎటువంటి ప్రలోభాలకు లోనుకా కుండా వారి ఓటు హక్కువినియోగించుకొనుట ద్వారా సరియైన నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు తాసిల్దార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ మేరకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్ లు కొలనాటి అప్పారావు, అబ్దుల్ అజీమ్, కోన నూకరాజు ,బంగారి అప్పారావు లను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు, ఎలక్షన్ డిటి, విఆర్వోలు ,ఉప సర్పంచ్ వీసం రాజు బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలునాటి నానాజీ, వీఆర్వో ,ఆర్ఐ రవి తదితరులు ఉన్నారు.

ong-6_ong-6.qxd 1/26/2026 1:12 AM Page 1






# నిర్భయంగా ప్రతి ఒక్కరి ఓటుహక్కు వినియోగించు కోవాలి

**- ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం: ఓటు హక్కు ప్రాముఖ్యత తెలియజేయండి: జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, జనవరి 25, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రాముఖ్యతపై యువతకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని జిల్లా కేంద్రం పాడేరులో ఆదివారం జూనియర్ కాలేజీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడు మాత్రమే నిజమైన స్వరాజ్యం వచ్చినట్టని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే ముందు ఎవరైతే అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉంటుందో అలాంటి వారిని ఎన్నుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ అతిపెద్ద జనాభా కలిగిన ప్రజాసమ్య దేశంలో మనం ఉన్నామని, ఇండిపెండెంట్ గా ఆలోచనతో ఓటు హక్కు వినియోగించుకుని, విద్యావంతులైనటువంటి వారిని ఎన్నుకున్నప్పుడు మన ప్రాంతము, మన నియోజకవర్గం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ కే సాహెబ్ మాట్లాడుతూ ఓటర్స్ దినోత్సవం అనేది 18 సంవత్సరాలు నిండిన వారికి ప్రోత్సహించి ఓటరు నమోదు చేయించి, యువతకు ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం అని తెలిపారు. కలెక్టర్ కొత్తగా నమోదు చేసుకున్న




ఓటర్లకు ఎపిక్ కార్డు పంపిణీ చేసారు. అలాగే పలుమార్లు ఓటింగ్ లో పాల్గొన్న సీనియర్ సిటిజనులకు దుస్సాలువా, పూల బొక్కలతో సన్మానం చేశారు. 16వ ఓటర్ దినోత్సవ సందర్భంగా జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఎస్సే రైటింగ్, రంగోలి, ఎలక్యూషన్, క్విజ్ పెయింటింగ్ పోటీలలోపాల్గొని ఉత్తీర్ణత పొందిన వారుకి, మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమానంతరం జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి అంబేద్కర్ స్టాచ్యూ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పాతబస్టాండ్ అంబేద్కర్ సెం



టర్లో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థిని విద్యార్థులు అధికారులతో మానవహారం నిర్వహించారు. ఓటు హక్కు పొందడం, స్వేచ్ఛగా వినియోగించుకోవడంపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కన్నారు. ఓటర్ల జాబితాల్లో మృతుల పేర్లను తొలగించాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామ్ నాయుడు, లెక్చరర్ వి.రమేష్ బాబు, ప్రిన్సిపాల్ సిహెచ్ రమాదేవి, అరుణ్ చంద్ర, వీఆర్వో వెంకటలక్ష్మీ బిఎల్ఓలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగ్గుల పోటీలు

**పాడేరు,జనవరి25, ప్రభాతవార్త:**
పాడేరు శ్రీశ్రీ మోదకొండమ్మ వారి సంక్రాంతి తీర్థ మహోత్సవములు పురస్కరించుకొని అమ్మవారి ఆడిటోరియం వద్ద ముగ్గుల పోటీలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రారంభించారు. 17 మంది మహిళా మణులు పాల్గొని వారి





వారి ప్రతిభతో ఆకర్షణీయంగా ముగ్గులు వేసారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణయితులుగా రిటైర్డ్ హెడ్ మాస్టర్ తుడుం బాబురావు, ప్రిన్సిపాల్ కొట్ట గుల్లి రమాదేవి, మత్స్యకొండ బాబు, రత్నం పర్యవేక్షణలో జరిగాయి.ముగ్గుల పోటీల్లో అందరూ ఆకర్షించేలా ముగ్గులు వేసిన మహిళలకు అమ్మవారి స్టేజి వద్ద శాసనసభ్యులు మత్యరాస విశ్వేశ్వర రాజు,కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు,నిర్వాహకులు చేతులు మీదుగా మహిళా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ ,దన్నేటి పలాసి రాము, కొణతాల సతీష్ దుర్గ పూజారి రంజిత్ కుమార్ ,బింగినపల్లి హరిబాబు, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు కిల్లు చంద్రమోహన్ కుమార్, కూర రాము లకే రత్నా బాయ్ పలాసి రమణమ్మ, గూడెపు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారాన్ని అందుకోనున్న ప్రిన్సిపాల్



**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాత వార్త**
రాజవొమ్మంగి ఏ. పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. సోమవారం పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకోనున్నారు. 20 సం.లుగా వై. రామవరం, అడ్డతీగల, మారేడుమిల్లి, ప్రస్తుతం రాజవొమ్మంగిలో విధులను నిర్వహిస్తున్నారు.

## రూ.2కోట్లుతో రోడ్డు వేసారు.. హెచ్చరిక బోర్డులు మర్చారు..

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాత వార్త**
పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామం నుండి వై. కుంత పురం వరకూ రూ. 2 కోట్లు తో ఆర్ అండ్ బి. శాఖ బిటి రహదారిని వేశారు. ప్రమాధకర మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ప్రయాణ సమయంలో గమ్యం తెలిపే కిలోమీటర్ల రాళ్లు ఏర్పాటు చేసి సమీ ప గ్రామం పేర్లు



వ్రాయాలి. వైకుంతపురం, బోర్నగూడెం, ఊర్లకులపాడు, సంజీవనగరం, చేరుకుంపాలెం గ్రామాలు ఉన్నాయి. చేరుకుంపాలెం నుండి 516 ఈ జాతీయ రహదారి ఉంది. బోర్నగూడెం గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో రోడ్డు మధ్య కాలువపై వంతెనను బ్రిటిష్ పాలన సమయంలో ఏర్పాటు చేశారు. వంతెన సమీపంలో మలుపు ఉంది. ఈ వంతెనపై నుండి బస్సు లోయలో పడిపోయింది. ఇక్కడ ఉన్న ఇనుప వంతెన గ్రిల్ ఒక వైపు లేదు. రాత్రి వేళల్లో వంతెన తెలిసేలా చర్యలు చేపట్టాలి. బోర్నగూడెం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల సమీపంలో వంతెన కు కనీసం రంగులు వేయలేదు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం నుండి పోలవరం, అల్లూరి జిల్లా, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం వరకూ ఇదే రహదారిపై రాజమండ్రి, ఏలేశ్వరం డిపోలు బస్సులుతో బాటు ప్రవేటు వాహనాలు నిత్యం రాకపోకలు జరుగుతాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు తగు ప్రమాదకర నివారణ చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

## అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పాడేరు,జనవరి25, ప్రభాతవార్త:**
పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి ఆదివారం ఉదయం నుండి వందలాది మంది భక్తులు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు బారులు తీరారు.అలాగే పాడేరు





పట్టణం ప్రజలు,వివిధ ప్రాంతాల నుంచి భక్తులు బారులు తీరడంతో ఆలయం లోపల,ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. అమ్మవారిని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు దంపతులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారి గర్భ గుడిని వివిధ రకాల పూలతో ఆకర్షణీయంగా ఆలయ కమిటీ ఛైర్మన్,ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు పర్యవేక్షణలో పూలతో అలంకరించారు. భక్తులకు ఆలయం వద్ద అన్న ఏర్పాటు చేయగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## 27న పశువైద్య శిబిరాల గ్రామాలు ఇవే.. డా.తరుణ్ కుమార్

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాత వార్త**
రాజవొమ్మంగి మండలంలో ప్రభుత్వ పశు వైద్య శిబిరాలు జరుగుతున్న విషయం తెలిసిందే. 27 తేదీన కొండపల్లి, వాతంగి పంచాయితీ కేంద్రాల్లో పశు వైద్య శిభిరాలు జరుగుతాయని డా. తరుణ్ కుమార్ తెలిపారు. ప్రతీ రైతు పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు వైద్య పరీక్షలను చేయించాలన్నారు. ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువులు బీమా ఉపయోగకరమన్నారు.



## హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణసంకటం : ఎస్సై వినోద్

**అడ్డతీగల, జనవరి 25, ప్రభాతవార్త**
వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని, వేగం కన్నా ప్రాణం మిన్న అని అడ్డతీగల స్థానిక ఎస్సై బి. వినోద్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్, సీఐ బి నరసింహమూర్తి ఆదేశాల మేరకు, అడ్డతీగల గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు, ముఖ్యంగా యువతకు ప్రత్యేక అవగాహన



కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ బి. వీరభద్రరావు. కానిస్టేబుల్ సురేంద్ర. పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు వాహనదారులు పాల్గొన్నారు.

## 250 గిరిజనకుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త**
వై. రామవరం మండలం పెదలోవ గ్రామంలో ఆదివారం మానవసేవే మాదవ సేవ స్వచ్ఛంద సేవా సంస్థ ( రాజానగరం) ఆధ్వర్యంలో 250 గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, తువ్వాళ్ళు, లుంగీలను అధ్యక్షులు యర్రంశెట్టి కృష్ణమూర్తి, సభ్యులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బి. నాగేశ్వరరావు, అంకం సత్తిబాబు, మంగిన రాంబాబు, మంగిన బాబీ, చింతల సత్తిబాబు, సతిపం శివ, 250 గిరిజన కుటుంబాలవారు పాల్గొన్నారు



## అత్యంత వైభవంగా అమ్మవారి తీర్థ మహోత్సవం

**పాడేరు,జనవరి25, ప్రభాతవార్త:**
పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.సంక్రాంతి తీర్థ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరా సవిశ్వేశ్వరరాజు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు ఆలయంలో అమ్మవారిపేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం



శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బయటకు ఎమ్మెల్యే తీసుకు వచ్చి అనంతరం ఆలయం చుట్టూ మూడుసార్లు ఉత్సవ విగ్రహంతో ప్రదర్శనలు నిర్వహించి అనంతరం పల్లకీలో ఉత్సవ విగ్రహాన్ని ఉంచి పల్లకిని మోసుకుంటూ మాదిగ డప్పు వాయిద్యాలతో మందుగుండు సామాగ్రి కాల్చుతూ పాడేరు పట్టణంలో ఊరేగింపు వందలాది మంది భక్త జనంతో పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## అరకులో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**అరకులోయ,జనవరి 25,ప్రభాతవార్త:**
నిర్భయంగా ఓట ఓటుహక్కు వినియోగించు కోవాలి ఆర్డిఓ పాడేరు, అరకు ఈఆర్ఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు అన్నారు. భారత ఎన్నికల సంఘం పిలుపు మేరకు 28అరకు నియోజకవర్గ కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెబుతూ విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి, ఓటు హక్కును వినియోగించుకుంటామని, ప్రలోభాలకు లొంగకుండా నైతిక విలువలతో ఓటు వేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు విశిష్టతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అరకు తహసీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ లోవరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, నియోజకవర్గ స్థాయి అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆంధ్ర యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ జట్టుకు మర్రిపాలెం విద్యార్థిని

**కొయ్యూరు జనవరి 25 ప్రభాతవార్త**
మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని వెచ్చంగి ప్రియాంక ఆంధ్రా యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఆంధ్రా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, విశాఖపట్నంలోని గొన్న కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ యూనివర్సిటీ టీమ్ సెలెక్షన్ ట్రయల్స్‌లో, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఫిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ




మార్గదర్శకత్వంలో పాల్గొన్నారు. ఈ ట్రయల్స్‌లో బీఎస్సీ (ఫిజిక్స్) తృతీయ సంవత్సరం చదువుతున్న కుమారి వెచ్చంగి ప్రియాంక తన ప్రతిభను చాటుతూ ఆంధ్రా యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ విజయం ఆమె నిరంతర కృషికి, క్రమశిక్షణకు, అంకితభావానికి నిదర్శనమని. ఈ ఘనత కళాశాలకే గర్వకారణంగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ కర్రి సుధ , వైస్ ప్రిన్సిపల్ వికేటి . మహాలక్ష్మి , ఫిజికల్ డైరెక్టర్ ఎల్ .రమణమ్మ , అలాగే అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అందరూ అభి వర్ణిస్తూ, ప్రియాంకని హృదయపూర్వకంగా అభినందించారు. ప్రియాంక భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు.

## పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడుకుందాం

**అరకులోయ, జనవరి 25, ప్రభాతవార్త :**
అరకులోయ గిరిజన సంఘం కార్యాలయం లో ఆదివారం యుటిఎఫ్ జిల్లా కార్యవర్గం మొదటి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కే రఘునాథ్, వి ఉమామహేశ్వరరావు లు పాల్గొని గంజాయిని నిషేధించాలంటూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ



సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గంజాయి మహమ్మారి నుంచి భావి భారత పౌరులను కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ప్రభావం రోజు రోజుకీ రాష్ట్రంలో పెరగడమే కాక ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలు సృష్టిస్తుందని చెప్పారు. ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటి నింపుతుందని, కరోనా మహమ్మారి వారం రోజుల్లో మనుషుల ప్రాణాన్ని తీస్తే, గంజాయి మహమ్మారి చచ్చేదాకా నరకాన్ని చూపుతూ చంపుతుందన్నారు. తన మన అనే విచక్షణ లేకుండా సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహులుగా యువతను మార్చేస్తుందని చెప్పారు. ఈ విధంగా గంజాయిని అరికట్టడంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు టీ చిట్టిబాబు మరియు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవం

**కొయ్యూరు జనవరి 25 ప్రభాతవార్త**
మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే సుధా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు గురించి విద్యార్థులలో అవగాహన



కల్పించారు రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు శెట్టి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తమ ప్రాంతంలోని ప్రజలకు ఓటు హక్కు గురించి వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థులు అందరూ కలిసి ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు.

## అల్లూరి యువజన సంఘం బహిరంగసభ నూతన లోగో ఆవిష్కరణ

**అడ్డతీగల, జనవరి 25, ప్రభాతవార్త**
అడ్డతీగల మండలం వేటమామిడి పంచాయతీ పైడిపుట్ట గ్రామంలోని చారిత్రాత్మక అల్లూరి శ్రీరామరాజు రచ్చబండ వద్ద అల్లూరి శ్రీరామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ హాస్యనటులు గౌతమ్ రాజు దంపతులు హాజరై, సంఘం యొక్క నూతన లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలనపై పోరాటం చేసేందుకు అల్లూరి సీతారామరాజు ఈ పైడిపుట్ట గ్రామం నుంచే తన కార్యచరణను రూపొందించారని, ఇక్కడి ప్రజలతో





ఆయనకు అవినాభావ సంబంధం ఉండేదని గుర్తుచేశారు. అల్లూరి స్ఫూర్తితో ప్రతి గ్రామంలో రామాలయంతో పాటు ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని, సంఘ సభ్యులు గ్రామాల్లోని ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం పట్టుదలతో పనిచేయాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు మంతెన సత్యనారాయణ రాజు, తణుకు వెంకటరామయ్య, అధ్యక్షులు సాగిన సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శులు ఈ. శ్రీకాంత్, బళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దంతులూరి సుబ్బరాజు, భాస్కరమణి పాల్గొన్నారు. అలాగే వేటుకూరి కృష్ణంరాజు, వెల్లాలా నాగార్జున, ఇందుకూరి రామ సీత, కొమ్మన శ్రీనివాస్, పుచ్చల రామకృష్ణ, అల్లూరి శ్రీరామరాజు, శ్యామల వరలక్ష్మి, వాడపల్లి వెంకట రమణమ్మ, సోమిరెడ్డి రాజు, పంపన సూర్యతేజ, శివంగి నాగేశ్వరరావు మరియు పైడిపుట్ట గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారికి భారీ ఎత్తున కాపు సంక్షేమ సేవా సంఘం సారీ సమర్పణ

**పాడేరు,జనవరి25, ప్రభాతవార్త**
సంక్రాంతి సందర్భంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం పురస్కరించుకుని గత తొమ్మిదేళ్లుగా కాపుసంక్షేమ సేవా సంఘం ప్రతినిధి సాధనాల గోపీ నాయుడు, ఈశ్వరమ్మ దంపతులు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా కాపు సంక్షేమ సేవా సంఘం నుంచి అమ్మవారికి వివిధ



రకాల పిండివంటలతో సారే పెట్టడం ఆనవాయితీగా వస్తూ ఉంది.ఇందులో భాగంగా ఆదివారం అమ్మవారి తీర్థ మహోత్సవంలో భాగంగా వివిధ రకాల పిండి వంటలతో సారే ఊరేగింపు పాడేరు పట్టణం సాయి బాబా ఆలయం నుంచి సారే ఊరేగింపు దప్పువాయిద్యాలతో మందుగుండు సామాగ్రి కాల్చుతూ అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సారే ను సాధనాల గోపీ నాయుడు,ఈశ్వరమ్మ దంపతులు,కాపు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి సారే ను సమర్పించారు.ఈ సారే ఊరేగింపులో కాపు సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు మడగల ధర్మారావు, దామాదుల జగన్, గంజి రమణ,పచ్చా బ్రదర్స్ సన్యాసిరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ రమాదేవి, ,అధిక సంఖ్యలో కాపు మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన ఎంపిడిఓ ( ఇంకో నలుగురు)

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త**
77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే కార్యక్రమంలో ఉత్తమ సేవా పురస్కారాన్ని ఎంపిడిఓ అందుకోనున్నారు. ఇదే తరహాలో చికిలింత పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి, లోదొడ్డి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, చెరుకుంపాలెం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సోమలింగం, మండల పరిషత్ కార్యాలయ కంప్యూ టర్ ఆపురేటర్ కె. మనోహర్ ఉత్తమ సేవా పురస్కారాలను అందుకోనున్నారు.



## సార్లంక అగ్ని ప్రమాద కుటుంబీకులకు చికిలింత వాసులు సహాయం

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త**
కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 46 ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో గిరిజన కుటుంబాలు వారు ఉంటున్నారు. ఆదివారం రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామస్తులు ఐక్యంగా బియ్యం, నిత్యావసర వస్తువులను సేకరించారు. వాటిని సర్పంచ్ కోన్ల సూరిబాబు, మాజీ సర్పంచ్ కాకర శంకురమయ్య




పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొన్ల సూరిబాబు, మాజీ సర్పంచులు కాకర శంకురమయ్య, ఆవూరి సింహాచలం, పాకల రమేష్, జను మూరి రాజబాబు, ఆవూరి అబ్బాయిరెడ్డి, కాకర అప్పన్న, కొన్ల రమణమ్మ, జర్తా దుర్గమ్మ, కాకర కొండమ్మ, కోసూరి లక్ష్మి, కోసూరి కాంతం, కాకర నాగమణి, జనుమూరి లక్ష్మి, యాట్ల లక్ష్మి,బండారు చిన్నమ్ములు, జనుమూరి గంగ పాల్గొన్నారు..

## ఉత్సవ విగ్రహాల ఏర్పాటుకు శివరాత్రి శ్రీనివాస్ కుమార్ హామీ

**పాడేరు,జనవరి25, ప్రభాతవార్త:**
పాడేరు మండలం సుకురుపుట్టు గ్రామంలో వెలసిన సూర్యభగవాన్ నగర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మొద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ ఛైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ను ఆలయ ధర్మకర్త రామకృష్ణ పరమహంస ఘనంగా సత్కరించారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో శివరాత్రి శ్రీనివాస్ కుమార్ అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా కొనియాడారు.సత్కారం అనంతరం శివరాత్రి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని పేర్కొన్నారు. సుకురుపుట్టు సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, త్వరలోనే ఆలయానికి నూతన ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముకుంద,కారం దేముడు, ఎస్,డి. రవి,సిద్ధనాతి కొండలరావు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



vsp - 11_vsp - 11.qxd 1/26/2026 1:13 AM Page 1



# ప్రజాస్వామ్యం మనుగడకు ఓటు కీలకం ఓటు ద్వారానే రాజ్యాధికారం: కలెక్టరు విజయకృష్ణన్

**అనకాపల్లి, జనవరి 25: (ప్రభాతవార్త)**

18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని, ఆరు నెలలు మించి నివాసం ఉన్న చోటనే ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం కలెక్టరు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా వుడ్‌పేట వర్కర్ పాఠశాల నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని బి.ఎల్.ఒ. లకు సూచించారు. ప్రజాస్వామ్య



వ్యవస్థకు ఓటరు, శుద్ధమైన ఓటరు లిస్టు కీలకమని, ఓటరు లిస్టు తయారీలో బి.ఎల్.ఒ. ల పాత్ర కీలకమని తెలిపారు. ఎటువంటి వత్తిడులకు లోనుకాకుండా ఓటరు లిస్టు చేర్పులు, తొలగింపులు నిబంధనల ప్రకారం చేపట్టాలన్నారు. ఆరు నెలలకు మించి నివాసం ఉన్నచోటనే ఓటు పొందే హక్కు ప్రతి భారతజాతీయునికి ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు వారు నివాసం ఉన్నచోటనే ఓటు హక్కు నమోదుచేసుకోవాలని సూచించారు. సమాజంలో అంతరాలు తగ్గించి, ప్రతి ఒక్కరికి అన్ని అవకాశాలు అందించుటకు ప్రజాస్వామ్యం వ్యవస్థ రూపొందించిరని, ఈ వ్యవస్థలో ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారం వస్తుందని, కావున ప్రతి ఒక్కరు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా వారి ఓటు హక్కువినియోగించుకొనుట ద్వారా సరియైన నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు వాసు, తహశీల్దార్లు, బి.ఎల్.ఒ.లు, ఓటర్లు హాజరయ్యారు.




## సమాజాన్ని మార్చే శక్తి వాటర్ కే ఉంది

**మాకవరపాలెం జనవరి 25 (ప్రభాతవార్త)**



మనిషి అస్తిత్వానికి ప్రత్యేకగా సమాజ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉందని డిప్యూటీ తాసిల్దార్ కె.నూకరాజు అన్నారు. ఈమేరకు ఆదివారం మాకవర పాలెం ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా 26వ జాతీయ వాటర్ దినోత్స వ కార్యక్రమంలో భాగంగా ఓటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. సందర్భంగా డిటి నూకరాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు పొందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మన అస్తిత్వానికి ప్రతీకగా సమాజ స్థితులను మార్చే శక్తి ఉన్న ఓటును, దాని పవిత్రతను,ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. వాటర్ గా గర్వస్తూ ఓటు వేయటానికి సిద్ధంగా ఉన్నామంటూ, ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ భూనాలని డిటీ అన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ నిర్దేశించిన ప్రతిజ్ఞ పాటవాన్ని మానవహారంలో ప్రతి వ్యక్తి చేత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రపాణి, గ్రామరెవెన్యూ అధికారులు, అసిస్టెంట్ గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్యనారాయణ స్వామి కళ్యాణం

**అనకాపల్లి రూరల్ జనవరి 25 (ప్రభాతవార్త)**



శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో మాఘ మాసం రథసప్తమి ఆదివారం సందర్భంగా ఆలయంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో శ్రీ ఉషా పద్మిని సంజ్ఞ ఛాయాసమేత శ్రీసూర్యనారాయణుల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరీ పంచాయతీ దేవస్థానం అధ్యక్షులు కరిసన్యాసి నాయుడు, కార్యదర్శి బోద్దేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, గీతా మహిళా మండలి సత్యం తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 18 ఏళ్ల నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి..

**ఎలమంచిలి, జనవరి 25, (ప్రభాతవార్త):**



ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటు హక్కు వినియోగమే పునాదని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మనోరమ అన్నారు. పట్టణములోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం లో మనోరమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోరమ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ముగ్గురు సీనియర్ సిటిజన్స్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరహాలు రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

**చోడవరం, జనవరి 25, (ప్రభాతవార్త):**



చోడవరం మండలం లక్కవరం గ్రామంలో శర్రి రాము నివాసంలో ఫ్రిజ్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని ఫైర్ సిబ్బందికి తెలిసిన వెంటనే హుటాహుటిన వచ్చి మంటలు అదుపు చేశారు ఆస్తి నష్టం సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని అగ్నిమాపక అధికారి బి.వి.రామస్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రాము, బాబ్జి, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

## వెదురుపర్తిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**కసింకోట, జనవరి 25, (ప్రభాతవార్త):**

మండలంలోని మండలంలోని వెదురుపర్తి గ్రామంలో గల శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు..

**ఎలమంచిలి జనవరి 25, ప్రభాతవార్త**



పట్టణంలోనే గొల్ల కొండ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయం వద్ద తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి రావడంతో తోపులాట జరిగింది. పోలీస్ శాఖ సరియైన దృష్టి పెట్టలేదని పలువురు భక్తులు వాపోతున్నారు. స్థానిక విలేఖరి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ శాఖ సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులను లైన్లో స్వామివారి దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశారు.

## చింతామణి గణపతి దత్త క్షేత్రంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**అనకాపల్లి జనవరి 25 (ప్రభాతవార్త):**



చింతామణి గణపతి దత్తక్షేత్రం ఆధ్వర్యంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ చింతామణి గణపతి నృత్య నీరాజనం కార్యక్రమంలో భాగంగా అక్షయ సేవా సంస్కృతిక అసోసియేషన్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే ప్రదర్శించిన భారతీయ సాంప్రదాయ నృత్య సంగీత జానపద కళా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు. ముందుగా గణపతి దత్తక్షేత్రం కమిటీ సభ్యులు రామకృష్ణ ని పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించి ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కళా ప్రదర్శనలో గురువులకు సరస్వతి శిష్యులకు ప్రతిభా పురస్కారాలుతో సత్కరించి గౌరవించారు. అనంతరం వృత్తి ప్రదర్శనలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలను, సంగీత, జానపద కార్యక్ర మాలను వీక్షించారు. అనంతరం దత్తక్షేత్రంలో ఉచిత దంత వైద్య ఆసుపత్రిని సందర్శించి అభినం దనలు తెలియజేశారు. కార్యక్రమంలో దత్తక్షేత్రం నిర్వాహకులు ఎం ఆంజనేయరాజు, సిపి రామా రావు, ఏ రవికుమార్, సిహెచ్ స్వామి యాజులు, ఎం రిషికేశ్, ఇంద్ర లక్ష్మీభక్తులు పాల్గొన్నారు.

## నూతన గృహ నిర్మాణానికి శంకుస్థాపన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా నిర్వాసితులకు మండలంలోని పెద్ద బోధి గల్లం వద్ద ఏర్పాటుచేసిన లేఅవుట్ లో నిర్వాసితులు ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ చేతుల మీదుగా భూమి పూజలు నిర్వహించారు. ఈ కాలనీలో ప్రభుత్వం నిర్వాసితులకు ఎటువంటి హామీ ఇచ్చిందో హామీ నెరవేర్చుకోవాలని కోరారు. ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సురకాసుల గోవిందు, సర్పంచి తల్లా భార్గవ్, తదితరులు ఉన్నారు.

## రథసప్తమి మహోత్సవానికి పోటెత్తిన భక్తజనం

### - సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకున్న అతిరథ మహారధులు

**అనకాపల్లి జనవరి 25 (ప్రభాతవార్త)**



జిల్లా ప్రధాన కేంద్రమైన జీవీఎంసీ వీలైన గ్రామం 80 వ వార్డ్ రాజుపాలెం సూర్య నారాయణ స్వామి దేవాలయం నందు ఆదివారం రథసప్తమి మహోత్సవం ఘనంగా జరి గింది. వేకువ జాము నుంచి ఆలయ ప్రధాన అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో సుప్రభాత సేవతో ప్రారంభమై వేకువ జాము నుంచి పంచామృత అభిషేకాలు నిర్వహించిన అనంతరం ముఖ్య అతిధులు దర్శనానికి విచ్చేసి స్వామి వారికి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పట్టు వస్త్రాలు సమర్పించారు. భారతదేశంలోనే అతి తక్కువ సూర్యనారాయణ స్వామి దేవాలయాలు ఉన్నాయని, అందులో ఉత్తరాంధ్రలో అరసవల్లి తర్వాతఎంతో ప్రాధాన్యత సంతరించుకునేలా ఈ దేవాలయ దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోనే ద్వాదశ ఆదిత్య ప్రతిష్టాపనతో 12 సూర్య భగవానులున్న ఏకైక దేవాలయం భక్తులకు కోరిన కోర్కెలు తీర్చి ఎంతగానో ఆకట్టుకుంటుంది అన్నారు. వేకు జాము నుంచి ఓరెత్తిన భక్తజనానికి అన్ని సౌకర్యాలు కలిగించినప్పటికీ భక్తులతో కిటకిటలాడి స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ముందుగాఈ మహోత్స వానికి 80వార్డు కార్పొరేటర్ నీలిమ భాస్కర్, అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, కేఎం నాయుడు, ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. పలు సంస్కృతి కార్యక్రమాలు, కోలాటం, భక్తి రస ఆర్కెస్ట్రా భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులకు జ్ఞాపికను అందజేసి వారు ఘనంగా సత్కరించారూ. ఆలయ కార్యనిర్వహకులు దగ్గరుండి పర్యవేక్షించి సుమారు 30వేల మంది భక్తులకు భారీ అన్నప్రసాద కార్యక్రమాన్ని బండారు రమణ ఆదిబాబులు పరివేక్షణలో నిర్వహించారు.

## మండలంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**(ఎస్ రాయవరం జనవరి 25 ప్రభాతవార్త)**



ఆదివారం మండల కేంద్రమైన ఎస్ రాయవరం. దార్లపూడి. తిమ్మాపురం.కోరుప్రోలు పలు గ్రామాల్లో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. వేడుకల్లో భాగంగా ఉదయం సూర్య నారాయణమూర్తి ఎదురుగా ఆవు పిడకలపై పాయసం తయారుచేసి ఆయనకి ఇష్టమైనటు వంటి రేగుపళ్ళు చిక్కుడు ఆకులు చిక్కుడు కాయలతో రథం తయారు చేసి సూర్యనారా యణ మూర్తికు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరము అందరు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఇవ్వాలని ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణమూర్తి భక్తులు కోరుకున్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది: తాసిల్దార్ రమేష్ బాబు

**(ఎస్ రాయవరం జనవరి 25 ప్రభాతవార్త)**




ఆదివారం తాసిల్దార్ కార్యాలయం వద్ద 26వ జాతీయ వాటర్ దినోత్సవం కార్యక్రమం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని. యువకులు మంచి సమాజం కోసం మీ చేతుల్లోనే ఉంటుందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండలానికి గణతంత్ర దినోత్సవ ఉత్తమ పురస్కారాల పంట.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విధి నిర్వహణలో మండ లంలోని వివిధ శాఖలో అంకితభావంతో పని చేసిన పలువురు అధికా రులు, ఉద్యోగులకు 77 వ గణతంత్ర దినోత్సవ ఉత్తమ పుష్కరాలు అందుకునేందుకు ఎంపిక య్యారు. ఊహించిన విధంగా నక్కపల్లి మండ లం నుంచి అత్యధికంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కా రాలు అందుకోనున్నారు. మండలం నుంచి ఉత్తమ పుష్కరాలకు నర్సీపట్నం అడ్డు రోడ్డు ఉమ్మడి ఆర్డిఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న వివి రమణ, నక్కపల్లి తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి సీఐ జూరెడ్డి మురళి, ఎస్సైలు సన్నిబాబు,, సాహిబా అంజుమ్, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్,మనోహర్‌తో పాటు దుర్గా శంకర్,సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ షేక్ సిలార్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు, బంగారి, హౌసింగ్ ఏఈ జగన్ ,ఐసిడి ఎస్ సూపర్వైజర్ లలిత ,వీఆర్వోలు కొప్పిశెట్టి చిట్టిబాబు, గోపి, చంద్రశేఖర్ ,దయానంద్ ,ఎన్ ప్రసాద్ తో పాటు ఎప్డిఓ శృతి, పలువురు ఆ జాబితాలో పలువురు రెవెన్యూ ఉద్యోగులు ఉన్నారు . వీరందరికీ అవార్డులు రావడం పట్ల సాటి ఉద్యోగులు పలువురు రాజకీయ నాయకులు, సంతోషం వ్యక్తం చేశారు.

## పోలవరం కాలువ సమీపంలో వ్యక్తి మృతదేహం

**ఎలమంచిలి, జనవరి 25, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రిబంద గ్రామం సమీపంలో గల పోలవరం కాలువ సమీపంలో ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర అందించిన వివరాలు ప్రకారం పోలవరం కాలువ సమీపంలో ఉన్న వ్యక్తి మృతదేహాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని సంప్రదించగా మండలంలోని కొక్కిరాపల్లి గ్రామానికి చెందిన సూర్యా బత్తుల సత్య ఆమెకు 16 సంవత్సరాల క్రితం కాకినాడ జిల్లా పిఠాపురం మండలం విలువ గ్రామానికి చెందిన సురాబత్తుల లోవరాజుతో వివాహం జరిగిందని, ఈ మధ్యకాలంలో మర్రిబంద కాలనీలో నివసిస్తున్నారని, తన భర్త కొద్దిరోజులుగా ఆరోగ్య సమస్యలు మద్యానికి బానిసై 23వ తారీకు నుండి ఇంటికి వెళ్లి ఇప్పటికీ రాలేదని ఆదివారం సాయంత్రం పోలవరం కలవ వద్ద గుర్తు తెలియని పురుష మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి చూడగా ఆమె తన భర్త మృతదేహం గా గుర్తించిందని రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. అనారోగ్యంతోనే మృతి చెంది ఉండవచ్చునని అనుమానిస్తూ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రూరల్ పోలీసులను కోరడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడురేవుపోలవరం గ్రామంలో షిరిడి సాయిబాబా 11వ వార్షికోత్సవం

**ఎస్ రాయవరం జనవరి 25 ప్రభాతవార్త**

రేవుపోలవరం సముద్రతీర ప్రాంతంలో వేంచేసియున్న శ్రీ శిరిడి సాయిబాబా వారి 11వ వార్షికోత్సవం జరుగునని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం నుండి పూజ,భజన, విష్ణు సహస్రనామం, లలితా సహస్రనామం, పాలాభిషేకాలు,చిడతలు,పిల్లలచే భరతనాట్యములు మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమాధా న జరిగినని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## అశేష జన సముద్రం మధ్య ముగిసిన వేల్పల వీధిగౌరీ పరమేశ్వరుల మహోత్సవం

**అనకాపల్లి రూరల్ జనవరి 25; (ప్రభాతవార్త)**





ఉత్తరాంధ్ర జిల్లాలకే ప్రసిద్ధి చెందిన అనకాపల్లి లో 171 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. నేల వేషాలు సంస్కృతి కార్యక్రమాలు డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం, బుర్రకథ, ఆర్కెస్ట్రాలు, పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. అనకాపల్లి పట్టణమే కాకుండా చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి అనేకమంది ప్రజలు గైరమ్మ జాతరను కనులారా తిలకించారు. పట్టణ ప్రధాన మార్గాలు జాతరను తిలకించడానికి వచ్చే సందర్శకులతో జనసంద్రంగా మారింది స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మందు గుండు సీతారామయ్య వారి భారీ బాణా సంచి హంగామాను శనివారం అర్ధరాత్రి జనసేన పార్టీ నాయకులు బీమరశెట్టి రాంకీ ప్రారంభించారు. గౌరీ పరమేశ్వరి సంబరాన్ని విజయవంతం చేసినందుకు ప్రజా ప్రతినిధులను, పోలీస్ శాఖ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, ఫైర్ సర్వీస, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. గౌరమ్మ సంబరంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా డీఎస్పీ శ్రావణి, పట్టణ సీఐ టీవీ విజయ్ కుమార్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణ, ఉత్సవకమిటీ సభ్యులు వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న సినీ ప్రముఖులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**అనకాపల్లి రూరల్ జనవరి 25 (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాసరావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు తీర్థ ప్రసాదాలు అమ్మవారి చిత్రపటాన్ని, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా ఆలయ మర్యాదలు పూర్ణకుంభంతో పాలకవర్గ సభ్యులు దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. జిల్లా సహాయ కమిషనర్, ఆలయ ఈవో యళ్ళశ్రీదర్, ఆలయ ధర్మ కర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాస్, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోష్ కుమారి నగేష్, కూటమి పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, జనవరి 25, ప్రభాతవార్త:**



చోడవరం మండలం చోడవరం గ్రామపంచాయతీ బంగారమ్మ పాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ గౌరీ పేరంటాలు అమ్మవారిని తీర్థ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు దర్శించుకున్నారు కబడ్డీ పోటీలు, కోలాటాలు పోటీలను ప్రారంభించారు అనంతరం అంకు పాలెం గ్రామంలో తీర్థ మహోత్సవంలో పాల్గొని దుర్గా అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్ర మంలో జనసేన సీనియర్ నాయకులు సిరిపురం రమేష్, పిఏసిఎస్ అధ్యక్షులు మూలినాయుడు, మండల జగన్నాథం, బొంతు సూర్యదేముడు, టిడిపి యువ నాయకులు నౌడు సుధాకర్, సకురు కోటేశ్వరరావు, బాలికోన్నత పాఠశాల చైర్మన్ సత్యా సత్తిబాబు, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, చందు రాంబాబు, మాజీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీల్లో కేజీబీవీ బాలిక విద్యార్థి ద్వితీయ స్థానం

**మాకవరపాలెం జనవరి 25, ప్రభాతవార్త:**



జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా శుక్రవారం అనకాపల్లి పట్టణం లోని జీవీఎంసీ పాఠశాలలోని నిర్వహించిన వక్తృత్వ పోటీలలో స్థానిక కేజీబీవీలో 9వ తరగతి విద్యార్థిని రెండవ స్థానం పొందిన సి. హెచ్. నీరజ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా బహుమతి అందు కున్నారు. కస్తూరి భా బాలిక పాఠశాలకు చెందిన నీరజ జిల్లా స్థాయి పోటీలలో ద్వితీయ స్థానం సాధించడం పట్ల కేజీబీవీ ప్రతేక అధికారి త్రివేణి, పాఠశాల ఉపాధ్యాయలు, మాకవరపాలెం గ్రామానికి చెందడంతో పెద్దలు అభినందనలు తెలియజేశారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు.

## పునరావాసం కల్పించకుండా ఇళ్ల కూల్చివేత.. అడ్డుకున్న నిర్వాసితులు

**(రాంబిల్లి జనవరి 25, ప్రభాతవార్త)**




రాంబిల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో ఇళ్లను కూల్చడానికి వచ్చిన బుల్డోజర్లను, అధికారులను, పోలీసులను ఆదివారం నిర్వాసితులు అడ్డుకున్నారు, ప్రత్యేక ఆర్థిక మండలి కోసం భూము లను తీసుకొని మా సమస్యలు పరిష్క రించకుండా నివాసంలో ఉంటున్న మా ఇళ్లను అధికారులు కూల్చడంపై గ్రామస్తులు మండిపడ్డారు,2008 లో ఎకరాకు రూ 5.50 లక్షలు చొప్పున పరిహారం చెల్లించారని, ఆ తర్వాత పలు దఫాలుగా భూసేకరణలో ఉన్న ఇల్లు, ఇతరాత్ర కట్టడాలకు పరిహారం ఇచ్చారని నిర్వాసితులు తెలిపారు, 2024 సెప్టెంబర్ లో రాజానకొంపలు, నారప్పపాలెం, దొరయ్య కొంపలు, విఆర్. అగ్రహారం గ్రామాల్లో 339 కుటుంబాలను పునరవాసానికి గుర్తించి ఆ జాబితాలను గ్రామాల్లో ప్రచురించారని తెలిపారు, కూటమి ప్రభుత్వం వచ్చాక వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన జి ఎస్ డబ్ల్యు సర్వే మ్యాపింగ్ లో లేరని అర్హులైన నిర్వాసిత కుటుంబాలను పునరావాసానికి గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు, సుమారు 1300 కోట్లతో తలపెట్టిన బాలాజీ యాక్షన్ తెసా కంపెనీకి తమ భూము లు కేటాయించడంతో పునరావాసానికి గుర్తించని కుటుంబాల ఇళ్ళను కూల్చివేసేందుకు అధికార యంత్రాంగం బుల్డోజర్లతో, పోలీసు బందోబస్తుతో చర్యలు తీసుకోవడం తీవ్ర అన్యాయమని గ్రామ స్తులు మండిపడ్డారు, బాలాజీ యాక్షన్ తెసా కంపెనీకి కేటాయించిన భూముల్లో రాజానవారి కొంపలు ఉండడంతో ఇళ్లను కూల్చేందుకు చూస్తున్నారని నిర్వాసితులు వాపోయారు, తొలగించే ఇళ్లకు చెల్లించిన నష్టపరిహారం జాబితాను పరిగణలోకి తీసుకోకుండా 2021లో జి ఎస్ డబ్ల్యు సర్వేలో మ్యాపింగ్ చేసిన జాబితా ప్రకారం అర్హులైన నిర్వాసితులకు అన్యాయం తలపెడుతున్నారని అన్నారు, సుమారు 70 కుటుంబాలు పునరావాసానికి అర్హత ఉన్నా పట్టించుకోకపోవడం అన్యాయమని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు, ఈ విషయమై స్థానిక తహస ల్దారు ఏ. శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా జి ఎస్ డబ్ల్యు సర్వే మ్యాపింగ్ లో కొన్ని కుటుంబాలు లేవని చెప్పారు, ఇళ్లకు నష్టపరిహారం తీసుకున్న వారు అక్కడ నివాసం లేరని అన్నారు, అటువంటి నిర్వాసితులు నివాసం ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు లేకపోవడంతో పునరావాసానికి గుర్తించలేదని ఆయన చెప్పారు, అర్హులుంటే గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ong-8_ong-8.qxd 1/26/2026 1:13 AM Page 1



## జీవీఎంసీలో నేడు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు



- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కారణంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) కార్యక్రమం రద్దు చేయడమైందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) రద్దు చేసిన నేపథ్యంలో నగర ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించబడవని తెలియజేస్తూ, ఈ విషయమై విశాఖ నగర ప్రజలు గమనించగలరని కమిషనర్ తెలియజేశారు.

## పిల్లలకు తల్లిదండ్రులే స్ఫూర్తి దాయకం

- నృత్య పోటీలు విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో యువతకు పోలీస్ కమిషనర్ బాగ్చి సూచన

**సీతమ్మధార జనవరి 25, ప్రభాతవార్త**




విద్య,విజ్ఞానం, కళా రంగాలలో ప్రతిభను కనపరిచి విశ్వఖ్యాతి సర్జించాలని యువతరానికి పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి పిలుపునిచ్చారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్,ప్రజాపిత బ్రహ్మకుమారీశ్వ రియ విశ్వవిద్యాలయం హెచ్. బి. కాలనీ బ్రాంచ్ లు నిర్వహించిన జిల్లా స్థాయి డాన్స్ పోటీల బహుమతుల ప్రధానోత్సవానికి ఆదివారం పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బాలలు వివిధ రంగాలలో అత్యంత ప్రతిభను కనపరుస్తున్నారని వీరికి తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకంగా నిలిచి తగిన సహకారం అందించాలన్నారు.. విశాఖ జిల్లా నుంచి.. మన రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడా, కళా రంగాల్లో బాలలు ఎంతో ప్రతిభ ను,కనపరుస్తూ మన దేశానికి రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్ఠలు తెస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ ప్రతినిధి బి కే రామేశ్వరి, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగిన పోటీల్లో పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొని తమ ప్రతిభ పాటవాళ్ళని ప్రదర్శించారన్నారు.. భవిష్యత్తులో వీరంతా మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. జాతీయ.. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్న పలువులు కళాకారులు నగరానికి ఎనలేని పేరు ప్రతిష్టలు తీసుకురావడం అభినందనీయమన్నారు.. కార్యక్రమ నిర్వాహకులు అంతర్జాతీయ కొరియోగ్రాఫర్ సీనియర్ జర్నలిస్ట్ ఆర్ నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ ఎస్ ఈ బీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కొండ్రు రామారావు, వైస్ చైర్మన్ బి.గురునాధరావు, గోక డింపుల్,ఆర్.హర్షిత టీనా తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అతిధులను ఘనంగా సత్కరించారు

## వేడుకగా రథసప్తమి మహోత్సవం

**విశాఖపట్నం జనవరి 25 ప్రభాతవార్త**



అల్లిపురం వెంకటేశ్వర మెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలో గల ఉపాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి రథసప్తమి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా మంగళధ్వని వేద మంత్రములతో నిర్వహించారు . స్వామివారికి ప్రీతికరమైన ఆదివారం రథసప్తమి కావటం వలన మూలవిరాట్ కు మరియు ఉత్సవ మూర్తులకు అభిషేకములు ప్రత్యేక పూజలు అర్చనలు ఆలయ అర్చకులు పి కేశవాచార్యులు శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎల్లపు హరికృష్ణ, వారి తనయుడు ఎల్లపు హేమంత్ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంతవాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఉషా ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు

## స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా

**ఆనందపురం, జనవరి 25, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం విశాఖపట్నంలోని తన క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా తయారు చేయడానికి స్వచ్ఛ రథం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ స్వచ్ఛ రథం మండలంలోని అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం వెళ్లి పొడి చెత్తను తీసుకొని బదులుగా అంతే విలువైన సామానులను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. తద్వారా చెత్త రహిత గ్రామాలుగా చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకి, చిక్కాల విజయబాబు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, వివిధ గ్రామాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామవరంలో రక్తదాన శిబిరం

**ఆనందపురం, జనవరి 25, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలంలోని రామవరంలో ఆదివారం లోగిస గణేష్ క్లినిక్ వద్ద ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. 300 మందికి షుగర్ టెస్టులు చేసి మందులను అందజేశారు. రక్తదాన శిబిరంలో 100 మంది రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, యర్ర రాజు, ఎంపీటీసి సభ్యుడు గొలగాని కృష్ణ, భారతి హాస్పిటల్ డాక్టర్ భారతి, జనరల్ న్యూరో ఫిజిషియన్, డాక్టర్ ఎస్. లక్ష్మీ, వెంకట్రావు , జయరావు, కాళికుమార్ పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ విద్యార్థినులకు కలెక్టర్ హరేందిర ప్రసాద్ అభినందనలు

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త**



:ఓటర్ల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పాల్గొని, ప్రతిభ చూపిన సెయింట్ ఆన్స్ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినులను జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అభినందించారు. ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఆదివారం నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ పోటీలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ప్రతిభ చూపిన సెయింట్ ఆన్స్ విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## టీడీపీ కార్యకర్తకు సీతంరాజు ఆటో వితరణ

**విశాఖపట్నం, జనవరి 25.ప్రభాతవార్త**



ప్రజల కష్టమే తన రాజకీయమని, సేవే తన సిద్ధాంతమని మరోసారి గట్టిగా నిరూపించిన నాయకుడు,ఆపద్బాంధవుడిగా, జీవన ఉపాధి నిమిత్తము ఆటోడ్రైవర్ కు, సొంత నిధులతో కొత్త ఆటో వాహనంను సౌత్ టీడీపీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ ఇచ్చారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం 36వ వార్డు, రంగిరాజు వీధిలో నివసిస్తున్న వార్డు టీడీపీ కార్యకర్త బొడ్డేటి కిరణ్ కుటుంబానికి జీవనోపాధి కల్పించే బాధ్యతను సీతంరాజు సుధాకర్ స్వయంగా భుజాలపై వేసుకుని, ఆయనకు ఆటో ద్వారా శాశ్వత ఉపాధి కల్పించేలా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ పూడి వరప్రసాద్ ఆటోను అందజేశారు ఈ సందర్భంగా సి.ఐ పూడివరప్రసాద్ మాట్లాడుతూ – యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో నడుచుకుంటే, ఇలాంటి బాధ్యతాయుతమైన, మానవతా హృదయం కలిగిన నాయకులు వారి వెన్నంటే నిలబడి జీవనోపాధి చూపించగలరని స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్త బొడ్డేటి కిరణ్ మాట్లాడుతూ "నాకు, నా కుటుంబానికి ఇంతటి సహాయం చేసి జీవనానికి ఒక మార్గం చూపించి నసీతంరాజు సుధాకర్ కి రుణపడి ఉంటానని చెప్పిఆటోను ప్రారంభించారు. సందర్భంగా సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెప్పే ఒకే ఒక్క సిద్ధాంతం ప్రజలకు మాటలు కాదు, పనులు, హామీలు కాదు, పరిష్కారాలని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ పేదవాడికి ఉపాధి, యువతకు అవకాశాలు, కార్యకర్తకు భరోసా ఇచ్చే పార్టీగా నిలిచిందన్నారు. ప్రజల సమస్యలను రాజకీయ లాభంగా కాకుండా, బాధ్యతగా తీసుకొని పరిష్కరించడమే టీడీపీ సిద్ధాంతమని స్పష్టంగా తెలిపారు.

## శ్రీ శివాని హాస్పిటల్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా అరుదైన మైలురాయి

- 10 మందికి ఉచితంగా మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు

**విశాఖపట్నం:జనవరి 25(ప్రభాతవార్త)**



భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను మెరుగుపరచడంలో తనదైన ముద్ర వేసిన విశాఖపట్నం "శ్రీ శివాని హాస్పిటల్", సేవాపథంలో మరో కీలక అడుగు వేసింది. హాస్పిటల్ స్థాపించి మూడు ఏళ్లు పూర్తయిన సందర్భంగా, సామాజిక బాధ్యతగా ఈ నెల 24వ తేదీన పది మంది నిరుపేద రోగులకు సుమారు 24 లక్షల విలువైన మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలను నేవిగేషన్ పరికరం సహాయంతో ఉచితంగా నిర్వహించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఒక్కో సర్జరీకి 2 లక్షలకు పైగా ఖర్చయ్యే మోకాళ్ళ మార్పిడిని, రూపాయి ఖర్చు లేకుండా పది మంది పేద, మధ్యతరగతి రోగులకు విజయవంతంగా పూర్తి చేశారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ దుప్పల మనోజ్ కుమార్ నేతృత్వంలోని నిపుణులైన వైద్య బృందం ఈ శస్త్రచికిత్సలను నిర్వహించింది. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో డైరెక్టర్లు డాక్టర్ దుప్పల మనోజ్ కుమార్, డాక్టర్ ఆర్. కిరణ్ కుమార్, ఎన్. వెంకట భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ.. సామాన్యులకు సైతం అత్యాధునిక వైద్యం తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతోనే ఈ ఆసుపత్రిని స్థాపించామని చెప్పారు.నేడు 10 మందికి ఉచితంగా సర్జరీ చేయడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు.ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని జనరల్ మేనేజర్ బమ్మిడి భానుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ భాగ్యరాజు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న అఖిల భారత సమ్మెకు పిలుపు

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త**



నాలుగు లేబర్ కోడ్ల రద్దు, ఫైర్ అండ్ ఫైర్ విధానం రద్దు, ఉద్యోగ,ఉపాధి భద్రత, 8 గంటల పని దినం అమలు, కనీస వేతనాల పెంపు వంటి డిమాండ్లతో ఫిబ్రవరి 12న జరగనున్న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. ఈ మేరకు గాజువాక జోన్ నైట్ ప్యాకేజీ పారిశుద్ధం కార్మికుల సమావేశం పాత గాజువాక జంక్షన్ వద్ద నాయుడు కాంప్లెక్స్ లో ఆదివారం జరిగింది. జీవిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరిగిన సమావేశాన్ని జోన్ బాధ్యులు గొలగాని అప్పారావు నిర్వహించారు. ఈ సమావేశంలో మంగవేణి పద్మ, లక్ష్మి, జయ, నాయుడు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం పైనే ఆధారపడి ఉంది

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త :**



దేశంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి ఉన్న ఒకే ఒక మార్గం ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం అని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ. పి.ఎస్.భాగ్య లక్ష్మీ అన్నారు. మల్కాపురంలో ఆదివారం ఏర్పాటుచేసిన జాతీయ ఓటరు దినోత్సవ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ ఓటును డబ్బుకు, కులానికి, మతానికి అతీతంగా, బాధ్యతగా వినియోగించినప్పుడే సక్రమ నాయకులు ఎన్నిక అవుతారని, వారు దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తారని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయదేవి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలని, ఎన్నికలలో తప్పక ఓటు వేయాలని, ప్రజలలో ఓటు ప్రాధాన్యత పట్ల అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో "నా దేశం నా ఓటు" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీల లో విజేతలైన సెయింట్ ఆన్స్ విద్యార్థినులను ఓటరు దినోత్సవ సందర్భంగా సత్కరించారు.

## విజయవంతంగా ముగిసిన అఖిల ఆంధ్ర సాధు పరిషత్ మహాసభలు

**పద్మనాభం, జనవరి 25, ప్రభాతవార్త**






హిందూ ధర్మ పరిరక్షణ, సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడం, భక్తులలో చైతన్యం నింపడమ తదితర అంశాలపై మండలంలో మద్దిగ్రామం గత మూడు రోజుల నుండి నిర్వహించిన అఖిల ఆంధ్ర సాధు పరిషత్ మహాసభలు విజయవంతంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి పలు ప్రాంత్రాల నుండి హాజరైన పలు పీఠాధిపతులు భక్తులకు భక్తి భావం, ఉపనిషత్తులు,హిందూ గ్రంథాలు సారాంశాన్ని నూరి పోసారు.ఈ సభలతో మద్దిగ్రామ పరిసర ప్రాంతాలలో శ్రీరారామ నామంతో మారుమోగింది. ప్రతిరోజు రెండు సభలను ఏర్పాటు చేసి ప్రజలకు భగవద్గీతను ఉద్బోదించారు. ప్రజలు మూడు రోజుల పాటు భక్తి పారవశ్యంలో మునిగితేలియాడారు. అనంతరం ఆహ్వానం కమటీ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు నాగు, సత్యనారాయణ, కె.సత్యనారాయణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 28న ఇండియా-న్యూజిలాండ్ మ్యాచ్ ట్రాఫిక్ ఆంక్షలు

- దారి మళ్లింపులు ప్రజలు సహకరించాలని ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖపట్నం పీఎం పాలెం ఏసీఏ విడిసిఏ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 28న భారత్–న్యూజిలాండ్ మధ్య జరగనున్న అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు విశాఖపట్నం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్టేడియం సామర్థం 28 వేలమంది కావడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు వచ్చే అవకాశం ఉండటంతో, ప్రజల సౌకర్యార్థం పలు మార్గాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నిబంధనలు 28న మధ్యాహ్నం 12 గంటల నుంచి అమల్లో ఉంటాయని వెల్లడించారు. మ్యాచ్‌కు సంబంధం లేని వాహనాలకు దారి మళ్లింపు: శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా ఆనందపురం–శొంఠ్యాం–పెందుర్తి–సబ్బవరం మీదుగా అనకాపల్లి వైపు వెళ్లాలని సూచించారు. బస్సులు, చిన్న కమర్షియల్ వాహనాలు మారికవలస–తిమ్మాపురం–బీచ్ రోడ్ గుండా ప్రయాణించాలని తెలిపారు. కార్లు, ద్విచక్ర వాహనాలు పేప్సీ కట్టింగ్–మిధులాపురి కాలనీ–లా కాలేజ్ రోడ్ మీదుగా ఎన్.హెచ్16 చేరుకోవాలని సూచించారు. నగరం నుంచి ఆనందపురం వైపు వెళ్లే వాహనాలు: అనకాపల్లి వైపు నుంచి నగరంలోకి వచ్చే భారీ వాహనాలు లంకెలపాలెం వద్ద డైవర్షన్ తీసుకుని సబ్బవరం–పెందుర్తి–శొంఠ్యాం మార్గంలో వెళ్లాలని చెప్పారు. నగరం నుంచి ఆనందపురం, శ్రీకాకుళం వైపు వెళ్లే బస్సులు హనుమంతువాక–ఆరిలోవ–అడవివరం మార్గం ద్వారా ప్రయాణించాలని సూచించారు. స్టేడియంకు వచ్చే వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు: మ్యాచ్ వీక్షకుల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు.వివిఐపి వాహనాలు – ఏ గ్రౌండ్ (పి1), విఐపి వాహనాలు – బి గ్రౌండ్ (పి2), ఇతర టికెట్ హోల్డర్లు: విజాగ్ కన్వెన్షన్ సెంటర్ (పి3), సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ (పి4), ఎంవీవీ సిటీ రోడ్, లా కాలేజ్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్‌లను వినియోగించుకోవాలని తెలిపారు. మీడియా ప్రతినిధులు: గేట్ నెం.10 అండ్ 11 వద్ద (పి5),డ్యూటీ అధికారులు – ఎంవివి బిల్డర్స్ అపార్ట్మెంట్స్ సమీపంలో (వి10),స్పెషల్ బస్సులు – లా కాలేజ్ రోడ్ (పి11) మ్యాచ్ అనంతరం రాకపోకలు: మ్యాచ్ ముగిసిన తర్వాత వాహనదారులు కారుషెడ్–విజేత సూపర్ మార్కెట్–ఎండాడ మార్గాల ద్వారా తిరుగు ప్రయాణం చేయాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ప్రజలకు విజ్ఞప్తి: ట్రాఫిక్ ఆంక్షలు, దారి మళ్లింపులను గమనించి పోలీసులకు సహకరించాలని, ఇబ్బందులు లేకుండా ప్రయాణం కోసం ముందస్తు ప్రణాళికతో బయలుదేరాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు.

## ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి డీ-మొబిలైజేషన్ పెరేడ్

**(విశాఖక్రైమ్ ప్రభాతవార్త)**






నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నగరంలోని ఆర్మడ్ రిజర్వ్ మైదానంలో బుధవారం ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి డీ–మొబిలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ శంఖబ్రత బాగ్చి పెరేడ్‌ను పరిశీలించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సంవత్సరం పొడవునా బందోబస్తు విధులతో బిజీగా ఉండే సిబ్బందికి ఈ 12 రోజుల డీ–మొబిలైజేషన్ కార్యక్రమం శారీరక దృఢత్వం, వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పీటీ, యోగా, లాఠీ డ్రిల్, ఆయుధాల నిర్వహణ, వీఐపీ సెక్యూరిటీతో పాటు డ్రోన్ టెక్నాలజీ, సీసీటీవీ నిఘాపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది గుండె ఆరోగ్య పరిరక్షణకు దేశంలోనే తొలిసారిగా సివిల్, ఏఆర్, హోంగార్డులందరికీ కరోనరీ కాల్షియం స్కోర్ స్కాన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే 'ఆపరేషన్ ఫైటింగ్ ఫిట్' ద్వారా అధిక బరువు నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మానసిక ఒత్తిడి, ఆర్థిక సమస్యలపై ఉన్నతాధికారులను సంప్రదించాలని, పోలీస్ సంక్షేమానికి యంత్రాంగం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## పెందుర్తిలో గంజాయి రవాణా భగ్నం

- 8.29 కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీసులు శనివారం నిర్వహించిన తనిఖీల్లో 8.292 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై చె. స్వామినాయుడు నేతృత్వంలో ఈ తనిఖీలు చేపట్టారు. పెందుర్తి రైల్వే స్టేషన్ ఎదురుగా గంజాయి అక్రమంగా తరలిస్తున్న కొరాపుట్ జిల్లా–ఒడిశా కు చెందిన ఖోరా గోవింద (27), ఏఎస్ఆర్ జిల్లాకు చెంది నజెమ్మిలి శ్రీను (24) లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 7 ప్యాకెట్లలో గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి గంజాయిని తరలించి విశాఖపట్నంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అబ్బుర పరిచిన స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల విద్యార్థుల క్రీడా విన్యాసాలు

**పద్మనాభం, జనవరి 25, ప్రభాతవార్త**





మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల ఇరవై రెండవ వార్షికోత్సవంను పాఠశాల వ్యవస్థాపకులు రతనరాజు, కరస్పాండెంటు అలీవరరాయి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ కె.జి. నుండి పదవ తరగతి విద్యార్థులు చేసిన నలభై మూడు క్రీడా విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలలో ధైర్యసాహసాలను నింపడానికి ఈ విన్యాసాలను చేయించినట్లు అలీవరరాయి అన్నారు.తల్లిదండ్రుల సహకారంతో పిల్లలను ఉన్నత స్థానాలకు తీసుకెళ తారన్నారు. అలాగే వచ్చే సంవత్సరం పాఠశాలలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తారన్నారు.

## రథసప్తమి సందర్భంగా అరసవిల్లిలో పులిహోర-మజ్జిగ వితరణ

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త**



అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివాడ సత్యారావు ఆధ్వర్యంలో ఆదివారం పులిహోర, మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఏదైనా సేవ చేయాలన్న సంకల్పంతో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు 5,000 మంది భక్తులకు అన్నదాన సేవ అందించారు. ఈ కార్యక్రమంలో సక్క ధనుంజయరావు, గురుగుబెల్లి ఉమామహేశ్వరరావు, కునుకు యమున, నల్ల శ్రీనివాసరావు, బొమ్మలాట బాస్కరరావు, మాస్టర్ జస్వంత్, మాస్టర్ జైరమేష్ తదితరులు పాల్గొన్నారు. రథసప్తమి వంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని బలివాడ సత్యారావు ఈ సందర్భంగా తెలిపారు.

## మారండి.. లేదంటే చర్యలే..!

- రౌడీ షీటర్లకు ఎమ్మార్ పేట సిఐ దివాకర్ యాదవ్ స్ట్రాంగ్ వార్నింగ్

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ1 మణికంఠ ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఎసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి, వెస్ట్ ఎసిపి పృధ్వి రాజు వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు.. అందులో భాగంగా జాన్ వన్ పరిధిలోగల మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్ కూడా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన రౌడీ షీటర్లను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ నేరాలకు పాల్పడినా,

## శవ రాజకీయాలకు వైకాపా బ్రాండ్ అంబాసిడర్

- గాజువాక టీడీపీ సమన్వయ కర్త ప్రసాదులు శ్రీనివాస్

**గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త**

ఎస్.ఈ. గోవిందరాజు అకాల మరణాన్ని రాజకీయ లబ్ధికి ఉపయోగించుకుంటూ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్న వైకాపా నేతల తీరుపై సభ్య సమాజం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోందని గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదులు శ్రీనివాస్ పేర్కొన్నారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో అనుబంధ సంఘాల నాయకులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు 76వ వార్డులోని డంపింగ్ యార్డ్ సమస్యను పూర్తిగా విస్మరించిన వైకాపా, ఇప్పుడు దురదృష్టకర ఘటనను ఆసరాగా చేసుకుని శవ రాజకీయాలకు దిగుతోందని విమర్శించారు. డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సుమారు రూ.10 కోట్ల వ్యయంతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పనులు చేపట్టే దిశగా చైర్మన్ పట్టాభితో సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ విభాగం అధ్యక్షులు తమ్మిరే శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి డీవీ సత్యారావు, వాణిజ్య విభాగం నాయకులు మురళి, శివారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు రహిమాన్, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాసరాజు, వివిధ వార్డుల నాయకులు,గాజువాక టీడీపీ నాయకులు పల్లా శివాజీ, నక్క గంగరాజు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం



చీపురుపల్లి జనవరి 25, ప్రభాతవార్త

చీపురుపల్లి రెవిన్యూ డివిజన్ స్థాయిలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి మూడు రోడ్ల కూడలిలో ఓటర్ ప్రతిజ్ఞ జరిపారు, అనంతరం శ్రీనివాస జూనియర్ కాలేజీ ఆవరణలో, చీపురుపల్లి తహసీల్దార్ డి ధర్మరాజు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి జి.వి సత్యవాణి మాట్లాడుతూ ఓటర్లు దినోత్సవం ప్రాధాన్యత గురించి వివరించారు. ఎన్నికలలో ప్రతిఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవడం ద్వారా మంచి అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. ముందుగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, రంగోలీ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమంటోస్ బహుకరించారు. చీపురుపల్లి ఎలక్షన్ డిటి ఎం హర్ష వర్ధిని, శ్రీనివాస జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ డి ఎన్ఎస్ వి.ప్రసాద్, ఆదర్శ డిగ్రీ కాలేజీ స్టాఫ్, శ్రీనివాస జూనియర్ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు, చీపురుపల్లి రెవిన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మమ్మల్ని ఎవడ్రా ఆపేది.. దమ్ముంటే పట్టుకో షెకావత్ ..!

### నైట్ అండ్ డే మట్టి ట్రావెలింగ్ -మూడు లారీలు ఆరు ట్రాక్టర్ల లోడింగ్ -మైనింగ్ రెవెన్యూ ఆఫీసర్స్ నో చెకింగ్ -జాతీయ రహదారిపై పబ్లిక్‌గా గోయింగ్

సాలూరు జనవరి 25 ప్రభాతవార్త



ఆ మధ్య వచ్చిన పుష్ప సినిమా మాదిరిగా మట్టి మాఫియా జోరుగా సాగుతుంది. అలాగే నియోజవర్గం చుట్టుపక్కల ఎక్కడ చూసిన పట్టించుకోని నాధుడు లేకపోవడంతో పబ్లిక్‌గా మూడులారీలు ఆరుట్రాక్టర్ల లోడింగ్‌తో మూడుపువ్వులు ఆరుకాయలుగా యాపారం కొనసాగుతుంది.మమ్మల్ని ఎవడ్రా ఆపేది అన్నట్టుగా మట్టిదోపిడి చేస్తున్న పుష్పాలు దమ్ముంటే పట్టుకో షెకావత్ అని రెవెన్యూ మైనింగ్ రవాణాశాఖ ఆఫీసర్స్ కు సవాల్ చేస్తున్నారు.అంతే కాకుండా అధికారులు లైట్ తీసుకోవడం అలాగే అధికారపార్టీ నాయకుల అండతో మట్టి దోపిడీ కింగ్ లు రెచ్చిపోతున్నారని టౌన్ లో టాక్ నడుస్తుంది.ఇంకా కొందరు అధికారులకు ఈ మాఫియా మామూళ్ల ఇచ్చి మేనేజ్ చేయడంతో అంతా బేష్ ఎక్కడ తవ్వకాలు లేవంటూ తాపీగా స్టేట్మెంట్ పాస్ చేస్తున్నారని టాక్ కూడా వినపడుతుంది.ఇది ఇలాఉంచితే అసలు సర్కార్ భూముల్లో మట్టి ఇంకా వాగుల్లో ఇసుక అలాగే కొండ ప్రాంతంలో కంకర తవ్వకాలు జరపాలంటే రెవిన్యూ అధికారులు,భూగర్భ ఘనులశాఖ(మైనింగ్) ఆఫీసర్స్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి.కానీ ఎటువంటి పర్మిషన్ లేకుండా ఐ డోంట్ కేర్ గా మట్టిని తవ్వి దందాచేయడం పెద్ద హైలెట్.ఈ మధ్యన టౌన్ పరిధిలో ఉన్న జీగిరాం జాతీయ రహదారి మీదుగా లారీలలో ఇంకా అనేక ట్రాక్టర్లతో మట్టిని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న రహదారి మీదుగా దర్జాగా తీసుకెళ్లడం ఇంకా పెద్ద హైలెట్.ఈ విషయం ఆఫీసర్స్ చెవినవేస్తే చర్యలు తీసుకుంటామని కాలయాపన చేస్తున్నారని పలు విమర్శలు వినపడుతున్నాయి. దీంతో మాఫియా గ్యాంగ్ మరింత జోరుపెంచి మట్టిని తవ్వి లారీలు ఇంకా ట్రాక్టర్ మట్టిలోడులు పబ్లిక్ గా ట్రావెల్ చేస్తూ సర్కార్ క్యాష్ ను కొల్లగొడుతున్నారు.

### ఆఫీసర్స్ సీరియస్‌గా తీసుకోవాలి పబ్లిక్ టాక్ :

మట్టి ఇసుక కంకర మాఫియా ఆగడాలకు అడ్డు అదుపులేదని టౌన్ లో పబ్లిక్ టాక్ వినిపిస్తుంది. విలేజీల్లో చెరువు ఇంకా చెరువు పోరంబోకు అలాగే గెడ్డ పోరంబోకు నుండి మట్టిని అక్రమంగా తరలిస్తు ప్రభుత్వ ఆదాయం లూటీ చేస్తున్నా అధికారులు సీరియస్ గా తీసుకోవడం లేదని విమర్శలు జోరుగా వినపడుతున్నాయి.అలాగే కొన్ని పిర్యాధులు మేరకు యాక్షన్ తీసుకోవడంలో స్పీడ్ పెంచడం లేదని టాక్ కూడా నడుస్తుంది.సర్కార్ ఆదాయం అంటే ప్రజల ధనం అందుకే ఈ విషయం అధికారులు సీరియస్ గా తీసుకోవాలని మట్టిమాఫియా పుష్పాల ఆటలకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

### మట్టి మాఫియా పై గట్టిచర్యలు ఎమ్మార్వో

గవర్నమెంట్ కు సంబంధించిన భూముల్లో మట్టి ఇసుక కంకర తవ్వకాలు పూర్తిగా నిషేధమని పట్టణ తాహీల్దార్ నీలకంఠరావు క్లారిటీ ఇచ్చారు.అలాగే మైనింగ్,రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు.అంతేకాకుండా ప్రైవేటు జీరాయితీ ల్యాండ్ లో ఉన్న మట్టిని విత్అవుట్ పర్మిషన్ తవ్వుకున్న నేరమన్నారు. ఇంకా మైనింగ్,ఇరిగేషన్,పంచాయతీ రాజ్ శాఖల నుంచి నో అబ్జెక్షన్ పర్మిషన్ తప్పనిసరిని క్రిస్టల్ క్లియర్ గా చెప్పారు.అలాగే మా అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేసామని ఇక నుండి మట్టి తవ్వకాలు పై ప్రత్యేక దృష్టి సారించి గట్టిగా యాక్షన్ తీసుకుంటామని ఎమ్మార్వో స్థానిక మీడియాకు తెలిపారు.

## రామతీర్థంలో ఘనంగా పందిరిలాట కార్యక్రమం



నెల్లిమర్ల, జనవరి 25, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఈనెల 29న జరగనున్న సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవానికి సంబంధించి శ్రీ రామ స్వామి వారి దేవస్థానంలో రథసప్తమిని పురస్కరించు కొని ఆదివారం పందిరిలాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై. శ్రీనివాస రావు పర్యవేక్షణలో ప్రధాన అర్చకుడు ఖండవిల్లి సాయి రామాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా శ్రీ రామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రాత: కాలార్చన, బాలభాగం అయిన తర్వాత మాఘ శుద్ధ ఏకాదశి నుండి మాఘ పౌర్ణమి వరకు ఐదు రోజులు పాంచాహ్నిక పూర్వకంగా వైఖనస ఆగమ ప్రకారం శ్రీ రామచంద్ర స్వామి వారికి కళ్యాణ మహోత్సవం నిర్వహిం చడం దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగా ఆదివారం సీతారామ లక్ష్మణుల ఉత్సవ మూర్తులు వద్ద విశ్వక్సేన ఆరాధన, స్వస్తి పుణ్యాహవాచనం, విశేష ఆరాధన చేసిన తర్వాత దేవాలయంలో తూర్పు గోపురం వద్ద రథసప్తమి పురస్కరించుకొని పందిరి రాట మహోత్సవాన్ని నిర్వహిం చారు. శ్రీ సదాశివ స్వామి వారి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా రథసప్తమి పురస్కరించు కొని పందిరి రాట కార్యక్రమాన్ని ఆ ఆలయ అర్చకులు రేజేటి మల్లికార్జున శర్మ నిర్వహించారు.యాగశాల లో సుందరకాండ ఆదిత్య హృదయం సుదర్శన అష్టకం, సుదర్శన కవచం, హవనం నిర్వహించారు. దేవస్థానం ఈవో వై. శ్రీనివాసరావుతో పాటు అర్చక స్వాములు ఖండవిల్లి సాయి రామాచార్యులు, ఖండవిల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, సుదర్శనం పవన్ కుమార్, రామ్ గోపాల్, దేవస్థానం సిబ్బంది రామారావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## క్లైమాక్స్‌లో కార్యదర్శుల జీవితాలు..

### నిధులు గోల్ మాల్ చేస్తే వేటు తప్పదు.. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో కార్యదర్శులలో కలవరం..

శృంగవరపుకోట,జనవరి25,ప్రభాతవార్త

గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర నలుమూలల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శుల్లో అప్పుడే కలవరం మొదలైంది.అడ్డ గోలుగా గోల్ మాల్ చేసి నిధులు డ్రా చేస్తే వేటు తప్పదని సంకేతాలు కూడా వెలువడ్డాయి.ఇంతకీ ఎంటీ ఆదేశాలు సంకేతాలు అనే విషయానికొస్తే మార్చిలో సర్పంచ్ ల పదవీ కాలం ముగియనుంది. ఇక ఇదే సమయం అనుకుని కొంత మంది కార్యదర్శులు సర్పంచ్ లతో చేతులు కలిపి అడ్డ గోలుగా పంచాయతీ నిధులు డ్రా చేసుకుంటున్నారనే సంకేతాలు ప్రభుత్వం దృష్టికి వెళ్లినట్లు తెలుస్తుంది. పంచాయతీ రాజ్ శాఖ నిబంధనలు ప్రకారం పంచాయతీ నిధులను కేవలం నాలుగు రకాల పనులకు మాత్రమే ఖర్చు చేయాలి.పారిశుద్ధ్యం,తాగునీరు, విద్యుత్,గ్రీన్ అంబాసిడర్ల జీతాలకు ఖర్చు చేయాల్సి ఉంది.కానీ నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది కార్యదర్శులు నిధులను అడ్డు గోలుగా డ్రా చేస్తున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్ళడంతో రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ గ్రామ పంచాయతీల ఖాతాలపై గట్టి నిఘా పెట్టినట్లు సమాచారం.దీంతో కార్యదర్శుల గుండెల్లో గుబులు మొదలైనట్లు తెలుస్తుంది.త్వరలో పక్కగా రాష్ట్ర వ్యాప్తంగా ఆడిట్ నిర్వహించనున్నట్లు సమాచారం.ఆడిట్ లో ఏమైనా తేడాలు ఉంటే కార్యదర్శుల కథ కంచికే మరి.మొత్తం మీద ఉప ముఖ్యమంత్రి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కార్యదర్శుల జీవితాలు క్లైమాక్స్ లో పడినట్లే.రాష్ట్రంలో ఎలా ఉన్నా ప్రస్తుతం ఎస్.కోట నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శుల్లో అప్పుడే కలవరం మొదలైనట్లు వినికిడి.

## ఘనంగా ఓటరు దినోత్సవం

గరివిడి జనవరి,25 ప్రభాత వార్త



గరివిడిలో ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొండపాలెం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తహసీల్దార్ చింత బంగార్రాజు ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ వేడుకలు అత్యంత అట్టహాసంగా నిర్వహించారు. ఎక్కువ సార్లు ఓటుహక్కు వినియోగించుకునే సీనియర్ సిటీజన్ లకు ఈ సందర్భంగా సత్కరించారు. కొత్తగా ఓటుహక్కు పొందే యువతీ, యువకులు ఓటరు దినోత్సవ ప్రాధాన్యత పై ర్యాలీ నిర్వహించారు. అలాగే యువ ఓటర్లు ఓటు హక్కు వినియోగం పై ప్రతిన బూనారు. రంగవల్లులు వేసిన అతివలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంబి సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ బంగార్రాజులు ఓటరు దినోత్సవం ప్రాధాన్యత ను,ప్రాముఖ్యత ను వివరించారు. ప్రజాస్వామ్యానికి ఆయువు ఓటు హక్కుఅని వారన్నారు. రెవెన్యూశాఖ అధికారులు అచ్చుత రావు, రవి, వి ఆర్ ఓ లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్లు స్థలం లేని వారు అర్హులుగా గుర్తింపు చేసుకోవాలి - ఎ ఐ వెంకటేష్



రామభద్రపురం, జనవరి,25 ప్రభాతవార్త

కొండ కింగువ పంచాయతీ పరిధిలో గల గత ప్రభుత్వం మంజూరు చేసిన హౌసింగ్ లేఅవుట్ లబ్ధిదారులతో సమావేశం చేయడం జరిగింది. ఇంతవరకు వివద స్థాయిలో ఉన్న ఇండ్లను మార్చి ఆఖరిలోపుగా పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకి ఇంటింటికి వెళ్లి చెప్పడం జరిగింది ఈ ప్రభుత్వం వచ్చాక 50 వేల రూపాయలు ప్రతి ఇంటికి అదనంగా ఇవ్వడం జరుగుతుంది. త్వరగా ఇల్లు పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకి చెప్పడం జరిగింది. గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ సభ్యులు హౌసింగ్ ఎ.ఇ ఎం.వెంకటేష్ వర్క్ ఇన్స్పెక్టర్ అందరూ పాల్గొనడం జరిగింది.



## జాతీయ వాటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

రామభద్రపురం, జనవరి 25, ప్రభాతవార్త

ఈరోజు 16వ జాతీయ వాటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అలాగే అవగాహన కల్పించడం జరిగింది ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది

## నేటి నుండి బల్లంకిలో మరిడిమాంబ జాతర

వేపాడ, జనవరి 25 ,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర ఈనెల 26 నుండి 28 వ తేదీ వరకు వేపాడ మండలం బల్లంకి గ్రామంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. 26వ తేదీన తెల్లవారుజాము నుండి మూడు రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. సోమ, మంగళవారాల్లో పలు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అలాగే బుధవారం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహిస్తున్నామని ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయలు నగదు , ద్వితీయ బహుమతిగా 13 వేలు ,తృతీయ బహుమతిగా 12 వేలు ,4వ బహుమతిగా 10వేలు ,5వ బహుమతిగా 9 వేలు, ఆరవ బహుమతిగా ఎనిమిది వేలు, 7వ బహుమతిగా ఏడు వేలు, 8వ బహుమతిగా ఆరు వేలు ,9వ బహుమతిగా ఐదు వేలు, పదివ బహుమతిగా నాలుగు వేలు,11వ బహుమతిగా మూడువేలు,12 వి బహుమతిగా 2,500, 13వ బహుమతిగా రెండు వేలు 14వ బహుమతిగా 1500 రూపాయల చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన ఎడ్ల జతల యజమానులు ముందుగా వారి పేర్లు నమోదు చేసుకోవాలని ఉత్సవ కమిటీ కోరారు.



## ఓటర్ల నమోదుపై అవగాహన

బొండపల్లి జనవరి 25 ప్రభాతవార్త

ఓటర్ల నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని గిట్టుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యువత ఓటు నమోదులో చురుకుగా పాల్గొనాలి అన్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు లింగమూర్తి, చిన్నారావు, జీవి రమణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## జాకేరులో ప్రారంభమైన తీర్థ మహోత్సవం



వేపాడ, జనవరి25, ప్రభాతవార్త

మండలంలోని జాకేరు గ్రామంలో రెండు రోజులపాటు జరగనున్న తీర్థ మహోత్సవము ఆదివారము అట్టహాసంగా ప్రారంభమైంది. తెల్లవారుజాము నుండే పరిసర గ్రామాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి వారి మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బుద్ధ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వల్లంపూడి గ్రామంలో శని, ఆదివారాల్లో నిర్వహించిన శ్రీ సాంబమూర్తి తీర్థ మహోత్సవం ఘనంగా ముగిసింది. ముగ్గుల పోటీలు, సైకిల్ పోటీలు, ఎడ్ల పరుగు పోటీలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఆదివారం నిర్వహించిన ఎడ్ల పరుగు పోటీల్లో విజేతలకు గ్రామ పెద్దల చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు.

## పిఎసిఎస్ పాలకవర్గాలు రైతులకు అండగా నిలవాలి.. మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల జనవరి 25 ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ పాలకవర్గాలు రైతులకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి కృషి చేయాలని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. డెంకాడ లో ఆదివారం జరిగిన డెంకాడ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడుతో పాటు బంగారు రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బంగార్రాజు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు నాణ్యమైన సేవలు, ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ ప్రదీప్ రాజు, డైరెక్టర్ చిక్కాల శేషగిరి, తదితరులు రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు అందేలా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు ,మాజీ పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు ,మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ,పూసపాటిరేగ,భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, కర్రోతు సత్య నారాయణ, నెల్లిమర్ల నగర పంచాయతీ పార్టీ అధ్యక్షుడు లెంక అప్పలనాయుడు,రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మునాయుడు, ఏఎంసి మాజీ చైర్మన్ దంతులూరి సూర్యనారాయణ రాజు, మాజీ జడ్పీటీసీ కంది సూర్య నారాయణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు చిల్ల పద్మ ,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ లు చీకటి సుహాసిని, పిల్లా సూరిబాబు, నాయకులు కార్యకర్తలు సహకార సంఘ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

పాచిపెంట, జనవరి 25 ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని తహసిల్దార్ రవి అన్నారు ఆదివారం పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఓటర్లు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలరావు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలైన ఓటర్లపై ఆధార పడాల్సి ఉంటుందని ఓటు హక్కుతో మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవచ్చన్నారు ఈ మేరకు సీనియర్ ఓటర్లకు సన్మానం చేయడంతో పాటు కేజీబీవి పాఠశాల విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రంగారావు ఆర్ఐ వెంకటరమణ సీనియర్ అసిస్టెంట్ పాంచాలి తిరుమలరావు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలమాంబ జాతరకు సర్వం సిద్ధం ..జాతర ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్లు



మక్కువ జనవరి 25 ప్రభాతవార్త:


పోలమాంబ అమ్మవారి జాతర ఏర్పాట్లు ఎక్కడ ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉండాలని సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ లు ఆదివారం సాయంత్రం ఏర్పాట్లను పరిశీలించారు. జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ప్రతి శాఖ పనిచేయాలని ఆదేశించారు. వనం గుడి చదురు గుడి ల వద్ద విద్యుత్ కాంతులను, క్యూలైన్లను ఇరువురు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భరత్ కుమార్, ఎంపీడీవో అర్జునరావు, కార్యనిర్వాహక అధికారి బి శ్రీనివాసరావులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెరువులో చేపలు పడుతున్నారనే నెపంతో దాడి.. ఇద్దరు బాలురుకు గాయాలు

శృంగవరపుకోట,జనవరి25,ప్రభాతవార్త

చెరువులో చేపలు పడుతున్నారనే నెపంతో ఇద్దరు బాలురుపై దాడి జరిగిన సంఘటన మండలంలోని ఆలుగుబిల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని రావాల చెరువులో ఇద్దరు బాలురు మున్నం భాను,రావాడ సాయి కుమార్ లు చెరువు గట్టుపై ఆడుకుంటున్నారు.అయితే వారిద్దరూ చెరువులో చేపలు పడుతున్నారనే నెపంతో చెరువు కాపాలా దారుడు వారిపై దాడికి పాల్పడ్డాడు.ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.గాయాలు పాలైన ఇద్దరినీ ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రిలో చేర్పించారు.దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాలురు తల్లి తండ్రులు డిమాండ్ చేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



పార్వతీపురం, జనవరి 25, ప్రభాతవార్త:

నేడు స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో జరగబోయే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. వేదికతో పాటు ఆవరణ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సోమవారం ఉదయం 9.00గం.లకు ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డిచే జాతీయ పతాక ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. పోలీసుల కవాతు, మార్చ్ ఫాస్ట్ తదుపరి జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ సందేశం చదివి వినిపిస్తారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ లతో కలిసి పర్యవేక్షించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## 120 లీటర్ల నాటు సారా సీజ్

మక్కువ, జనవరి 25 ప్రభాతవార్త:

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, సంబర గ్రామ దేవత శ్రీ సంబర పోలమాంబ జాతరను పురస్కరించుకొని ఎక్సైజ్ శాఖ నిఘా పెంచింది. జిల్లా ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నేతృత్వంలో ఆదివారం సరిహద్దు ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన తిమ్మడపాక గ్రామం వద్ద ఎక్సైజ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో సుమారు 120 లీటర్ల నాటు సారాను అధికారులు సీజ్ చేశారు. ఈ దాడులు ఒడిశా ఎక్సైజ్ శాఖ సమన్వయంతో జరిగాయి. ఈ ఘటనపై ఒడిశాలోని నారాయణ పట్నం ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. జాతర సమయంలో అక్రమ మద్యం రవాణా, నాటు సారా విక్రయాలపై చర్యలు తీసుకుంటామని, సరిహద్దుల్లో నిరంతరం నిఘా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ప్రజాస్వామ్యానికి ఓటే కీలకం..జిల్లా కలెక్టర్ డాఎన్ ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, జనవరి 25 ,ప్రభాతవార్త

దేశ పటిష్ట ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్లకార్డులను ప్రదర్శించి ఓటు హక్కు కాదు మన బాధ్యత కూడా, నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి నినాదాలతో విద్యార్థినీ, విద్యార్థులు చైతన్య ర్యాలీని నిర్వహించారు. అనంతరం సభా వేదిక వద్ద అతిధులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు గురించి ముందే అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటును అమ్ముకోకుండా ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. రాబోయే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కనీసం ఒక్క కుటుంబానికైనా ఓటు విలువను వివరించాలని కోరారు.

## కొత్తవలస లో సీనియర్ సిటిజనులకు సన్మానం చేసిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మతల

పాచిపెంట, జనవరి 25 ,ప్రభాతవార్త



మండలంలో కొటికిపెంట పంచాయతీ లోగల కొత్తవలసలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజనులకు దుస్సాలవలు కప్పి సన్మానం చేశారు. మంత్రి సంధ్యారాణి కృషితో కొత్తవలస గ్రామంలో త్రాగునీటి కోసం 5000 లీటర్లు గల వాటర్ ట్యాంకును మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరామ రాకోటి పాపారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమములో స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. పాచిపెంట మండల తెలుగుదేశం పార్టీ, సర్పంచ్ గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం అభిమానులు తెలుగుదేశం మహిళా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శి మరియు వీళ్లందరూ కలిసి ప్రజల హాజరయ్యారు.

## సంబరానికి పకడ్బందీ పారిశుద్ధ్య ఏర్పాట్లు

### 200 మంది సిబ్బందితో పకడ్బందీ ఏర్పాట్లు..జిల్లా పంచాయతీ అధికారి టి. కొండలరావు



మక్కువ, జనవరి 25 ప్రభాతవార్త:

సంబర గ్రామ పంచాయతీలో ఈ నెల 26 నుండి 28 వరకు అత్యంత వైభవంగా జరగనున్న పోలమాంబ అమ్మ వారి జాతర కోసం పారిశుధ్య ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా గ్రామపంచాయతీ అధికారి టి. కొండల రావు తెలి పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వివిధ మునిసిపాలిటీలు, పంచాయతీల నుండి 200 మంది పారిశుధ్య కార్మికులను నియమించారు. పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు డి ఎల్ పి ఓ లు, ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులతో సహా 40 మంది సూపర్వైజరీ అధికారుల ను విధుల్లో ఉంచారు. భక్తులు రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వీధుల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టారు.ఈ ఏడాది జాతర ఆదాయ వసూళ్లను నేరుగా శాఖాపరంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. దీని ప్రకారం డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో వసూళ్లు జరుగుతాయని డిపిఓ వెల్లడించారు. అధికారులు సూచించిన పద్ధతుల్లో పారిశుధ్యానికి సహకరించి, జాతరను విజయవంతం చేయాలని టి. కొండల రావు కోరారు.

## ఘనంగా పైడితల్లమ్మ తృతీయ వార్షికోత్సవం

గజపతినగరం, జనవరి 25 (ప్రభాతవార్త)



గజపతినగరం దిగువ వీధిలో గల శ్రీ పైడితల్లమ్మ తృతీయ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం ఘనముగా జరిగింది. ఆలయ ధర్మకర్త కందుల వెంకట చిన్నయ్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటల నుంచి మండప పునః పూజలు శికర సంప్రోక్షణ కార్యక్రమాలు ఘనముగా జరిగాయి. భక్తులు వేల సంఖ్యలో పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి చేపట్టిన మహా అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 7 వేల మంది భక్తులు పాల్గొని, అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని, పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త కందులవెంకట చిన్నయ్య స్వామి ముందుగా అప్పల నరసయ్యకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసి, వేద పండితులు ఆశీర్వాదం చేశారు. జడ్పిటిసి గార తవుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, సర్పంచులు బెల్లాన త్రినాధరావు, కే. పైడపునాయుడు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, ఎంపీటీసీ కర్రి కళావతి, ఉపసర్పంచ్ కర్రి రాము నాయుడు, కర్రీనానాజీ, పలువురు నాయకులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ పోలీసులకు రేడియం జాకెట్స్ పంపిణీ



పార్వతిపురం, జనవరి25, ప్రభాతవార్త

పట్టణంలో ట్రాఫిక్‌ని నియంత్రించుటకు అహర్నిశలు శ్రమిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ఆదివారం పార్వతీపురం సబ్ డివిజన్ అధికారి మనీషా రెడ్డి రేడియం జాకెట్స్‌ని పంపిణీ చేసారు. ఆమె మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల భద్రతకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణలో, ట్రాఫిక్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి రక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీనిలో భాగంగా వారి భద్రత, రక్షణను ప్రామాణికంగా తీసుకొని వారి విధులకు ఉపయోగపడేలా రేడియం జాకెట్స్ ని పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకట రావు , ఎస్సై ప్రయోగమూర్తి, ట్రాఫిక్ ఎస్సై పాపారావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాపీఠం సభ్యులు సూర్య నమస్కారాలు

గరివిడి జనవరి,25 ప్రభాత వార్త



రథసప్తమి సందర్భంగా గరివిడి నిత్య నిర్మల యోగా పీఠం సభ్యులు సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. యోగా గురువు అల్లం కనకేశ్వరరావు ఆధ్వర్యంలో యోగా శిక్షణ పొందుతున్న వారంతా సూర్య నమస్కారాలు చేసి సూర్య భవానుని ఆశీస్సులు పొందడం తో పాటు యోగా లో సూర్య నమస్కారాలు ఒక ప్రక్రియ అని వారు నిరూపించారు.అలాగే యోగా ప్రాధాన్యత ను కూడా వారు ఈ సందర్భంగా వ్యక్త పరిచారు.

## ఇద్దరు వ్యక్తులు మధ్య తోపులాట వ్యక్తి దుర్మారణం




రామభద్రపురం, జనవరి,25 ప్రభాత వార్త

రామభద్రపురం మండలం పరిధిలో గల పాత రేగా గ్రామం లో ఈ నేరం జరిగినది అని హెడ్ కానస్టేబుల్ నారాయణ రావు, ఏ ఎస్ ఐ అప్పారావు తెలియపరిచిరి పోలీస్ వారి కథనం ప్రకారం ఇద్దరు వ్యక్తులు పాత కక్షలు పూరీతంగా ఒకరిపై ఒకరు కలియపడి పెద్దింటి తిరుపతి రావు బలంగా యాసర్ల సింహాచలం అనే వ్యక్తిని మంచి నీటి కుళాయి వద్ద తోయగా గాయాలు అయ్యాయి ఇవి చిన్న గాయాలు అని కుటుంబికులు నిర్లక్ష్యం వహించగా రాత్రి చనిపోయాడు సదరు విషయాన్ని మృతుని చిన్నాన్న కొడుకు అవుగడ్డ నారాయణ రావు ఫిర్యాదు మేరకు ఏ ఎస్ ఐ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు మృతుని పేరు యాసర్ల సింహాచలం (70)కె. వెలమ.

## యువత సమాజం ప్రకృతి పట్ల బాధ్యత కలిగి ఉండాలి :న్యాయవాది రామకృష్ణ

శృంగవరపుకోట, జనవరి25,ప్రభాతవార్త



యువత సమాజం, ప్రకృతి పట్ల భాధ్యత కలిగి ఉండాలని మానవ హక్కుల న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ పిలుపునిచ్చారు.ఆదివారం విశాఖపట్నం లోని యూత్ హాస్టల్‌లో నిర్వహించిన అంతర్ రాష్ట్ర యువ సమ్మేళనం కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా ఎస్.కోట పట్టణానికి చెందిన మానవ హక్కుల న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ విలువలు, నైతికత అనే అంశం పై ప్రసంగించారు. సత్యం, అహింస, ప్రేమ, శాంతి, సహనం, నీతి,నిజాయితీ, సానుభూతి,పరస్పర గౌరవం బాల్యం నుండే అలవర్చుకోవాలని యువత క్రమశిక్షణతో వీటిని పాటిస్తూ సమాజం, ప్రకృతి పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రామకృష్ణను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జి.ఉమామహేశ్వరరావు,యువ భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ



శ్రీకాకుళం, జనవరి 25 ప్రభాతవార్త: అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు సందర్భంగా ఎస్.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు అరసవల్లి మిల్లు జంక్షన్ వద్ద స్టాల్ ఏర్పాటు చేసి పులిహోర ప్రసాదంతో పాటు వాటర్ ప్యాకెట్లను ఆదివారం అందజేశారు. ప్రతీ ఏటా రథసప్తమి రోజున భక్తులకు ప్రసాదం పంపిణీ చేపడుతున్నామని పేర్కొన్నారు. సుమారు 10 వేల మందికి పులిహోర ప్రసాదం, వాటర్ ప్యాకెట్లు అందజేశామని చెప్పారు. జిల్లా ప్రజలకు ఆ సూర్యనారాయణస్వామి ఆశీస్సులు ఉండాలని అంతా శుభాలు కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## లక్ష్మీనారాయణకు డాక్టరేట్ పట్టా



కవిటి, జనవరి 24 (ప్రభాతవార్త) మండలం కపాసుకుద్ది పంచాయితీ కపాసుకుద్ది గ్రామానికి చెందిన పోల్లాయి లక్ష్మీనారాయణకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ పట్టా పొందడం ఎంతో విశేషం. మారుమూల ప్రాంతంలో జన్మించిన లక్ష్మీనారాయణ కవిటి ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివి అంచెలంచెలుగా ఉన్నత విద్య అభ్యసించి ఈరోజు డాక్టర్ పట్టా పొందడం మండలంతో పాటు కపాసుకుద్ది గ్రామస్తులందరూ కూడా గర్వపడుతున్నారు. తన తండ్రి స్వర్గీయ పుల్లాయి రుద్రయ్య ఎంతో శ్రమించి ఆర్థికలేమిని పక్కనపెట్టి తమ కుమారునికి చదివించి ఎంత ప్రయోజకుడు చేసినందుకు వారంతా గర్వపడుతున్నారు. లక్ష్మీనారాయణకు డాక్టరేట్ పట్టా రావడం పట్ల శ్రీరామలింగేశ్వర యువజన సంఘంతో పాటు పంచాయతీ ప్రజాప్రతినిధులు యువజన సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## వివిపిల సేవల్లో అధికారులు.. సామాన్య భక్తుల ఇబ్బందులు..

### రథసప్తమి వేడుకల్లో విమర్శల వెల్లువ ..అధికారులలో సమన్వయ లోపం : ఎమ్మెల్యే కూన



శ్రీకాకుళం, జనవరి 25 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఒకవైపు సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతుంటే, అధికారులు కేవలం వీఐపీ సేవల్లోనే నిమగ్నమ య్యారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో, శ్రీకాకుళం పట్టణ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామస్తులు ఉదయం 11 గంటల తర్వాత మాత్రమే దర్శనానికి రావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ విజ్ఞప్తి చేశారు. రద్దీ కారణంగా క్యూ లైన్లు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. దీనివల్ల సాధారణ భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. రద్దీని నియంత్రించడం పోలీసులకు సవాలుగా మారింది. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు అధికారులు వారి భద్రత, ప్రోటోకాల్‌కే ప్రాధాన్యత ఇస్తారు. దీనివల్ల సాధారణ క్యూ లైన్లలో ఉన్న భక్తులను గంటల తరబడి నిలిపివేయడం జరుగుతుంది. అందుబాటులో ఉన్న పోలీసు బలగాలను మరియు రెవెన్యూ అధికారులను వీఐపీల సేవలో పెట్టడం వల్ల, సామాన్య భక్తుల క్యూ లైన్లను నియంత్రించే వారు తక్కువై గందరగోళం ఏర్పడుతుంది. వీఐపీ దర్శనాల కోసం కేటాయించే సమయం పెరగడం వల్ల, గంటల తరబడి వేచి ఉన్న సామాన్య భక్తుల్లో అసహనం పెరిగి తోపులాటలకు దారితీస్తోంది. అరసవల్లి లాంటి క్షేత్రాల్లో 'రథసప్తమి' వంటి రోజుల్లో ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తాయి. అధికారుల సూచన మేరకు మధ్యాహ్నం తర్వాత వెళ్లడం వల్ల కొంతవరకు ఈ రద్దీ మరియు వీఐపీ తాకిడి నుండి తప్పించుకోవచ్చు. రథసప్తమి ఏ ఒక్కరిదీ కాదు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం. అధికారుల సమన్వయ లోపం ఉంది. అధికారులు సరి చేసుకోవాలని ఆముదాలవలస ఎమ్మెల్యే, పీయుసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు.



## జనసేన ఆత్మీయ సమ్మేళనం



ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త: స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం కోసం ఆత్మీయ సమావేశం చేశారు. ఆదివారం ఉదయం ఎల్.మార్క్స్ ఎదురుగా అర్.జె ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ నాయకులు దాసరి రాజు మరియు మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగులు హరి బెహర, దుర్గాసి నీలవేణి రెడ్డి, తిప్పన నీలవేణి రెడ్డి, దుంగు భాస్కర్ రెడ్డి, బసి భారతిరెడ్డి మరియు మండల నాయకుల సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేశారు.

## తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త: మండలం ఎం.ఎస్.వల్లిలో ఆంజనేయస్వామి విగ్రహం నుండి మోడల్ స్కూల్ దాలేశ్వరం మీదుగా రంగుమటియా వరకు సుమారు 3 కిలోమీటర్ల పొడవు గల రోడ్డుకి 2.40 కోట్లు రూపాయలతో తారు రోడ్డు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంకి టీడీపీ కంచిలి మండలం అధ్యక్షులు మాదిన రామారావు, ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు ఖగేష్, కూరయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు మరియు మెంబర్స్ పురుషోత్తం, కిషోర్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్‌లు భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, చిన్నబాబు, కామేష్ రెడ్డి, రమణ, భాస్కర్, మన్మధరావు, శ్రీరాములు, మణి, అశ్విని, ప్రదీప్ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి పూజలు



కవిటి, జనవరి 24 (ప్రభాతవార్త) రథసప్తమి పర్వదినం సందర్భంగా కవిటి మండల కేంద్రంలో గల బీచ్ నందు వేలాది మంది మహిళలు భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు నిర్వహించారు. వేకువ జామున వేలాది మంది మహిళలు సముద్ర స్నానాలు ఆచరించి సూర్యనారాయణ స్వామికి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేపట్టారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జెట్టి విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు బారువా మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల హెడ్ కానిస్టేబుల్ టి.ఉమామహేశ్వరరావు, సిబ్బంది ప్రకాష్ కవిటి బీచ్‌లో కొట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.

## 27న కమ్మసిగడాం మహాలక్ష్మితల్లి కళ్యాణం



రణస్థలం, జనవరి 25 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర కల్పవల్లిగా పేరు గాంచిన కమ్మసిగడాం శ్రీ మహాలక్ష్మితల్లి జాతర సందర్భంగా ఆదివారం పెళ్లి రాట మహోత్సవం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ నెల 27 రాత్రి 10:16 గంటలకు మహాలక్ష్మితల్లి, గురప్పదొరల కల్యాణం జరుగనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మూడురోజుల పాటు జాతర జరగనుందని తెలిపారు. పెళ్లిరాట కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీతంపేటలో ఘనంగా ఓటర్ల దినోత్సవం



సీతంపేట, జనవరి25 ప్రభాతవార్త : సీతంపేటలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీకన్య మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని వారు ఓటు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల నిండిన ఓటు హక్కు లేని వారు తమ ఓటు హక్కు నమోదు చేసి ఉపయోగించు కోవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం సీతంపేట ఏరియా ఆసుపత్రి నుంచి ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీవిద్య, వీఆర్వో బాలు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం...అమూల్యం



ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త: విభేదాలకు అతీతం! రక్తదాత వందనం. ప్రాణప్రదాతకి పాదాభివందనం. బుడ్డేపు లింగమ్మ అనే మహిళకి అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ బ్లడ్ డోనర్ కావాలని సమాచారాన్ని చెప్పగా వెంటనే కృష్ణారెడ్డి స్పందించి ఇచ్ఛాపురం నుండి సోంపేట బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి తన అమూల్యమైన బ్లడ్‌ను జి ఎస్ ఫౌండేషన్ ద్వారా బ్లడ్ డొనేట్ చేసి వచ్చారు. సకాలంలో రక్త దానం చేసిన కృష్ణారెడ్డికి అందరి తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

## మహిళ ప్రాణం కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



వీరఘట్టం, జనవరి 25 ప్రభాతవార్త మానసిక అస్థిరతతో బావిలో దూకిన ఓ మహిళను అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి రక్షించారు. ఈ సంఘటన మండలంలోని చలివేంద్రి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన గొట్టాపు లావణ్య (35) అనే మహిళ మానసిక స్థితి సరిగా లేని కారణంగా స్థానిక తాగునీటి బావిలోకి దూకింది. బావి లోతుగా ఉండటం, పైకి రావడానికి ఎటువంటి మెట్లు లేదా ఆధారం లేకపోవడంతో ఆమె నీటిలో మునిగిపోతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడింది. దీన్ని గమనించిన గ్రామస్తులు ఆమెను కాపాడే ప్రయత్నం చేయగా, ఆమె వారిని కూడా నీటిలోకి లాగడంతో రక్షణ చర్యలు కష్టతరంగా మారాయి. వెంటనే గ్రామస్తులు వీరఘట్టం పోలీసులకు సమాచారం అందించారు. వారి పిలుపు మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్టేషన్ ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీసర్ జామి సర్వేశ్వరరావు నేతృత్వంలోతక్షణమే రెస్క్యూ ఆపరేషన్‌ను ప్రారంభించారు. ప్రాణాలకు తెగించి అగ్నిమాపక సిబ్బంది బావిలోకి అల్యూమినియం ఎక్స్‌టెన్షన్ లాడర్‌ను దించారు. ఆఫీసర్ సర్వేశ్వరరావు అత్యంత ధైర్యంతో నిచ్చెన ద్వారా బావిలోకి దిగి, బాధితురాలికి ఎటువంటి గాయాలు తగలకుండా నడుముకు తాడు కట్టారు. ఆపై ఆమెను భద్రంగా పైకి తీసుకువచ్చారు. సురక్షితంగా బయటపడ్డ లావణ్యను పోలీసులు, గ్రామస్తుల సమక్షంలో ఆమె భర్త గణపతికి అప్పగించారు. సకాలంలో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన అగ్నిమాపక అధికారిని, సిబ్బందిని జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక అధికారి అభినందించారు. ఈ సాహసోపేత చర్యను చూసి గ్రామస్తులు అగ్నిమాపక శాఖపై ప్రశంసల జల్లు కురిపించారు.

## సూర్యనారాయణస్వామికి దర్శించుకున్న భక్తులు



కోటబొమ్మాళి, జనవరి 25 (ప్రభాతవార్త) రథసప్తమి సందర్భంగా స్థానిక కొత్తపేటలో గల శ్రీశివకేశవ ఆలయంలోని సూర్యనారాయణస్వామిని వందలాంది మంది భక్తులు ఆదివారం దర్శించుకున్నారు. వేకువజాము నుంచే భక్తులు క్యూలైన్‌లో పెద్ద ఎత్తున నిల్చొని స్వామి వారి దర్శినానికి బారులు తీరారు. మండలంలోనే ఏకైక సూర్యనారాయణ దేవాలయం ఇక్కడే ఉండటంతో పరిసర ప్రాంత గ్రామస్తులు, కొత్తపేట గ్రామస్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు గౌరిశంకర్ శర్మ ఆద్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాధాలు అందజేశారు. కాగా గాయత్రీ యోగా వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ఉచిత ప్రసాదాల పంపిణీలో పట్నాన షన్ముఖరావు, ఇరానీ రాజు, వూట రామకోటి పాల్గొన్నారు. అంతకుముందు దేవాలయ ప్రాంగణంలో సూర్యనమస్కారాలు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



పాతపట్నం, జనవరి 25 ప్రభాతవార్త: మండలంలోని బూరగాం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై ఆదివారం కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాగువాడ గ్రామానికి చెందిన హరిశ్చంద్ర పండి (64) తన యొక్క ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయలుదేరి పాతపట్నం వైపు వెళ్తుండగా బూరగాం గ్రామంలోని ఎస్సీ వీధి జంక్షన్ దగ్గరకు చేరే సరికి నరసన్నపేట నుంచి పర్లాకిమిడి వైపుగా అతివేగంగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టగా బైక్ నడుపుతున్న హరిచంద్ర పండి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై మృతుని భార్య సరస్వతి ఇచ్చిన ఫిర్యాదుపై పాతపట్నం పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ కే.శ్రీరామ్మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈదుపురంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త: మండలం ఈదుపురం గ్రామం బెహరా వీధిలో జనవరి 25 ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హంగర్ బెహరా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు బాధ్యత ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు సబిత బెహరా, కేశవ, చిన్న, నిరుపమ, ఢోని పాల్గొనగా, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ఉత్సాహంగా, విజయవంతంగా ముగిసింది.

## సంతబొమ్మాళి ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



సంతబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త : మండల కేంద్రం సంతబొమ్మాళి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కింజరాపు కృష్ణమూర్తి (53) మృతి చెందారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న కృష్ణమూర్తి ఇటీవల విశాఖపట్నం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొన్నారు. చివరకు ఆరోగ్యం విషమించడంతో స్వగ్రామం లో తన ఇంటి వద్ద శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. మృతునికి భార్య సుజాత ఇద్దరు పిల్లలు ఉన్నారు. కృష్ణమూర్తి అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే కృష్ణమూర్తి మరణించాడని తెలిసి గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్దఎత్తున తరలి వచ్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



సంతకవిటి, జనవరి 25 ప్రభాతవార్త: సంతకవిటి మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో కీర్తి శేషులు కొల్ల సూర్యనారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రిషి కుమార్, వైద్యురాలు డాక్టర్ త్రివేణి పాల్గొని సుమారు 570 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు చేయడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్ల అప్పలనాయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ కాలానుగుణంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. మా నాన్నగారి ప్రథమ వర్ధంతి సందర్భంగా మామిడిపల్లి, పులిట గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, వాణిజ్య విభాగ అధ్యక్షులు వల్లూరు గణేష్, పీఏసీఎస్ చైర్మన్ చెలికాని మహేష్, సమతం శ్రీను, మొయ్యి నారాయణప్పుడు, తమ్మినేని సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఆమదాలవలస పట్టణానికి కొత్త సబ్ స్టేషన్ మంజూరు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, జనవరి 25 (ప్రభాతవార్త) ఆమదాలవలస పట్టణానికి పరిధిలో కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమదాలవలస పట్టణం జగ్గుశాస్త్రులపేటలో రూ.3.86 కోట్ల వ్యయంతో 33/11 కే.వీ సబ్ స్టేషన్ సకాలంలో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం వలన పట్టణంలో ఉన్న వివిధ వార్డులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ఈ నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త: కంచిలి మండలం, కొల్లూరు పంచాయతీ గ్రామానికి చెందిన పొట్టి బైరాగి (72) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. అలాగే ఎఎస్ పల్లి గ్రామ నివాసీయులు కీ.శే కోరికాన గంగమ్మ (75) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి యొక్క చిత్రపటాలకు నివాళులు అర్పించి, వారి యొక్క కుటుంబకులకు ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి పైల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ గేదెల దాలయ్య రెడ్డి, కాయ నూకయ్య, రంగాల దేవరాజు, రంగాల సునీల్, రంగాల జగన్, బుడ్డెపు మిన్నరావు, ఉదయపురం రవి, బచ్చు కేశవరావు, రాజు, బడ్డి రామారావు, కోరికాన రామారావు, బొండాడ అభిరాం, బొండాడ అప్పలస్వామి పాల్గున్నారు.

శ్రీకాకుళం వార్త



## వైసీపీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్‌ను కలిసిన బ్రహ్మాజి



రణస్థలం, జనవరి 25 ప్రభాతవార్త వైసీపీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్‌ను ఆపార్టీ చేతివృత్తుల విభాగం ఎచ్చెర్ల అధ్యక్షులు టేకు లక్ష్మణరావు (బ్రహ్మాజీ) మర్యాద పూర్వకంగా కలిశారు. చేతివృత్తి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర అధ్యక్షునికి ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా వారు చర్చించారు. చేతివృత్తులను ప్రోత్సహించేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా, గొర్లె కిరణ్ కుమార్‌ను ఎచెర్ల ఎమ్మెల్యేగా చూడాలన్నదే తన ఆకాంక్ష అని రాష్ట్ర అధ్యక్షులకు బ్రహ్మాజీ వివరించారు.

## చిత్ర గుప్త నోములు



ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త: రథసప్తమి సందర్భంగా ఆదివారం ఉదయం స్థానిక నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఏడు జంటలు చిత్రగుప్త వ్రతములు తెన్నేటి తేజేశ్వర శర్మ నిర్వహించగా ఆచరించుకున్నారు. రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు దంపతులు, సోంపేట నుండి వైశ్యరాజు సుమన్ సోదరులు పర్లాఖిమిడి నుండి మరియు బరంపురం నుండి భక్తులు పాల్గొని వ్రతములు ఆచరింమకున్నారు.

## ఓటర్‌గా గర్వించు... ప్రగతికి పీఠం అందించు : ఎంఈఓ ధనుంజయ మజ్జి



కవిటి, జనవరి 24 (ప్రభాతవార్త) ఓటర్‌గా గర్వించు... ప్రగతికి పీఠం అందించు అంటూ ఎంఈఓ ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కమిటీ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి వ్యక్తి ఓటర్‌గా నమోదు కాబట్టి తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలు కాపాడాలంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.విశ్వనాథంతో పాటు పలువురు ఉపాధ్యాయులు, యువజన సంఘాల ప్రతినిధులు, పెద్దలు పాల్గొన్నారు.

## ఓటు మన జన్మ హక్కు... ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి..



వీరఘట్టం, జనవరి 25 ప్రభాతవార్త ఓటు హక్కు మన జన్మ హక్కు అని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు ఎ.సాయి కామేశ్వరరావు అన్నారు. ఆదివారం 16వ అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు సిబ్బందితో భారీ ర్యాలీని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరుని అమూల్యమైన హక్కు అని, ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచి, దేశ భవిష్యత్తును నిర్ణయిస్తారని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని, ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటర్లుగా చేరడం తమ ప్రధాన బాధ్యతని ఆయన అన్నారు. పలు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ముందుగా ర్యాలీగా వెళ్లి మెయిన్ రోడ్‌లో మానవహారాన్ని ప్రదర్శిస్తూ ఓటర్‌కు ఉన్న విలువలను గుర్తు చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కవిత, డిటి జి. ప్రసాదరావు, ఆర్ఐ రవితేజ తో పాటు వీఆర్వోలు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రతి పౌరుడి హక్కు : తహశీల్దార్ నందిగాం ప్రసాదరావు



పాతపట్నం, జనవరి 25 ప్రభాతవార్త: 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక తహశీల్దార్ నందిగాం ప్రసాదరావు ఆధ్వర్యంలో పాతపట్నం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియ జేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపడెంట్ బి.వెంకటరమణ, ఎలక్షన్ డిటి కె.నారాయణ రావు, ఏఎస్ఓ బాలరాజు, కార్యాలయ సిబ్బంది, స్థానిక యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి కృషి

### -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్



ఆమదాలవలస, జనవరి 25 (ప్రభాతవార్త) గ్రామీణ ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించి రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం బొబ్బిలి పేట గ్రామంలో రూ.54.8 లక్షలతో పలు రహదారులను ఆదివారం శంకుస్థాపన చెసారు. బొబ్బిలిపేట నుంచి వెదుళ్ళవలస వరకు 1.80 కోట్ల రూపాయలు నాబార్డ్ నిధులతో నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి రహదారుల నుంచే ప్రారంభమవుతుందని ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభమవుతాయని, రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొండు రమణమూర్తి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లేశ్వరరావు, నూక రాజు, టీడీపీ నాయకులు బొడ్డేపల్లి గౌరీపతి, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, సంపదరావు మురళీధర్, కూన ఆంజనేయులు, కొరపం సర్పంచ్ చేపాన సత్యరాజు, అన్నెపు భాస్కరరావు, సనపల చల్లమనాయుడు, కూన రమేష్, ఎండ అప్పలనాయుడు, గురుగుబెల్లి మోహన్రావు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో భక్తి శ్రద్ధలతో రథసప్తమి వేడుకలు-వేలాది మంది సముద్ర స్నానాలు



సంతబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త రథసప్తమి మహోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలో పలు గ్రామాలలో ప్రజలు బీచ్‌లలో సముద్రం స్నానాలు చేసి అదిదేవునికి పూజలు చేశారు. అలాగే పలు దేవాలయాలలో రథసప్తమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మరువాడ పంచాయతీ చొక్కరవానిపేట గ్రామంలో వేంచేస్తున్న రాధా సత్యభామ రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ పీఠాధిపతి చొక్కరి గణపతిరావు ఆధ్వర్యంలో విశేషంగా పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. మరువాడలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆగమశాస్త్ర పురోహితులు ప్రవీణ్ పూజలు నిర్వహించారు. భావనపాడు, సీతానగరం, కొల్లిపాడు, మేఘవరం, మూలపేట, బోరుభద్ర, సంతబొమ్మాళి, దండుగోపాలపురం, నౌపడ గ్రామాలలో ఉన్న శివాలయాలు, రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆయా నిర్వాహకులు ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు.

## వైభవంగా రథసప్తమి పూజలు



ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త: ప్రత్యక్ష భగవానుడు సూర్య భగవానుడు జయంతి సందర్భంగా రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లుపడ శివనందా గిరిపై భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సూర్య నమస్కారాలు చేశారు. సురంగి రాజా మైదానంలో ఎలియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాలు నిర్వహించారు.

26-1P8exHMNWJQE.qxd OK:26-1P8exHMNWJQE.qxd 1/1/02 8:05 AM Page 1



# జాగృతి పార్టీలో చేరండి.. మంచి పోస్ట్ ఇస్తా!

## పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు కవిత ఆఫర్
## సృజన్‌రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించిందే హరీశ్‌రావు
## మీడియాతో మాట్లాడిన కల్వకుంట్ల కవిత


సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్‌గౌడ్‌ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు. తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానేందుకు కాంగ్రెస్‌లో చేరతాను..? అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీశ్‌రావే. సృజన్‌రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి ఆయనే కారణం. సృజన్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా..?. ఆయన తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమే. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్‌రావుకు ఈవిషయం తెలియదా?. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారు. అంటే కేసీఆర్ పాలనపైనా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..? అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్‌రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్‌రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే అని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరం అని హరీశ్‌రావును తప్పుపట్టారు. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవు. జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం స్పందించలేదన్నారు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయి. ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుంది అని కవిత స్పష్టం చేశారు.


ఆదివారం డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

## దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడిన సర్కారు
### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:** దివ్యాంగ ఉద్యోగులకు ప్రయోజనం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆది వారం డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో రూపొందించబడిన 2026 క్యాలెండర్‌ను దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యవర్మతో కలిసి మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రథమ ప్రాధ్యానత ఇస్తుందని, దివ్యాంగ ఉద్యోగులకు ప్రయోజనం కల్పించేలా జీవో 34, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సం రోజున హాజరయ్యేవారికి ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించడంతోపాటు అసోషియేషన్ ద్వారా వచ్చిన ప్రతి సమస్యను కొంత కాలవ్యవధితో పరిష్కారం చేస్తానని అన్నారు. ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ త్వరలో మరికొన్ని దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాబోతున్నాయని తెలిపారు.

## డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్ గర్వించదగ్గ విషయం
### పద్మశ్రీ అవార్డులకు ఎంపికైన వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పద్మశ్రీ అవార్డులకు ఎంపికైన ప్రముఖులకు తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వివిధ రంగాల్లో వారు చేసిన విశేష సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను ప్రకటించడం గర్వకారణమన్నారు. క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్ పురస్కారానికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. అలాగే సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో గద్దమణుగు చంద్ర మౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్‌లు దేశాభివృద్ధికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు, పాలకొండ విజయానంద్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని మంత్రి అన్నారు. పశు సంవర్ధక రంగంలో మామిడి రామా రెడ్డి చేసిన కృషి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దోహదపడిందని, కళారంగంలో దీపికా రెడ్డి, మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌లు తమ ప్రతిభతో తెలుగు కళా వైభవాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి కొనియాడారు. సేవ, కళ, విజ్ఞానం, వైద్యం వంటి రంగాల్లో నిస్వార్థంగా చేసిన కృషికే ఈ ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలు దక్కాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

**గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వాన్ని అందించిన మహత్తర గ్రంథమని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సామాజిక న్యాయం, సంక్షేమ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, ముఖ్యంగా బీసీలు, పేదలు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవం మనకు దేశభక్తిని, ఐక్యతను, త్యాగాన్ని గుర్తు చేసే పర్వదినమన్నారు.

## మోడల్ స్కూళ్ల టీచర్లకు ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలి
### ఎస్‌టియు టియు రాష్ట్ర అధ్యక్షుడు సదానందంగౌడ్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పని చేస్తున్న టీచర్లకు ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జి సదానందం గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలోని ఎస్‌టియు భవన్‌లో ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సదానందం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడల్ స్కూల్స్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇటీవల నిర్వహించిన బదిలీలు మినహా ఏ ఒక్క సమస్య కూడా మోడల్ స్కూల్ టీచర్లది పరిష్కారం కాలేదన్నారు. సకాలంలో వేతనాలు సైతం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన మాదిరిగా 010 హెడ్ క్రింద ట్రెజరీల ద్వారా మోడల్ స్కూల్ టీచర్లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. మరణించిన ఉపాధ్యాయ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు వెయ్యి ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే ప్రత్యేక డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులకు ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 2019 సంవత్సరంలో ఎస్‌టియు టియస్‌కు అనుబంధంగా ఈ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. విఠల్, బత్తిని సత్యనారాయణ గౌడ్‌తోపాటు జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడుగా మారం జగదీశ్వర్



**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జిఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షులుగా టిఎన్‌జివో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు కార్యవర్గ సభ్యులుగా టిఎన్‌జివో ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ కూడా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఏఐఎస్‌టిఈఎఫ్ 18వ జాతీయ సమావేశాలు మహారాష్ట్రలోనీ షిరిడీలో ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగాయి. సమావేశాల్లో 28 రాష్ట్రాల ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా.. దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని తీర్మానించారు. సమావేశాలకు ఏఐఎస్‌జిఈఎఫ్ జాతీయ అధ్యక్షులు సుభాష్ లాంబ, ప్రధాన కార్యదర్శి ఏ శ్రీకుమార్ నేతృత్వంలో జరగగా తదుపరి జరిగిన ఎన్నికలలో తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ని జాతీయ ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుసేని ముజీబ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్‌లను జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెకు తెలంగాణ ఎన్జీవోల సంఘం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతున్నామని, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తామని తెలిపారు.

## ప్రతి పౌరుడికి ఓటు హక్కుతోపాటు బాధ్యత ఉంది
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నూతన ఓటర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కోసం 1951 జనవరి 25న ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయబడిందని, అందుకే ఈ రోజును జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటు న్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తెలిపారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నూతన ఓటర్లతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తొలిసారి ఓటు హక్కు పొందిన యువతను ఈ సందర్భంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యంలో పవిత్రమైన హక్కు మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని స్పష్టం చేశారు. బ్యాలెట్.. బుల్లెట్ కన్నా శక్తివంతమైనదనే మాట ప్రజాస్వామ్య బలాన్ని తెలియజేస్తుందని అన్నారు.
అమెరికాలో చెప్పులు కుట్టే వ్యక్తి అబ్రహాంలింకన్ అధ్యక్షుడు కావడం, భారత దేశంలో ఒక చాయ్ అమ్మే వ్యక్తి ప్రధానమంత్రి కావడం ప్రజాస్వామ్యంలోని బ్యాలెట్ శక్తికి నిదర్శనమని చెప్పారు.
కొంతమంది తమను మేధావులమని చెప్పుకుంటూ రౌండ్‌టేబుల్ సమావేశాల్లో ప్రభుత్వాలను విమర్శిస్తారని, కానీ ఓటు వేయడానికి ముందుకు రారని విమర్శించారు. ఓటు హక్కు విలువను గుర్తించి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో దేశాన్ని ముక్కలు చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని, దేశ ఐక్యతను బలహీనపర్చే శక్తులు పనిచేస్తున్నాయని హెచ్చరించారు. తుపాకులు పట్టుకుని, బాంబులు వేసి, ఉగ్రవాదంతో సమాజాన్ని మార్చలేరని, భారతదేశంలో రాజ్యాధికారం మారాలన్నా, సమాజం మారాలన్నా ప్రజాస్వామ్య మార్గంలోనే జరగాలని స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్య దేశమని, ప్రపంచం కూడా భారత ప్రజాస్వామ్య విధానాల నుంచి నేర్చుకుంటోందని అన్నారు. ప్రతి సమస్యకు రాజ్యాంగంలోనే పరిష్కారం ఉంద న్నారు. నేటి జెన్-జీ యువతను నేపాల్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో తప్పుదారి పట్టిస్తున్న ఉదాహరణలు ఉన్నాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతం రావు, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండేతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జెన్‌కోలో 64 మంది ఇంజినీర్లకు పదోన్నతులు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టిజి జెన్కో)లో పదోన్నతులు కల్పించింది. పరిపాలనా సౌలభ్యం కోసం, పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన వివిధ విభాగాలకు చెందిన రాష్ట్ర వ్యాప్తంగా 64 మంది ఇంజనీర్లకు పదోన్నతులు ఇస్తూ జెన్కో నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి జెన్కోలోని వివిధ విభాగాలకు సంబంధించిన ఇంజనీర్లకు పదోన్నతులు కల్పిస్తూ అ సంస్థ మానవ వనరుల విభాగం డైరెక్టర్ ఎస్‌వి కుమార్ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణలోని వివిధ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను అందించడానికి ఈ పదోన్నతులు మంజూరు చేసినట్లు అందులో పేర్కొన్నారు. వీరంతా చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ఇన్‌ఛార్జ్ పదోన్నతులు పొందారు. రాష్ట్రంలోని సూపరింటెండింగ్ ఇంజనర్లలో నలుగురికి (3 ఎలక్ట్రికల్, 1 మెకానికల్) చీఫ్ ఇంజనీర్లుగాను, డివిజనల్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 11 మందికి (5 ఎలక్ట్రికల్, 4 మెకానికల్, 2 సివిల్) సూపరింటెండింగ్ ఇంజనీర్లుగాను, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 37 మందికి (16 ఎలక్ట్రికల్, 12 మెకానికల్, 9 సివిల్) డిప్యూటీ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనర్లుగాను, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎఎఇ లు 12 మందికి (సివిల్) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పదోన్నలు ఇచ్చారు. పదోన్నతి పొందిన ఈ అధికారులంతా వారికి కేటాయించిన పోస్టింగ్ స్థానంలో వీలైనంత త్వరగా బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గంజాయి స్మగ్లర్ల దుశ్చర్యలో గాయపడిన ఆబ్కారీ కానిస్టేబుల్ నిమ్స్‌కు తరలింపు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** నిజామాబాద్ పట్టణంలో శుక్రవారం రాత్రి గంజాయి స్మగ్లర్ల దుశ్చర్యలో తీవ్రంగా గాయపడ్డ ఆబ్కారీ మహి ళా కానిస్టేబుల్ సౌమ్యను నిమ్స్‌కు తరలించారు. గంజాయి స్మగ్లర్ల కారును ఆపేందుకు సౌమ్య సహా ఇతర సిబ్బంది ప్రయత్నించగా వేగంగా వచ్చిన కారు సౌమ్యను ఢీ కొనడం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సౌమ్యకు అత్యవసర వైద్యం అందించి దెబ్బతిన్న ఒక కిడ్నీని తొలగించా రు. అనంతరం ఆమెకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు నగరంలోని నిమ్స్‌కు తరలించారు. ఆమె ఆరోగ్యం తీవ్రంగానే వుందని వైద్యులు తెలిపారు. నిమ్స్‌లో ఆమెను అబ్కారీ శాఖ అధికారులు ఆదివారం నాడు పరామర్శించారు. ఈ ఘటనలో ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్టవగా రెండున్నర కిలోల గంజాయితో పాటు నిందితులు ప్రయాణించిన కారును జప్తు చేశారు. పరారీలో వున్న మరో ముగ్గురు స్మగ్లర్ల కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనపై నిజామాబాద్ జిల్లా పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిపై మంత్రి జూపల్లి ఆరా
### సిబ్బంది భద్రత, మనోధైర్యం పెంచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎక్సైజ్ సిబ్బందిపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిజామాబాద్ జిల్లాలో గంజాయి స్మగ్లర్లు కారుతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఆరోగ్య పరిస్థితిపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఆరా తీశారు. నిమ్స్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, సౌమ్యకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆమెత్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. విధి నిర్వహణలో గాయపడిన సౌమ్యకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని మంత్రి జూపల్లి భరోసా ఇచ్చారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది భద్రత, మనోధైర్యం పెంచేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచే ప్రసక్తే లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై ఎక్సైజ్ కమీషనర్ హరికిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీంతో మంత్రి జూపల్లి ఫోన్‌లో సంభాషిం చారు. కేసు పురోగతి, నిందితుల అరెస్టులు, గం జాయి అక్రమ రవాణా మార్గాలు, ముఠాల కార్యకలాపాలపై సమగ్రంగా చర్చించారు. ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను గుర్తించి తక్షణమే అరెస్ట్ చేయాలని, గంజాయి ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, మత్తుపదార్థాల వ్యాప్తిని అరికట్టడమే లక్ష ్యమని మంత్రి స్పష్టం చేశారు.

## టిజి సెట్‌కు 1.75 లక్షల దరఖాస్తులు
### గత యేడాది కంటే 79 వేలు అధికం
### ఫిబ్రవరి 22న ప్రవేశపరీక్ష..
### 637 స్కూళ్లలో 51,408 సీట్లు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే టిజి కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టిజి సెట్)-2026కి 1.75 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గతేడాది కంటే ఈ ఏడాది 79వేల దరఖా స్తులు అధికంగా వచ్చాయి. ఆదివారంతో టిజి సెట్ దరఖాస్తు గడువు ముగిసింది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ సంక్షేమ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలతోపాటు 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కోసం టిజి సెట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దరఖాస్తు గడువు ఆదివారంతో ముగిసింది. గడువు ముగిసే సమయానికి సుమారు 1.75 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. గత ఏడాది దరఖాస్తు గడువు ముగిసే నాటికి 96వేల దరఖాస్తులు రాగా ఈ ఏడాది 1.75 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది కంటే సుమారు 79 వేల దరఖాస్తులు అధికంగా వచ్చాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు గడువును ఈ నెల 21 నుంచి 25(ఆదివారం) వరకు పొడిగించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. మే నెలాఖరు నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష ్యంగా ఎస్‌సి గురుకులం అధికారులు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల సొసైటీల పరిధిలో 637 పాఠశాలల్లో 5వ తరగతిలో 51,408 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అవి కాకుండా 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలు అందుబాటులో ఉన్నా యి. టిసి సెట్ నోటిఫికేషన్‌లో భాగంగా గత ఏడాది డిసెంబరు 11 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఫిబ్రవరి 22న అన్ని జిల్లాల్లో ఉదయం 5వ తరగతిలో ప్రవేశాలకు.. మధ్యాహ్నం 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలి పోయిన సీట్లలో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు.

## మహిళల హక్కులను కాలరాస్తున్న కేంద్ర సర్కారు
### రానున్న బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌ను పెంచాలి
### భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి నిషాసిద్ధు



ఆదివారం మఖ్దూంభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యు జాతీయ ప్రధాన కార్యదర్శి నిషాసిద్ధు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ(బిజెపి) నేతృత్వంలోని ప్రభుత్వంమహిళల హక్కులను కాల రాస్తోందని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జాతీయ ప్రధాన కార్యదర్శి నిషాసిద్దు విమర్శించారు. రానున్న కేంద్ర బడ్జెట్‌లో వైద్యం, విద్య రంగాలకు నిధులను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సదాలక్ష్మి ్మతో కలిసి నిషా సిద్దు మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, నిధులను తగ్గించిందని నిషా విమర్శించారు. నగరాల పేర్లను మార్చినంత మాత్రాన మోడీ విశ్వగురువు కాలేరని, మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని, వారికి నాణ్యమైన విద్యను, వైద్యాన్ని అందించి రక్షణ కల్పించాలని హితువుపలికారు. రాజస్థాన్‌లో గత ప్రభుత్వం రూ.25 లక్షల వరకు చికిత్సను అందించే అవకాశాన్ని తగ్గించి, బిజెపి ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పేరుతో కేవలం రూ.5 లక్షల వరకే చికిత్సను అందిస్తున్నారని దుయ్యబట్టారు. మణిపూర్ మహిళలు, బాలికలపైన దాడులు జరిగినప్పటికీ మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదని నిషాసిద్దు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు 2030 నాటికి అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. 'సర్' పేరుతో తమకు అనుకూలంగా లేని వారిని ఓటరు జాబితా నుంచి తొలగిస్తున్నారని, 14 రాష్ట్రాలలో ఓటరు జాబితా నుంచి లక్షలాది మందిని తొలగించారని విమర్శించారు. మహిళలకు ఓటు హక్కు కూడా లేకుండా చేస్తున్నారన్నారు. తెలగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యాన్ని నియంత్రించాలని, డ్రగ్స్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేశారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మద్యం, డబ్బుల ప్రభావం లేకుండా చూడాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఎస్.చాయాదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా తమ వంతు పాత్రను పోషించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు సహాయక కార్యదర్శి ఎం.డి ఫమీద, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.హైమావతి, మాదవి షహీదా, అంజమ్మ, లావణ్య, ప్రమీల, బాలమణి, ఆర్.సునీత, చంద్రమ్మ పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వేలకోట్ల రాజకీయ సంపన్నుడు
### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తీవ్రఆరోపణ


బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో ఆ పార్టీ సీనియర్ నేత డాక్టర్ ఓంప్రకాశ్‌యాదవ్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో వేల కోట్ల రాజకీయ సంపన్నుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అని బిఆర్ఎస్ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం బర్కత్‌పురలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ బద్దుల ఓంప్రకాష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఆపార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ వేల కోట్లు సంపాదించినా కిషన్‌రెడ్డి సంపద అంతా బెంగళూరు, నార్త్ ఇండియా, సింగపూర్‌లో పెడుతున్నారని ఆరోపణలు చేశారు. ఆయన వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడం తప్పితే.. తన సొంత పార్టీ కార్యకర్తలను కాని ప్రజలను గాని పట్టిం చుకోదని విమర్శించారు. కిషన్‌రెడ్డి తలచుకుంటే 500 కోట్లతో అంబర్‌పేటను అభివృద్ధి చేయవచ్చని. ఏడేళ్ల కేంద్రమంత్రిగా ఉండి కూడా ఎవ్వరికి ఏమీ చేయరని విమర్శించారు. ఆయన కేవలం ప్రధాని నరేంద్రమోడీ పేరుతో ఎన్ని కల్లో గెలుస్తున్నారని పేర్కొన్నారు. బిజెపిని నమ్ముకుని పనిచేస్తున్న ఎందరో నేతలు ఇప్పటికీ స్కూటర్లపైనే తిరుగుతున్నారని, వారిలో ఏ ఒక్కరికి కూడా ప్రభుత్వంలో పదవి ఇప్పించ లేదన్నారు. అలాంటి నాయకుడు మన అంబర్ పేటలో ఉండటం దురదృష్టకరమని అన్నారు. దేశంలో బంగారం, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే కారణమని కాలేరు వెంకటేష్ విమర్శించారు.